ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 1, పేజీలు : 10+4 వెల : 6.50

అత్యాచారం కేసులో ఆశారాంకు మళ్లీ జీవితఖైదు

భారత్‌లో గతేడాది 165 మందికి మరణ శిక్షలు

5లో

# త్వరలో విశాఖే రాజధాని



## ఢిల్లీ గ్లోబల్ సమ్మిట్ సన్నాహాక సమావేశంలో స్పష్టం చేసిన సిఎం జగన్

## క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు చర్యలు

## మార్చి లేదా ఏప్రిల్ నుంచి ప్రభుత్వ కార్యకలాపాలు అక్కడినుంచేనని సూచన

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణమే ఏపీ రాజధాని అనే విషయం స్పష్టమైంది. ముఖ్యమంత్రి జగన్ ఇకపై తన మజిలీ(క్యాంపు) కార్యాలయాన్ని కుడా అక్కడకు మార్చనున్నారు. మార్చి 3,4 తేదిల్లో విశాఖపట్టణంలో ఏపీ గ్లోబెల్ ఇన్వెస్టర్ల సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఆయాదేశాల, పారిశ్రామిక సంస్థల దౌత్యవేత్తలతో మంగళవారం ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఆదాయ వృద్ధి రేటులో సాధించిన ప్రగతితో పాటు అనేక అంశాలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే పారిశ్రామిక అభివృద్ధిని వివరించారు. తమ రాష్ట్రం గుర్తించి చాల్లా క్లుప్తంగా వివరిస్తానంటూ రాష్ట్రం వృద్ధి రేటు జాతీయ స్థాయిలోనే అధికంగా ఉందన్నారు.
పారిశ్రామిక అనుకూలత తమ రాష్ట్రంలో అధికంగా ఉందంటూ ప్రధాని నరేంద్రమోడీ పారిశ్రామికరణ,ఆదాయ వృద్ధి అంశాల విషయంలో తమ దేశాన్ని ప్రపంచ వేదిక మీదకు తీసుకుని వచ్చారన్నారు. ఆయన బాటలోనే తమ రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధితో పాటు, ఆదాయ వృద్ధిని పెంచుతూ జాతీయ స్థాయిలో నిలిచిందన్నారు. త్వరలో తమ రాష్ట్ర రాజధానిగా విశాఖ రాబోతుందన్నారు. దీని వలన రాష్ట్రం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పాలనా రాజధానిగా విశాఖ ≫2




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సదస్సులో విదేశీ ప్రతినిధులతో మాట్లాడుతున్న సిఎం జగన్. చిత్రంలో ఆర్థిక మంత్రి బుగ్గన ఉన్నారు

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

## ● రాష్ట్రంలో వృద్ధిరేటు 11.43% ● విదేశీ పెట్టుబడిదారులకు 21 రోజుల్లో అనుమతులు ● విశాఖలో మార్చి 3, 4న జరిగే గ్లోబల్ సమ్మిట్‌ను సక్సెస్ చేయండి ● సన్నాహక సదస్సులో సిఎం జగన్

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు గణనీయ ఆదాయాన్ని అభివృద్ధి చేసే దిశలో తమ రాష్ట్రం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు అన్ని రంగాలను సమతుల్యంగా అభివృద్ధి చేస్తున్నాయన్నారు. అదే సమయంలో పారిశ్రామికంగా తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన వారు లాభాల బాటలో సౌకర్యవంతంగా ఉన్నారు. దేశ, విదేశాలకు చెందినవారిస్తున్న ఫీడ్ బ్యాక్ వలనే అంతర్జాతీయ దిశలో తమ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయన్నారు. దేశంలో ఆదాయ వృద్ధిలో ఎపి ముందంజ ఉందన్నారు. 11.43 శాతంగా వృద్ధి రేటు ఉందన్నారు. మంగళవారం ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సిఎం జగన్ ≫2

# ఉద్యోగవర్గాలకు ఊరట?



బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## బడ్జెట్ రాయితీలకై వేతన జీవుల ఎదురు చూపులు

## పన్ను రాయితీలు, పరిమితులపై అందరిలో ఆసక్తి

## వ్యవసాయ, ఉత్పత్తి రంగాల్లో సబ్సిడీలపై ఉత్కంఠ

## బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్

## పార్లమెంటుకు నేడే నిర్మలమ్మ బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 31:** సామాన్య మధ్యతరగతి వర్గాలనుంచి కార్పొరేట్ స్థాయి వరకూ ఇపుడు పార్లమెంటులోప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌పైనే అందరి ఫోకస్ ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సామాన్య మధ్యతరగతిప్రజలకు ఎలాంటి ఊరటనిస్తుందన్నది తెలుసుకునే ఉత్సాహంలో ఉన్నారు. ఆదాయపు పన్ను రాయితీలు, పన్నుల పరిమితి పెంపు, రీఫండ్‌ల సరళీకరణ, వ్యవసాయరంగానికి చేయూత, రైతులకు గిట్టుబాటుధరల కల్పన, సహకార వ్యవస్థ పటిష్టత, రైతులకు రుణసాయంపెంపు, కిసాన్‌క్రెడిట్ పరిమితి పెంపు వంటి అంశాలపై ఎక్కువ ఆసక్తితో ఉంది. ఇక కార్పొరేట్ వర్గాలకు సంబంధించి స్థిరాస్తులపై వచ్చే ఆదాయంపైనా పన్ను రాయితీలు కోరుతున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ఉదయం 11 గంటలకు తన బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. పన్నులపరంగా ఆదాయపు పన్నుశ్లాబ్‌లు పెంచుతారా లేక వాటినే కొనసాగిస్తారా అన్నది తేలాల్సి ఉంది.
బడ్జెట్‌లో ప్రత్యేకించి వేతనజీవులకు నిర్మలమ్మ కల్పించే ప్రయోజనాలపై మరింత ఉత్కంఠ నెలకొంది. దీర్ఘకాలిక మూలదన లబ్ధిపై పన్ను సడలింపులతోపాటు రిటైల్ చమురుకంపెనీలకు మార్కెట్‌దరలకంటే తక్కువకు విక్రయాలపై పరిహారం చెల్లిపులు కూడా ఆశిస్తున్నాయి. ఇక పన్నుల్లో తగ్గింపులు, ప్రత్యేకించి క్రిప్టో స్థిరాస్తులపైనా పన్నులు వంటి వాటిని తగ్గించాలని కోరుతున్నారు. బంగారం దిగుమతులపై సుంకాలను పదిశాతానికి తగ్గించాలని అక్రమ వాణిజ్యాలను అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని, పన్నులు పెంచవద్దని జ్యూయెలరీ వర్తకులు ఎప్పటినుంచో కోరుతున్నారు. ఇక రక్షణరంగ వ్యయంలో బడ్జెట్‌కేటాయింపులు మరింతగాపెంచనున్నారు. భారత్ చైనా సరిహద్దుల్లో నెలకొంటున్న ఉద్రిక్తతలదృష్ట్యా మన రక్షణరంగ సామర్థ్యం మరింతగా పెంచుకునేందుకువీలుగా రక్షణరంగ కేటాయింపులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు నిధుల సమీకరణకు మరింత స్వేచ్ఛ నివ్వడంతోపాటు మరింతగా మూలధన కేటాయింపులు కోరుతున్నాయి. దేశంలో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలకు ఎక్కువమినహాయింపులుంటాయని అంచనా.
గ్రామీణ యువతకు ఉపాధికల్పనతోపాటు స్థానిక ఉత్పత్తిసంస్థలకు మరింతగా ప్రోత్సాహకాలు కల్పించడం వంటివికూడా కోరుకుంటున్నారు. ఇక సామాజిక సంక్షేమ పథకాలపరంగా కేటాయింపులు మరింతగాపెరుగుతాయని అంచనా. ఇక దేశ ఆర్థికలోటు 5.9శాతానికి రాగలదని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుతం 6.4శాతం ఉన్న లోటు 5.9శాతంవరకూ రాగలదని ప్రభుత్వ వ్యయాలను పెంచడం, ద్రవ్యోల్బణం కట్టడిచేయడంద్వారా లోటు కట్టడిచేయవచ్చని అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఉన్న పన్నుపరిమితి 2.5లక్షలనుంచి ఐదు లక్షలకు పెంచినా ఎగువ మధ్యతరగతి సంపన్నులపై సర్‌ఛార్జి, సుంకాలను విధించడంద్వారా ఈ లోటును భర్తీచేసుకోగలదని అంచనా. ఐదులక్షలవరకూ ఉన్న రాయితీని కొంతమొత్తం పన్ను చెల్లించడంద్వారా పెంచే అవకాశం ఉంది. అలాగే దిగుమతి సుంకాలను పెంచుతారని చెపుతున్నారు. ప్రైవేటు జెట్‌విమానాలు, హెలికాప్టర్లు, ఖరీదైన ఎలక్ట్రానిక్‌ఉత్పత్తులపైనా సుంకాలు పెంచుతారని అంచనా. అలాగే ఆభరణాలపైనా ఉంటాయని దీనివల్ల దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహించవచ్చన్న అంచనాలు లేకపోలేదు. ఇక సామాజికరంగంలో భారత్‌లో ≫2




మంగళవారం పార్లమెంటులో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అందరి దృష్టి భారత్‌పైనే

## తొమ్మిదేళ్లలో అద్భుత ప్రగతి

## పార్లమెంటు ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపయిందని, ప్రపంచ దేశాల్లో భారత్‌పట్ల పూర్తిగా మార్పు కనిపిస్తోందని అందరి దృష్టి ఇపుడు భారత్‌పైనే ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి మంగళవారం పార్లమెంటులోప్రసంగించారు. గడచిన తొమ్మిదేళ్లలో కనీవినీ ఎరుగని విధంగా అతిపెద్ద మార్పు వచ్చిం ≫2





# 2022-23లో వృద్ధి రేటు 7 శాతం

## 23-24లో 6.5%

## ఆర్థిక సర్వే అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2022..23 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సమర్పించారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు గతేడాదికి సంబంధించిన ఆర్థికసర్వేను పార్లమెంట్‌ఉభయసభల ముందు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గతేడాది పలు రంగాల ఆర్థిక స్థితిగతులను ఈ సర్వే నివేదికలో వివరించారు. దాంతోపాటు దేశ ఆర్థిక వృద్ధికి చేపట్టాల్సిన సంస్కరణలను ఇందులో పేర్కొన్నారు.
దేశ ఆర్థికవృద్ధిరేటు 2022..23లో7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వేలో అంచనా వేశారు. 2023..24లో అది 6.5 శాతానికి పరిమితమవుతుందనిపేర్కొన్నారు. పర్చేజింగ్ పవర్ ప్యారిటీ(పిపిపి) పరంగా చూస్తే ≫2

# కదులుతున్న డొంక..

**కడప, జనవరి 31, ప్రభాతవార్త బ్యూరో:** రెండు తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో పురోగతి సాధించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు, విచారణ తెలంగాణ రాష్ట్రానికి బదిలీ అయిన నేపథ్యంలో సిబిఐ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గత 2 రోజుల క్రితం కోఠిలోని సిబిఐ కార్యాలయంలో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డిని సిబిఐ 4.30 గంటల పాటు సుధీర్ఘంగా విచారించింది. ఇందులో తమకున్న సమాచారం మేరకు పలు ప్రశ్నలతో అవినాష్‌రెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా ఫోన్ కాల్‌డేటా ఆధారంగా అవినాష్‌రెడ్డి తాడేపల్లిలోని ముఖ్యమంత్రితో పాటు ఆయన సతీమణికి ఫోన్ చేసి కొన్ని గంటల పాటు మాట్లాడినట్లు సిబిఐ అధికారులు గుర్తించారు. సిబిఐ అధికారుల విచారణలో కాల్‌డేటాలో లభ్యమైన నెంబరు ఎవరిదని అధికారులు ప్రశ్నించగా మొదట చెప్పడానికి వెనుకాడిన అవినాష్ ఎట్టకేలకు విషయం బయట పెట్టక తప్పని పరిస్థితి కావడంతో నవీన్ కుమార్ అనే వ్యక్తితో పాటు సిఎంఒ కార్యాలయంలో అత్యంత ముఖ్య వ్యక్తిగా కొనసాగుతున్న మరో వ్యక్తికి ఫోన్ చేసి అవినాష్‌రెడ్డి గంటల పాటు మాట్లాడినట్లు సిబిఐ దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. అయితే నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఎవరు? సిఎం, అవినాష్ కుటుంబాలతో ఈవ్యక్తి పాత్ర ఏమిటీఅన్న కోణంతో పాటు అవినాష్‌రెడ్డి ఆ వ్యక్తి ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడి ఉంటాడన్న కోణంలో సిబిఐ లోతైన దర్యాప్తుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.
సిఎం సతీమణి వైఎస్.భారతితో మాట్లాడాలంటే నవీన్ కుమార్ ఫోన్ ద్వారానే మాట్లాడాలన్న సమాచారాన్ని అవినాష్‌రెడ్డి సిబిఐ అధికారులకు వెల్లడించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరో వ్యక్తి ద్వారా సిఎంతో కూడా హత్య జరిగిన రోజు 2019 మార్చి 15వ తేదీన కొన్ని గంటల పాటు మాట్లాడినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అయితే నవీన్‌కుమార్ లింగాల మండలం ఇప్పట్లగ్రామానికి చెందినవ్యక్తి. ఈయన తండ్రి నారాయణ స్వామి వైఎస్ కుటుంబంలో ఓ ముఖ్యమైన వ్యక్తి ఇంట్లో వ్యక్తిగత వ్యవహారాలు చక్కబెట్టె వాడని తెలియవచ్చింది. అయితే దాదాపు 30 సంవత్సరాలకు పైగా ఇప్పట్ల నుంచి నారాయణ కుటుంబీకులు పులివెందులలోని మారుతీ థియేటర్ సమీపంలో నివాసం ఉంటూ వైఎస్ కుటుంబంలో వ్యవహారాలు ≫2

### వివేకా హత్యకేసులో కొత్త మలుపు

### రెండు వేర్వేరు ఫోన్ల ద్వారా తాడేపల్లిలోని ముఖ్య వ్యక్తులకు ఫోన్ చేసిన అవినాష్

### కాల్ డేటా ఆధారంగా నవీన్‌కుమార్, సిఎంఒ కార్యాలయంలోని మరో కీలక వ్యక్తికి సిబిఐ నోటీసులు

### కీలక వ్యక్తులను విచారించే అవకాశం



# నా ఫోను ట్యాప్..

## రాజ్యాంగేతర శక్తులు తిరుగుతున్నాయి: ఆనం

**వెంకటగిరి, జనవరి 31, ప్రభాతవార్త:** నా నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తులున్నాయని మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో రాజకీయ అనిశ్చితి నెలకొందన్నారు. నా ఫోను ట్యాప్ చేశారని, నా కదలికల మొత్తం రెండు సంవత్సరాల నుంచి తెలుసుకున్నట్లు తెలిపారు. నేను తొమ్మిదోపోలీసు బెటాలియన్‌లో రాష్ట్రాల్లో మాఫియా ఉందని అన్నప్పటి నుంచి నా ఫోన్ ట్యాపింగ్ అయిందనితెలిపారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన వ్యక్తి అభిప్రాయాలను పట్టించుకోక పోవడం దారుణమన్నారు. రాజ్యాంగేతర శక్తులు అధికారం చేయించడం సరికాదని తెలిపారు. అధికారులతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగేతర శక్తుల ద్వారా అధికారుల బదిలీలు జరుగుతున్నాయన్నారు.
స్థానిక సంస్థల సమావేశాలకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వారికి మాత్రమే ఆహ్వానం ఉండాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానించినట్లవుతుందన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పదవిలో పూర్తికాలం కొనసాగుతానని తెలిపారు. రాజ్యాంగేతర శక్తులను పెట్టి అధికారుల బదిలీలు చేసి పాలన కొనసాగిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. నాకుఉన్న సెక్యూరిటీ తగ్గించారని, అసలు ఎవరూ అవసరం లేదని అందరినీ తీసేయమని కోరినట్లు తెలిపారు. 40 ఏళ్ల రాజకీయ ≫2

# జిఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

## కంపెనీ రియాక్టర్ పేలడంతో ప్రమాదం

## ఇద్దరు మృతి, ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో గల జీఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ కంపెనీ రియాక్టర్ పేలడంతో ఇద్దరు మృతి చెందగా ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగగానే భయంతో కార్మికులంతా పరుగులు తీశారు. పెద్దఎత్తున మండల రావడంతో వీటిని అదపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కర్మాగారంలో ఉన్న కార్మికులను బయటకు పంపిస్తున్నారు. కార్మికులు ప్రమాదంపై ఆందోళన చెందడంతో పలువురు అస్వస్థత గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఆగ్నిమాపక అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ రియాక్టర్ పేలుడు ఘటనతో పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# నకిలీ బంగారంతో యూకో బ్యాంకుకు టోకరా

## గోల్డ్ అప్రయిజరే ప్రధాన నిందితుడు

**కాకినాడ సీటీ,జనవరి 31, ప్రభాతవార్త:** కాకినాడ నగరంలో ఉన్న యూకో బ్యాంక్‌కు రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను టోకరా వేసిన ఇంటి దొంగ ఘరానా మోసంనుకాకినాడ పోలీసులు చేదించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్ బ్యాంక్‌కు సంబందించిన వివరాలనువెల్లడించారు. నగరంలో యూకో బ్యాంక్ నుండి రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను లోన్ రూపేణా కాజేసిన కేసులో ప్రధాన నిందితుడు గోల్డ్ అప్రయిజర్ తాడోజు శ్రీనివాసరావుతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసు ప్రాధాన్యత రీత్యా కాకినాడ డీఎస్పీను ధర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు. యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రవీంద్రబాబు ఆదేశాల మేరకు కాకినాడ-2 పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. యూకో బ్యాంక్‌లో అప్రయిజర్‌గా పని చేస్తున్న తాడోజు శ్రీనివాసరావు పలు ధపాలుగా ≫2



మంగళవారం న్యూఢిల్లీలో విదేశీ ప్రతినిధులతో మాట్లాడుతున్న సిఎం జగన్

# త్వరలో విశాఖే రాజధాని

≫ తరలివస్తున్న దిశలో తాము కూడా ఇక తమ మజిలీ కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తామన్నారు.దీని వలన పరిపాలనా సౌలభ్యంగా ఉంటుందన్నారు.ప్రపంచ పారిశ్రామిక వేత్తలను విశాఖ రావాలని కోరుతున్నా మన్నారు.విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు అందరు రావడం వలన అనేక అంశాలు తేటతెల్ల మవుతున్నాయి. ప్రపంచ స్థాయి పారిశ్రామిక సంస్థలు ఇస్తున్న గుర్తింపు వలనే తాము మంచి ప్రమాణాలతో ముందుకు సాగుతున్నామన్నారు.దేశీయంగా జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.అనంతరం వివిధ దేశాలనుంచి వచ్చిన దౌత్యవేత్తలతో సీఎం జగన్ కలివిడి పలకరిస్తూ తిరుగుతూ రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలను వివరించారు.ఈ సమ్మిట్‌ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం సిఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని ఏప్రిల్ రెండవ వారం నాటికి విశాఖకు మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం.కార్యనిర్వాహక రాజధాని కోసం ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగిస్తూ.సీఎం మజిలీ కార్యాలయంగా ప్రభుత్వ అతిథి గృహాన్ని మార్చే అవకాశం ఉంది.



మంగళవారం పార్లమెంటులోకి వచ్చిన రాష్ట్రపతి ముర్ము సెల్యూట్ చేస్తున్న దృశ్యం

# ఆదాయ వృద్ధిలో ఏపి నం.1

≫ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి విచ్చేసిన విదేశీ దౌత్యవేత్తలకు, ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ వేదికపై ఏపీని నిలబెట్టడానికి మీ సహకారం మాకు అవసరమన్నారు.ఈ విషయంలో ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ వరుసగా మూడేళ్ల నుంచి నంబర్‌వన్‌గా ఉంటోందని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరించారు. పారిశ్రామిక వేత్తలు ఇస్తున్న ఫీడ్ బ్యాక్ కారణంగానే తమ రాష్ట్రం ఈ ప్రగతిని సాధించిందన్నారు. రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలంగా ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ ఉన్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోదీ 11 ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటుకు అనుమతినిస్తే,వాటిలో మూడు రాష్ట్రానికి రావడం శుభ పరిణామంగా తెలిపారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రియల్ ఫర్మిట్స్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమానాశ్రయాలున్నాయన్నారు. మూడు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయన్నారు. త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఆరు పోర్టులు ఉన్నాయన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతున్నాయన్నారు.ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్ల రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయాలరోడ్లను బాగుచేయడానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచామన్నారు. మిగిలిన చోట్ల కూడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే పిలవాలన్నారు.క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకోవాలన్నారు.వాటిపై దృష్టి రోడ్లను అభివృద్ధి చేయాలన్నారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ షీలానగర్-సబ్బవరం,అనకాపలి నుంచి ఆనందపురం రోడ్డులో ఫ్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం,భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫిల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇండస్ట్రియల్,ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టర్లు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్‌టైల్, సిమెంట్ క్లస్టర్లు, మెడికల్ డివైసెస్ మాన్యు ఫ్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా,ఆటో మొబైల్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.ఏపీకి 974 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు.పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్ఠమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు.రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు.భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఓడరేవులు ఉన్నాయన్నారు.వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకుల( కార్గో) రవాణా జరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా,ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు, ఓడరేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటున్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిర్వాహణను అప్పగిస్తామన్నారు.ఈ ఓడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆధాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు.పోటీ పద్ధతిలో వాటి నిర్వాహణ బిడ్డర్లకు అప్పగించడం జరుగుతుందన్నారు.సరుకుల రవాణాకు పూర్తి అనుకూలతలో ఈ పోర్టులు ఉంటాయన్నారు.వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణకు వీలు చిక్కుతుందన్నారు.రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు..అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8ఫిషింగ్ హార్ బర్ల నిర్మిస్తున్నామన్నారు.టెక్నికల్ ల్యాబ్లు కోల్డ్‌స్టేజ్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్ధిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తమ రాష్ట్రం గురించి ఈ సన్నాహక సదస్సులో కియా మోటార్స్ ఎండి, సీతకో యామా ఊటీ, క్యాడబరీ ఇండియా(యూఎస్ఏ), డీసీ ఎవర్ రెడీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ (జలీ), రోషన్ గుణవర్ధన, ఆపాచీ అండ్ హిల్‌టాప్ (గ్రూప్ (తైవాన్), డైరెక్టర్ సెర్గియోలీ,సెయింట్ గోబియన్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్(ఫ్రాన్స్), తరఫున బి.సంతానం ఈ సదస్సులో మాట్లాడారు.వీరంతా మంచి టెస్టిమోని ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.మార్చి 3.4 తేదిలో విశాఖలో జరిగే అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సుకు అందరు రావాలని ఆయన సదస్సు వచ్చిన దౌత్యవేత్తలను కోరారు.వారితో పాటుగా మిగిలిన దేశాల వారిని సదస్సుకు తీసుకుని రావాలని కోరారు.ఏపీ ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమలశాఖ మంత్రి గడివాడ అమర్నాథ్.ఏంపీ మిధున్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక సీఎస్ పూనం మాల కొండయ్య,అధికారులు కృష్ణమోహన్‌రెడ్డి ,చిదానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.వివిధ దేశాల నుంచి వచ్చిన దౌత్యవేత్తలందరు విశాఖ గ్లోబెల్ సమ్మిట్‌కు సహకారం అందిస్తామన్నారు.

# ఉద్యోగవర్గాలకు ఊరట?

≫ నిరుద్యోగిత రేటు 16 నెలల కనిష్టానికి చేరింది. 8.3శాతం నమోదయింది. ఇక గ్రామీణ ఉపాధి హామీకి ఈ ఏడాది 900 కోట్ల డాలర్లను కేటాయించవచ్చని అంచనా. పంటలబీమాతోపాటు గ్రామీణ రోడ్ల మౌలికవసతులు, తక్కువ ఖర్చుతోకూడిన గృహనిర్మాణాలు ఇపుడు ఎక్కువ కేంద్రీకృతం అవుతున్నాయి. ఇక ఉత్పత్తిరంగపరంగా చూస్తే భారత్ ప్రపంచ సరఫరా చెయిన్‌కు హబ్‌గా నిలిచేయోచనతోనే దేశాన్ని ప్రపంచ ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చే లక్ష్యంతోఉంది. ఇందుకోసం బడ్జెట్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను మరింతగాపెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఐదు నుంచి 7.5 లక్షలవరకూ పదిశాతం, 7.5 నుంచి 10 లక్షలవరకూ 15శాతం, పదినుంచి 12.50 లక్షలవరకూ 20శాతం, 12.5 నుంచి 15 లక్షలవరకూ 25శాతం చొప్పున పన్నులున్నాయి. అలాగే వేతన జీవులకు పన్నులపరంగా ఇచ్చే ఊరటపైనే ఉద్యోగవర్గం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని పన్నునిర్ణాయితలు మరింతగా ఉపయోగపడేలా ఉండాలని ఈ రంగం నిపుణులు కోరుతున్నారు.

# అందరి దృష్టి భారత్‌పైనే

≫ దని, నరేంద్రమోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి భారతీయుడిలోను ఆత్మవిశ్వాసం రెట్టింపయిందని అన్నారు. బడ్జెట్ సమావేశాలకుముందు ఉభయసభల్లో ప్రసంగించిన రాష్ట్రపతి మాట్లాడుతూ భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని, భయాలు లేని, నిర్ణయాత్మక క్రియాశీల ప్రగతి కాంక్షలతోకూడిన ప్రభుత్వం నడుస్తోందని అందరినీ గౌరవించే సాంప్రదాయం ఉందనిరాష్ట్రపతి పేర్కొన్నారు. రెండువర్యాయాలు స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నుకున్న భారతీయులకు బహుదా ప్రశంసనీయులని పేర్కొన్నారు. మెరుపుదాడుల నుంచి ఉగ్రవాదంపై ఉక్కుపాదం వరకూ కూడా ప్రభుత్వం ఎంతో సాహసంతో కొనసాగించిందని, అలాగే ఎల్ఓసీనుంచి వాస్తవాధీనరేఖ, 370వ అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ వంటినిర్ణయాలు ఎంతో సాహసంతో కూడుకున్నవని ఈ చర్యలే దేశంలో నిర్ణయాత్మక ప్రభుత్వం నడుస్తోందన్న నమ్మకాన్ని ప్రజల్లో పెంచాయన్నారు. కోవిడ్19 మహమ్మారిని కూడా ఎంతో సమర్ధవంతంగా ప్రభుత్వం ఎదుర్కొన్నదన్నారు. కేదార్‌నాథ్ పునర్నిర్మాణం, కాశీవిశ్వనాథ్ కారిడార్ నిర్మాణం, మహాకాల్‌ప్రాజెక్టు వంటివి పూర్తయ్యాయని, ఏకకాలంలో వైద్యకళాశాలలు కూడాపలు జిల్లాలోను ఇపుడు ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రతి ప్రభుత్వ పథకంలోను మహిళలకు ప్రాధాన్యం పెరిగిందని బేటీ బచావో, బేటీ పఢావో పథకం ఇందుకు నిదర్శన మన్నారు. దేశంలో మొట్టమొదటిసారి పురుషులకంటే మహిళలే ఎక్కువ మంది ఉన్నారని, వైద్యఆరోగ్యపరంగా మహిళలు కూడా ఎంతో మెరుగయ్యారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:31/01/23

| DAY - SINGAM SERIES Dr No:172 | DAY - KUIL SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.100000/- 284165 | 1st Prize Rs.100000/- 129976 |
| 2nd Prize Rs.7000/- 30017 | 2nd Prize Rs.7000/- 89963 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00527 15956 26193 29403 31365 | 14112 32286 38955 46442 55511 |
| 35913 48956 77903 84953 90317 | 60920 65506 67569 68459 73821 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0526 2587 3717 3839 4562 4768 5406 | 1071 1891 3262 6640 6659 7247 7399 |
| 6719 7539 7763 | 7929 9032 9722 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2335 2380 4544 5338 5355 7659 7676 | 1237 2319 2876 3974 4972 5768 6608 |
| 7911 9635 9972 | 6846 9292 9465 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1628 3400 4998 5816 7172 8864 | 0001 1525 3204 4895 6393 7424 8895 |
| 0180 1644 3682 5034 5884 7223 8952 | 0086 1608 3279 4905 6444 7636 9009 |
| 0270 1730 4099 5057 5923 7480 9007 | 0270 1726 3365 4957 6515 7690 9078 |
| 0564 1873 4109 5061 5989 7519 9013 | 0430 1748 3435 4986 6585 7702 9202 |
| 0721 1882 4161 5105 6110 7791 9029 | 0507 1978 3498 5310 6784 7905 9379 |
| 0915 1900 4310 5106 6371 7810 9152 | 0594 2071 3700 5463 6813 8071 9407 |
| 0968 2063 4433 5121 6392 7968 9457 | 0692 2108 3781 5564 6817 8216 9521 |
| 1088 2319 4459 5200 6437 7971 9495 | 0961 2134 3941 5594 6967 8254 9614 |
| 1149 2361 4572 5281 6445 8088 9840 | 0999 2461 4214 5722 6969 8339 9711 |
| 1203 2428 4671 5403 6478 8093 9893 | 1022 2466 4298 5787 6979 8346 9967 |
| 1223 2510 4689 5415 6566 8097 | 1038 2699 4352 5882 7106 8464 |
| 1251 2624 4801 5454 6585 8124 | 1050 2736 4454 5958 7157 8507 |
| 1490 2720 4841 5460 6787 8394 | 1090 2782 4458 5963 7175 8592 |
| 1533 3043 4866 5544 6845 8415 | 1138 2907 4519 6026 7242 8669 |
| 1604 3075 4948 5720 6977 8681 | 1291 2911 4664 6349 7358 8797 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:31/01/23

| DAY - THANGAM SERIES Dr No:172 | DAY - VAIRAM SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348237 | 1st Prize Rs.50000/- 629781 |
| 2nd Prize Rs.7000/- 03669 | 2nd Prize Rs.7000/- 32336 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27585 33790 39882 42206 59353 | 06342 08286 17765 29325 40157 |
| 70439 70607 76074 77860 89498 | 64425 69025 71094 72046 94721 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0178 1538 2721 4720 5533 6585 7348 | 2247 2943 3440 4666 4728 5714 5849 |
| 8195 9122 9975 | 6333 7898 9140 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0031 0529 1078 4035 4694 5252 5387 | 1498 1668 2147 3295 3458 3463 3478 |
| 6368 6401 6919 | 4266 8926 9802 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1416 3337 5105 6530 7688 9018 | 0007 2043 3852 5212 7153 8439 9493 |
| 0073 1475 3362 5173 6632 7772 9054 | 0078 2122 3937 5742 7155 8460 9503 |
| 0076 1495 3381 5247 6649 7845 9272 | 0156 2191 4049 5848 7286 8541 9602 |
| 0088 1594 3417 5392 6777 7921 9344 | 0228 2371 4185 5922 7309 8545 9652 |
| 0377 1839 3642 5431 6906 8191 9348 | 0270 2630 4190 5988 7333 8603 9655 |
| 0651 2081 3654 5525 6940 8207 9369 | 0897 2660 4268 6094 7458 8714 9666 |
| 0737 2220 3794 5757 6942 8208 9383 | 1029 2686 4349 6106 7588 8721 9694 |
| 0846 2243 4112 5780 6958 8312 9437 | 1143 2710 4657 6169 7936 8748 9753 |
| 0877 2565 4117 5791 6987 8540 9752 | 1159 2768 4758 6207 7948 8802 9791 |
| 0900 2674 4128 5869 7314 8571 9872 | 1499 3007 4782 6274 8016 8873 9972 |
| 0919 2698 4320 5961 7364 8668 | 1544 3103 4793 6478 8138 8942 |
| 1056 2723 4376 5990 7434 8710 | 1641 3194 4862 6543 8252 9221 |
| 1231 3148 4463 6274 7490 8794 | 1756 3467 4895 6931 8253 9241 |
| 1233 3167 4566 6280 7529 8852 | 1760 3472 4965 6991 8342 9398 |
| 1350 3185 5042 6425 7632 9009 | 1862 3697 5116 7049 8408 9408 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:31/01/23

| DAY - KUMARAN SERIES Dr No:172 | DAY - VISHNU SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.50000/- 937114 | 1st Prize Rs.50000/- 146625 |
| 2nd Prize Rs.7000/- 67944 | 2nd Prize Rs.7000/- 76220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08685 08878 10292 20790 38583 | 00785 14662 19219 19256 31428 |
| 38782 49604 55767 87222 91497 | 41489 72730 77399 97964 99726 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2016 2726 4196 5994 7412 7756 8316 | 0673 2098 2959 3214 4643 4904 6239 |
| 8866 9077 9553 | 8875 9435 9627 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0129 0654 0728 2238 3371 3984 6175 | 1177 1702 2633 3442 6098 6795 7069 |
| 6198 8720 9362 | 8326 9504 9806 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0342 1445 2939 4779 5897 7432 8978 | 0207 2104 3142 4816 6900 7837 8899 |
| 0588 1448 3216 4806 5909 7515 9004 | 0690 2231 3145 4923 6950 7856 8985 |
| 0600 1537 3274 5125 5921 7642 9008 | 0742 2257 3385 5481 7062 7902 9315 |
| 0667 1561 3332 5241 5928 7681 9235 | 0834 2380 3752 5544 7112 8061 9405 |
| 0753 1630 3375 5298 6028 7813 9292 | 0887 2382 3868 5558 7171 8103 9437 |
| 0763 1644 3380 5377 6218 7986 9361 | 0972 2468 3951 5594 7352 8197 9538 |
| 0882 2132 3528 5587 6276 8047 9401 | 1044 2600 3979 5827 7360 8284 9583 |
| 0903 2141 3559 5635 6350 8130 9484 | 1187 2686 4016 6012 7362 8312 9698 |
| 0923 2335 3672 5683 6376 8159 9614 | 1244 2698 4017 6058 7382 8425 9702 |
| 0961 2453 3886 5707 6500 8221 9858 | 1400 2791 4363 6152 7410 8433 9735 |
| 0975 2456 3890 5719 6620 8426 | 1408 2880 4550 6180 7433 8512 |
| 1128 2479 4390 5737 6877 8437 | 1692 2906 4640 6272 7556 8560 |
| 1179 2655 4410 5763 6955 8502 | 1882 3008 4664 6639 7627 8618 |
| 1250 2712 4489 5770 7167 8849 | 1962 3033 4723 6646 7670 8659 |
| 1298 2727 4697 5873 7229 8941 | 1992 3072 4724 6787 7833 8761 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:31/01/23

| DAY - ROSA SERIES Dr No:172 | DAY - DEAR SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.100000/- 449689 | 1st Prize Rs.100000/- 765342 |
| 2nd Prize Rs.7000/- 48025 | 2nd Prize Rs.7000/- 89225 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05328 05584 20714 21060 22571 | 15644 34796 37623 38274 40361 |
| 28328 34323 35117 60489 81472 | 47800 66921 73917 88408 95038 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0271 2549 2832 3243 3467 3710 6251 | 1772 2335 2869 5906 6642 8053 8236 |
| 8275 8308 8624 | 8287 8581 9362 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1764 2619 3169 3764 4165 5850 7838 | 0463 1275 3028 4261 5963 6636 7216 |
| 7844 9338 9955 | 8841 9257 9708 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1132 3135 4296 5421 7334 8952 | 0079 1615 3274 4345 5847 7167 8760 |
| 0157 1147 3279 4453 5624 7549 9121 | 0186 1966 3300 4424 5856 7369 8799 |
| 0161 1261 3330 4563 5712 7616 9399 | 0468 2011 3447 4674 6012 7654 9013 |
| 0254 1685 3445 4627 5782 7730 9429 | 0601 2118 3553 4991 6013 7795 9365 |
| 0287 1703 3449 4830 5867 7747 9546 | 0621 2184 3559 5149 6095 7827 9586 |
| 0296 1742 3471 4879 6185 7758 9633 | 0653 2195 3593 5282 6305 7847 9666 |
| 0416 2023 3636 4905 6275 7777 9677 | 0786 2605 3695 5436 6353 7951 9698 |
| 0466 2083 3698 4983 6363 7820 9726 | 0858 2713 3739 5477 6442 8056 9724 |
| 0509 2149 3719 5076 6415 7870 9765 | 0932 2764 3834 5483 6716 8197 9748 |
| 0658 2378 3778 5232 6509 7881 9933 | 1183 2901 3861 5513 6738 8224 9793 |
| 0704 2556 3790 5235 6526 8468 | 1248 2930 4091 5557 6756 8431 |
| 0883 2604 3838 5250 6879 8553 | 1270 2993 4216 5563 6887 8559 |
| 1073 2620 4047 5360 6928 8759 | 1442 3018 4220 5704 6891 8565 |
| 1117 2853 4077 5373 6952 8781 | 1529 3154 4289 5717 6943 8607 |
| 1127 2987 4258 5392 7167 8843 | 1557 3176 4305 5737 7108 8613 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:31/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:172 | DAY - MANI SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.50000/- 459729 | 1st Prize Rs.50000/- 847410 |
| 2nd Prize Rs.7000/- 68314 | 2nd Prize Rs.7000/- 84284 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00006 02036 07803 11377 24386 | 06851 17874 20493 25375 41410 |
| 36496 49853 49893 81672 94821 | 66309 68664 79477 88280 92935 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 5125 5564 6155 6376 7343 7534 7632 | 0521 0946 3143 3952 6009 6574 6982 |
| 8424 9779 9886 | 8888 9090 9659 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1107 1201 1711 2216 2875 4333 5671 | 0057 0709 0805 1517 5029 6924 8196 |
| 7455 9599 9743 | 8236 8987 9755 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1673 2525 3629 4841 6303 8676 | 0306 2201 4012 5168 6519 8450 9645 |
| 0340 1706 2604 3661 4913 6310 8753 | 0333 2327 4045 5198 6820 8507 9727 |
| 0464 1714 2639 3670 5052 6544 8810 | 0674 2655 4343 5218 7045 8610 9766 |
| 0590 1856 2704 3680 5057 7487 8867 | 0684 2898 4388 5220 7122 8697 9779 |
| 0794 1923 2730 3710 5077 7815 9053 | 0738 3285 4487 5356 7372 8706 9836 |
| 0922 1932 2773 3961 5087 7944 9145 | 0806 3374 4507 5461 7555 8873 9891 |
| 1040 2312 2879 4033 5216 7981 9620 | 0834 3496 4612 5638 7571 8976 9910 |
| 1086 2331 2895 4062 5275 8082 9642 | 0953 3624 4629 5758 7627 9064 9937 |
| 1138 2334 3021 4140 5299 8127 9667 | 0954 3652 4665 5879 7760 9065 9938 |
| 1238 2346 3166 4293 5360 8272 9668 | 1070 3681 4681 5923 7872 9122 9941 |
| 1313 2360 3236 4407 5364 8349 | 1197 3683 4887 6026 7897 9175 |
| 1374 2399 3335 4446 5545 8486 | 1723 3809 4897 6098 7950 9194 |
| 1378 2511 3435 4625 5760 8535 | 1726 3844 5084 6120 8000 9287 |
| 1451 2514 3509 4630 6185 8560 | 2047 3847 5086 6314 8139 9361 |
| 1498 2520 3517 4760 6251 8574 | 2132 3958 5109 6444 8259 9564 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:31/01/23

| SWARNALAXMI SERIES Dr No:172 | DAY - LION SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546521 | 1st Prize Rs.50000/- 523267 |
| 2nd Prize Rs.7000/- 92418 | 2nd Prize Rs.7000/- 89280 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13441 13953 24331 35122 46207 | 12651 23810 34614 34956 45810 |
| 57335 68621 79447 81714 92811 | 56638 67828 78403 89774 91181 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0924 1625 1888 1899 2551 3420 3570 | 0039 0120 1069 3779 3832 3909 4245 |
| 7163 7513 8401 | 5484 6521 7345 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1431 1726 2726 3792 3904 4199 5054 | 0517 0667 0972 1565 2250 4409 4749 |
| 6758 6928 7036 | 5438 8073 8086 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 1530 3049 4480 6667 8269 9270 | 0330 1862 3772 5268 6228 7556 9310 |
| 0208 1615 3215 4656 6781 8478 9429 | 0354 1936 3997 5277 6310 7704 9311 |
| 0432 1651 3337 4836 6806 8482 9446 | 0533 2139 4072 5316 6380 7935 9335 |
| 0819 1749 3361 4890 6946 8487 9497 | 0572 2294 4218 5344 6416 8259 9565 |
| 0847 1979 3391 5146 7054 8511 9565 | 0853 2363 4233 5506 6456 8260 9706 |
| 0927 2114 3799 5529 7149 8561 9839 | 0919 2456 4246 5516 6639 8293 9736 |
| 0987 2197 3802 5643 7241 8596 9858 | 1034 2457 4629 5531 6702 8332 9839 |
| 1032 2220 3836 5657 7244 8611 9860 | 1058 2479 4712 5534 6771 8549 9896 |
| 1037 2428 3877 5710 7286 8666 9864 | 1091 2503 4773 5546 6829 8755 9917 |
| 1057 2524 4135 5917 7339 8681 9977 | 1122 2850 4877 5708 6983 8849 9965 |
| 1077 2550 4143 5928 7368 8804 | 1324 3012 4988 5710 7091 8928 |
| 1108 2633 4254 6157 7422 8877 | 1383 3432 5021 5740 7155 8958 |
| 1159 2784 4269 6171 7523 8937 | 1466 3516 5145 5871 7165 8970 |
| 1332 2880 4309 6571 7884 9114 | 1501 3527 5160 5922 7424 8973 |
| 1470 3014 4317 6627 8129 9153 | 1525 3695 5242 6145 7501 9000 |

# నా ఫోను ట్యాప్..

≫ ప్రస్థానంలో రాజకీయంగా కుటుంబపరంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అన్నీ చూస్తున్నాని, ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ప్రజలు ఎలా నిర్ణయిస్తారో చూడాలన్నారు. వైఎస్సార్సీకి సంబంధించి వెంకటగిరి నియోజకవర్గం బలమైనదని, అలాంటి దాంట్లో వైసీపీలో మూడు వర్గాలు తయారయ్యాయన్నారు. గత ఎన్నికల్లో జగన్‌కు భారీ మెజారిటీ ఇచ్చారని, ప్రభుత్వ పనితీరుపై భిన్నాభిప్రాయాలు వస్తున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలకే ఇలా రావడం ప్రభుత్వ తీరుపై అద్ధం పడుతుందని తెలిపారు. గతంలో తెదేపా పాలన, ఇప్పటి వైకాపా పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులను రాజ్యాంగ విధుల నుంచి దూరం చేయడం విచాకరమన్నారు. ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో ఉన్నాయని, మూడో ప్రత్యామ్నాయం లేకుండా పోయిందన్నారు. ప్రాంతీయ పార్టీల వలన ప్రజలకు మేలు జరుగుతుందా లేదా అనే విషయాన్ని మేధావులు, విజ్ఞులు, రాజకీయ విశ్లేషకులు ఆలోచించాలని తెలిపారు. మూడో ప్రత్యామ్నాయం ఉంటే బాగుంటుందన్నారు.

# కదులుతున్న డొంక..

≫ చూస్తుండేవారని ప్రచారంలో ఉంది. ఇతనితో పాటు ఇతని కుమారుడు నవీన్‌కుమార్ ముఖ్యమంత్రి కుటుంబంలోని లోటస్ పాండ్ వ్యవహారాలు చూసుకొంటూ ఇటీవల తాడేపల్లెలో ఉంటూ అక్కడ ఈ వ్యవహారాలు, వారి సొంత పనులు, విధులు నిర్వర్తిస్తున్నట్లు సిబిఐ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హత్య జరిగిన రోజు అవినాష్‌రెడ్డి నవీన్‌కుమార్ సిఎంఒ కార్యాలయంలో అత్యంత ముఖ్య వ్యక్తికి ఫోన్ చేసి గంటల పాటు ఏ విషయాలను అక్కడున్న వ్యక్తులతో మాట్లాడి ఉండవచ్చు అన్న కోణంలో సిబిఐ ఆ దిశగా విచారణచేపట్టారు. అంతేగాక శరవేగంగా నవీన్‌కుమార్, సీఎంవో కార్యాలయంలో పనిచేసే వ్యక్తికి విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. వీరిరువురిని విచారిస్తే కేసులో విచారణ మరింత ముందుకు సాగే అవకాశంతో పాటు కేసు ఓ కొలిక్కి వచ్చి తుది దశకు చేరుకుంటుందని సీబీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# ఉద్యోగ సంఘాలకు ఊరట

## తీర్పు వెలువడేదాకా చర్యలొద్దన్న హైకోర్టు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు హైకోర్టులో ఊరట లభించిందివ.రాష్ట్రం ప్రభుత్వం వేతనాలు,పెన్షనుల విడుదల జాప్యం,1వ తారీఖున అవి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ హరిచందన్‌ను ఆశ్రయించిన వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఈ కేసులో తీర్పును రిజర్వుచేసింది.గవర్నర్ ఉద్యోగులు ప్రభుత్వంపై సమస్యలపై ఫిర్యాదు చేయడం రోసా నిబంధనలకు విరుద్ధమని, దీనిపైవివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆ సంఘం నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారించింది.ఈ కేసులులో ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# యూకో బ్యాంకుకు టోకరా

≫ బ్యాంక్‌లో నకిలీ బంగారం తనఖా పెట్టి 60 గోల్డ్ లోన్లు రూపేణా రూ.2,45,84,000 లను పొంది బ్యాంక్‌ను మోసం చేసినట్లు గుర్తించామని,ఈ కేసుకు సంబందించి బ్యాంక్ అధికారుల పాత్రపై కూడా ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కేసు నమోదుకు ముందే అప్రయిజర్ శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకోవడానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేసి,పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిపారు.ప్రజాధనంనకు సంబంధించిన విషయం కావున కేసును త్వరితగతిన చేధించడం కోసం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీనివాస్ నేతృత్వంలో కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మొత్తంగా 30 మంది పేర్లపై 60 దఫాలుగా 8 కేజీల 316 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నట్లుగా గుర్తించామన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన తాడోజు శ్రీనివాసరావుకు సహకరించిన అతని బంధువులు కాకినాడకు చెందిన కొత్తల రాంబాబు,కొండేపూడి కొండరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.వారిని విచారించి కొన్ని వివరాలను రాబట్టడం జరిగిందని,వారిని రిమాండ్ నిమిత్తం సంబంధిత కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ముద్దాయిలను పోలీస్ కస్టడీకి ఇవ్వలసిందిగా గౌరవ కోర్టు వారిని కోరుచూ ఫిటీషన్ ఫైల్ చేయడం జరుగుతుందన్నారు.కోర్టువారి ఆదేశాలు వచ్చిన తర్వాత వారిని పోలీస్ కస్టడీకి తీసుకుని మరింత సమగ్రంగా ధర్యాప్తు చేస్తామన్నారు.ఈ కేసులో బ్యాంక్ అధికారులు, ఇతరుల ప్రమేయంపై కూడా పూర్తి స్థాయి ధర్యాప్తు కొనసాగుతుందన్నారు.ఈ కేసు ధర్యాప్తులో చురుకైన పాత్రవహించిన కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్,ఇతర అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అబినందించారు.పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్,కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్‌లు పాల్గొన్నారు.

# 7 శాతం

≫ ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి సాధిస్తోందని ఆర్థిక సర్వే తెలిపింది. కరోనా మహమ్మారి సమయంలో స్తంభించిన ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకున్నదని ఆర్థిక సర్వే పేర్కొంది.

## వారం - వర్జ్యం

**1-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం

ఏకాదశి మ.03-23; మృగశిర తె.04-27

వర్జ్యం ఉ.08-41 ల 10-24

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** చిరు వ్యాపారులకు లాభం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. చర్చలు వాయిదా.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**కన్య:** చిరకాల కోరిక తీరుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. కుటుంబంలో మనస్పర్థలు.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత బాకీలు తీరుస్తారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తిరుమలలో డ్రోన్ చిత్రీకరణ మరవకముందే

# మాడవీధుల్లో వాహనం చక్కర్లు !




### ఆగమానికి విరుద్ధమంటున్న భక్తులు

### మాడవీధుల్లోకి వాహనం రాలేదంటున్న టిటిడి

**తిరుమల,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం, పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల కొండపై డ్రోన్ కెమెరా ఆలయపైభాగం చిత్రీకరించిన ఘటన మరచిపోకముందే తాజాగా మంగళవారం మధ్యాహ్నం ఓ కారు ఏకంగా నిషేధిత ఆలయ మాఢవీధుల్లో చక్కర్లు కొట్టడం వివాదాస్పదంగా మారింది. సాధారణంగా వైఖానస ఆగమం ప్రకారం ఆలయ మాఢవీధుల్లో వాహనాలు రావడానికి అనుమతిలేదు. అలాంటిది ఓ కారు ప్రభుత్వ వాహనం ఆపై సిఎంఓ స్టిక్కర్‌తో ఉన్నది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలోకి రావడం ఆందోళన కలిగించింది. ఈవాహనం తిరుమలలోని రాంభగీచా అతిధిగృహాల చెక్‌పోస్టును దాటుకుని ఆలయం సమీపంలోని వాహనమండపం వద్ద నుంచి ఉత్తరమాఢవీధిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంగా పలువురు మీడియాకు తెలపడంతో వెలుగుచూసింది. మాఢవీధుల్లో వాహనాలు తిరిగేందుకు వీలులేదు. పైగా స్వామివారికి సంబంధించిన కైంకర్యాలకోసం నెయ్యిట్యాంకర్ కూడా పుష్కరిణి వద్దకు వస్తుంది. రాంభగీచా అతిధిగృహాల వద్ద చెక్‌పోస్టునుదాటుకున్న భక్తుల వాహనాలు మొదటి పార్కింగ్, ఆ తరువాత విఐపి వాహనాల పార్కింగ్ వరకు అనుమతిఉంటుంది. ఇక్కడకు రెండు తనిఖీ పాయింట్లు ఉన్నాయి. మూడవది వైభవోత్సవ మండపం వద్ద గేట్ ఉంది. ఇక్కడ టిటిడి సెక్యూరిటీ సిబ్బందిఉంటారు. వీరందరినీ కాదని ప్రభుత్వ వాహనం అని, సిఎంఓ అని ఉన్న స్టిక్కర్ కారు ఏకంగా ఉత్తరమాఢవీధిలోకి రావడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఈ సంఘటన టిటిడి భద్రత డొల్లతనాన్ని మరోసారి ప్రస్ఫుటం చేస్తుందనేది విమర్శలు.

**సిఎంఓ స్టిక్కర్ వాహనం మాఢవీధుల్లోకి రాలేదు**

జరిగిన తప్పిదాన్ని, పొరబాటును కప్పిపుచ్చుకునేందుకు టిటిడి వర్గాలు స్పందించాయి. అసలు సిఎంఓ అనే స్టిక్కర్ ఉన్న వాహనం ఆలయ మాడ వీధుల్లోకి ప్రవేశించలేదని, ప్రముఖుల వాహనాలను మాత్రం వాహనమండపం పక్కన ఉన్న సెక్యూరిటీ గేట్‌వద్దకు మాత్రమే అనుమతినిస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని భక్తుల కోసం బ్యాటరీ వాహనాలు తిరుగుతుంటాయి. అంతేతప్ప మాఢవీధుల్లోకి వాహనం రాలేదని టిటిడి వివరణ ఇచ్చింది.




## భక్తులకు అందుబాటులో లడ్డు కౌంటర్లు

### సుపథ మండపం మొత్తం దుకాణాలు: వ్యాపార కేంద్రంగా మారిన ఆలయం

**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపడుతున్న మార్పులు చేర్పులు సంస్కరణలు కొన్ని భక్తులకు అనుకూలంగా ఉండగా ఆలయ దక్షిణ గోపురం ముందు స్థుపద మండపంను వ్యాపార కేంద్రంగా మార్చేసారు. ఇక్కడ విఐపిలు,భక్తులు వెళ్లాలంటే కూడా ఇబ్బందికరంగా మారింది. అయితే భవిష్యత్తుపై గురి కల్గిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి పరిపాలన, నిత్యాన్న ప్రసాదాల మండపాలు ప్రస్తుతం కన్నప్ప కొండపై నిర్మించిన స్వామి అమ్మవార్ల విగ్రహాల కిందకు మారిస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**భక్తులకు అందుబాటులో లడ్డు కౌంటర్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాలు భక్తులకు అందుబాటులో ఉండటానికి అధికారులు చొరవ చూపుతున్నారు. భక్తుల సమస్యలపై అవగాహన ఉన్న ఇఓ వికె సాగర్‌బాబు కొన్ని సంస్కరణలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా బిక్షాల గాలిగోపురం నుంచి లోపలకువస్తే రంగుల గోపురంముందు సప్త గోకులం వద్ద ప్రసాదాల కౌంటర్ ఉండేది. అయితే ఈ కౌంటర్ భక్తులకు కనబడకుండా ప్రైవేటు దుకాణాలు మూసివేసాయి.

ఈ సమస్యను గుర్తించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఇఓ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించారు. ఇఇ మురళీధర్‌రెడ్డి కొత్త కౌంటర్‌ను భక్తులకు అందుబాటులో ఉండేటట్లు కొత్తగా కౌంటర్‌ను ఏర్పాటు చేసారు. ఈ కౌంటర్ భక్తులు నడిచి వెళ్ళె మార్గంలోనే కనబడుతుంది. ఇక ఇక్కడ లడ్డు,పెద్ద లడ్డు, పులిహోర,జిలేబి అందుబాటులో ఉంటుంది.

**వ్యాపార కేంద్రంగా మారిన స్థుపద మండపం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే విఐపిల కోసం ఏడాది క్రితం వరకు స్థుపద మండపం నుంచి తీసుకెళ్లె వారు. అయితే ఏడాదిగా స్థుపద మండపం వ్యాపార కకేంద్రంగా మారింది. ఇక్కడే ప్రైవేటు దుకాణాలు, ఇక్కడే దేవస్థానం ధూపం, సాంబ్రాణి వత్తుల కౌంటర్లు, పుస్తకాల కౌంటర్లు, స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేసారు. మరో మండపం ముందు నిత్యాన్న ప్రసాదం మండపం ఉంది. ఇక్కడకు స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకునే భక్తులు బయటికి వస్తారు. ఇక్కడే గోశాలలో గోవులకు భక్తులు ఆహారం పెట్టె ఏర్పాటు చేసారు. ఇలా రక రకాల విక్రయశాలలు ఏర్పాటు చేసారు. పాలకులు ఇక్కడ ధార్మికత కన్నా తమ అనుచరులకు ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యంగా దుకాణాలను ఏర్పాటు చేయటంతో భక్తులకుఇబ్బందిగా మారింది. ఇప్పటికే ఉన్న దుకాణాలు కౌంటర్ చాలక కొత్తగా ప్రాధమిక ఆరోగ్య సెంటర్‌ను కూడా ఇక్కడే ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు. గతంలో ఆలయంలో ఆధాత్మిక చింతనతో ఏర్పాట్లు చేసే వారు. కానీ ప్రస్తుతం ఆధ్మాత్మికతకన్నా వ్యాపార కేంద్రంగా మార్చారు.

43 లక్షల కుటుంబాలకు

## ఉపాధిహామీ

### రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వివి కిరణ్

**రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకూ 43 లక్షల కుటుంబాలకు 19కోట్ల 36 లక్షల ఉపాధిహామీ పని దినాలను కల్పించి రూ.7వేల కోట్లు వేతనాలను వేతనదారులకు అందించడం జరిగిందని రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి పంచాయతీలో చిన్నయ్యపాలెం..దోనెలపాలెం రహదారికి ఇరుప్రక్కల నాటిన వనాలను పరిశీలిఇంచారు. రేవటిపాలెంలో ఉపాధిహామీ పనుల వద్ధకు వెళ్లి పరిశీలించారు. జెడ్డంగి గ్రామంలో జీడిమామిడి వనాలు వద్ధ జరిగిన కందక పనులు చూసారు.రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో అన్ని పంచాయతీలకు చెందిన ఏడు రిజిష్టర్లు, జాబ్‌కార్డులను తనిఖీలు చేసారు. రాజవొమ్మంగిల్లో సం. జరిగిన ఉపాధి హామీ పనులు, చిన్నయ్యపాలెం.. దోనెలపాలెం గ్రామాల మద్య సిసి రహదారికి ఇర్వుక్కల ఎవిన్యూప్లాంటేషన్‌ను తనిఖీ చేసారు. అనంతరం కిరణ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను ఏడాదికి ఒకేసారి మంజూరు చేయడం లేదన్నారు. ఉపాధిహామీ పనుల ప్రాంతాల నుండి ప్రతీ రోజూ రెండుసార్లు మస్తర్లు ఆన్‌లైన్‌లో వేయడంలో జరుగుతున్న శాంకేతిక సమస్య వలన వేతనాలు ఆగిపోయే పరిస్ధితి జరుగుతుందని అడుగగా వాస్తవమే కాని ఆప్రాంతాల్లో పనిచేసే సిగ్నల్ కంపెనీల్లోకి మార్చే పద్ధతిని ఆలోచించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి హామీ టెక్నికల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్, రాష్ట్ర ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కె.సుధీర్, యంపిడిఓ కోసు బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో చెట్టుపై నుంచి పడి

## గార్డెనర్ మృతి

**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల కొండపై పచ్చనిమామిడి ఆకులతో అలంకరించేందుకు అవసరమైనమామిడి ఆకులకోసం చెట్టు ఎక్కిన ఓ గార్డెనర్ ప్రమాదవశాత్తు క్రిందపడి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. టిటిడి తిరుమలలో గార్డెనర్‌గా వెంకటేశులు విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం అతను విధినిర్వహణలో గార్డెన్‌లోని మామిడిచెట్లు ఎక్కి మామిడి ఆకులు కోస్తుండగా ప్రమాదవశాత్తు పట్టుతప్పి క్రింద పడ్డాడు. వెంటనే అతను ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని తిరుమల అశ్వనీకి తరలించారు.

## సిఎం జగన్ విశాఖ రాజధాని ప్రకటన వెనుక అనేక కారణాలు

### వివేకా హత్య కేసులో సిబిఐ వేగం పెంచడంతో ఉన్నపళంగా సిఎం ప్రకటన

### అవినాష్‌రెడ్డి సెల్‌ఫోన్లో ఎవరెవరితో మాట్లాడారో అనే అంశం కీలకం

### ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్



**అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నఫలంగా విశాఖే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ చేసిన ప్రకటన వెనకాల అనేక రాజకీయ కారణాలు కనబడుతున్నాయని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజధాని ప్రకటనకు ఈరోజు, ఈ సమయం ఎంచుకోవడానికి ప్రధాన కారణం సుప్రీం కోర్టు ఒక వైపు హైదరాబాద్‌లో వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ చేపట్టాలని మార్చడం, సీబీఐ శరవేగంగా కదలడం, సీబీఐ అధికారులు కడపకు రావడం, అవినాష్‌రెడ్డి విచారణ ప్రారంభించడం, ఆయన హత్య జరిగిన రోజు ఎవరెవరితో సెల్‌ఫోన్‌లో మాట్లాడారు అన్న విషయమై ఆరా తీయడమేనన్నారు. అవినాష్‌రెడ్డి కాల్‌డేటా వివరాలు కీలకంగా మారడం, ఇవన్నీ వెలుగులోకి వస్తే తమ పునాదులు కదులుతాయన్న ఆలోచనతోటి వెలుగులోకి రాకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రకటన చేశారన్నారు. ఈ ప్రకటన చేయడానికిగల కారణాలను ఒకసారి వెనక్కువెళ్లి చూస్తే ఎపి హైకోర్టు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని స్పష్టమైన తీర్పునిచ్చిందన్నారు. దీనిపై రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళితే అది పెండింగ్‌లోనే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉందని ఇదికచ్చితంగా కోర్టుదిక్కరణగానే భావించాల్సి ఉంటుందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## తారకరత్నకు డయాలసిస్

### త్వరగా కోలుకోవాలని చిరంజీవి ట్వీట్

**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త :** సినీనటుడు నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురై బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే. మంగళవారం తారకరత్నకు క్రియోటోన్లు లెవెల్స్ అధికమైన నేపథ్యంలో డయాలసిస్ చికిత్సను నిర్వహించినట్లు తెలిసింది. తారకరత్న ఐసియులో వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారు. కాగా సిటి స్కాన్ రిపోర్టు వివరాలకు ఇంకా నారాయణ హృదయాలయ వైద్యులు వెల్లడించలేదు. నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్ వైద్య బృందం ఎప్పటికప్పుడు తారకరత్నకు వైద్యసేవలు అందిస్తున్నారు. మంగళవారం సాయంత్రంవరకు వైద్యులు ఎలాంటి హెల్త్ బులెటిన్ విడుదల చేయలేదు. తారకరత్న భార్య అలేఖ్యరెడ్డి ఆస్పత్రిలోనే ఉంటూ తారకరత్న ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారు. కాగా సినీ నటుడు తారతరత్న త్వరగా కోలుకోవాలని మెగా స్టార్ చిరంజీవి ట్వీట్‌చేశారు. తారకరత్న త్వరగా కోలుకుంటున్నారనే మాట తనకు ఎంతో ఉపశమనాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## తిరుమలకు విద్యుత్ బస్సులొచ్చాయ్!

### ప్రత్యేక బస్‌స్టేషన్ ఏదీ?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం కొండల్లోని ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీజల్‌తో నడిచే ఆర్టీసి బస్సుల స్థానంలో విద్యుత్‌తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ ప్రవేశపెట్టింది. మూడునెలల క్రిందట నూతనంగా విద్యుత్‌తో నడిచే సామర్థ్యం కలిగిన పది బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బస్సుల్లో ప్రయాణం సుఖవంతంగా,సాఫీగా ఉండటంతో భక్తులు కూడా రోజువారీగా తిరుపతి-తిరుమల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. తొలిదశలో తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసిబస్టాండ్ మీదుగా తిరుమల రాంభగీచా బస్టాండ్, ప్రధాన బాలాజీ బస్టాండు వరకు నడుపుతున్నారు. ఈ బస్సులను పార్కుచేయడానికి ప్రత్యేకంగా బస్‌స్టేషన్ లేకపోవడంతో డీజిల్‌తో నడిచే బస్సులతో ముందువెనుక ఆపుతున్నారు. దీనివల్ల సాధారణ బస్సుల మధ్య ఎలక్ట్రిక్‌తో నడిచే బస్సులు ముందుకు వెళ్లే అవకాశం లేకపోతోంది. భక్తుల నుంచి స్పందన లభిస్తుండటంతో రెండవదశలో తిరుపతి,తిరుమల డిపోలకు మరో 10బస్సులు రానున్నాయి. అయితే ఈ బస్సులకు ఛార్జింగ్ పాయింట్లు ప్రస్తుతం అలిపిరి డిపోలోనే సౌకర్యంఉంది. తిరుమలకొండపై విద్యుత్ బస్సుల కోసం ప్రత్యేకంగా బస్‌స్టేషన్ సిద్ధం చేసేందుకు టిటిడి యాజమాన్యం కూడా తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం గత ఏడాది ఏప్రిల్‌లో కేటాయించింది. ఈ స్థలంలో సువిశాల బస్‌స్టేషన్‌తో బాటు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు కావలసి ఉంది. ఇప్పటివరకు ఆ దిశగా ఆర్టీసి యాజమాన్యం అభివృద్ధి పనులకు అడుగులు వేయలేదు. గతనెలలో ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు తిరుమల పర్యటనకు విచ్చేశారు. విద్యుత్ బస్సుల ప్రయాణం, అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలకు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు మౌళిక వసతులు కల్పించడం ముఖ్యమని ఆర్టీసి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. తిరుమల తిరుపతి మధ్య విద్యుత్ బస్సులు మరిన్ని వచ్చేస్తున్నా బస్‌స్టేషన్ ఎప్పటికనే వాదనలు ఆర్టీసిలో వినిపిస్తున్నాయి. త్వరలోనే టిటిడి కూడా తిరుమలలో భక్తుల సౌలభ్యం కోసం కొండపై ఉచితంగా నడుపుతున్న ఉచిత బస్సులు(ధర్మరథాలు)కూడా విద్యుత్‌తో నడిచే బస్సులు తీసుకువచ్చే దిశగా అడుగులేస్తోంది. ఇందుకు దాత కూడా ముందుకు వచ్చి, ధర్మరథాలు 10బస్సులు ఎలక్ట్రిక్‌తో నడిచేవి విరాళంగాఅందించేందుకు ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో తిరుమలలో పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలు మాత్రమే తిరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

### అమ్మాభగవాన్ దర్శనం కోసం

## బారులు తీరిన భక్తులు

### ఏకం ఆలయంలో అమ్మాభగవాన్ దర్శనం



**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సుమారు 40 కిలో మీటర్ల దూరంలో తమిళనాడు సరిహద్దుల్లో నిర్మించిన పాలరాతి ప్యాలెస్ ఏకం మంగళవారం దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో బారులు తీరారు. వారం రోజులుగా ఉత్తర భారత దేశంలోని న్యూఢిల్లీ,కాశి నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. రోజుకు సుమారు 500 బస్సుల్లో అమ్మాభగవాన్ భక్తులు వచ్చారు. మంగళవారం తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు, విఐపిలు తండోపతండాలుగా కదలి వచ్చారు.

**శ్రీకాళహస్తిలో కిటకిట . . .**

అమ్మాభగవాన్ దర్శనం కోసం వస్తున్న భక్తులు మొదటి రోజు రాత్రే శ్రీకాళహస్తికి చేరుకుంటున్నారు. ఇక్కడ నుంచి కొందరు భక్తులు తాము వచ్చిన బస్సుల్లోనే ఏకం ఆలయానికి చేరుకుంటున్నారు. రైళ్ళు, బస్సుల్లో వచ్చిన భక్తులు శ్రీకాళహస్తి నుంచి ఆటోల్లో వెళుతున్నారు. వారం రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులతో కిట కిట లాడుతుంది.

అంతేకాక వ్యాపారాలు జోరందుకున్నాయి. ఉదయం సూర్యోదయానికి ముందే శ్రీకాళహస్తిలో భక్తుల కోలా హలం చోటు చేసుకుంది. దాంతో ఆటోల డ్రైవర్లకు భలే మంచి బేరం అన్నట్లు మారింది ఒక్కొక్క ఆటోలో పది మంది చొప్పున వెయ్యి రూపాయలు డ్రాపింగ్‌కు తీసుకుంటున్నారు. అయితే రోడ్లు బాగా లేనందువల్ల ప్రయాణం దుర్లభంగా మారింది. ఇక ఆర్‌టిసి శ్రీకాళహస్తి, సత్యవేడు డిపోల నిర్వాహకులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు.

## మహర్షుల అడుగుజాడల్లో నడవాలి

### మెట్లోత్సవంలో సుగుణేంద్రతీర్థస్వామి



**తిరుమల, జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** మహర్షులు సూచించిన మార్గంలో భజనమండళ్ళ సభ్యులు నడిచి శ్రీవారి వైభవాన్ని, ధర్మప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని ఉడిపి పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి ఉద్ఘాటించారు. బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటివారు తిరుమల కొండను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆదేవదేవుని కృపకు పాత్రులు కావాలనే తలంపుతో టిటిడి మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం మంగళవారం వేకువజామున అలిపిరి పాదాలమండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తిరుమలకు చేరుకున్నారు.

మెట్లపూజ చేస్తూ భజనమండళ్ళ కళాకారులు తిరుమలకు రావడంతో గోవింద నామంతో తిరుమల మారుమోగింది. డిపిపి ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య,ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి 3,500మంది కళాకారులు తిరుమల గిరులను అధిరోహించారు.

## కుప్పం మున్సిపల్ సమావేశంలో రచ్చ..రచ్చ




### చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సమక్షంలోనే రిజిస్టర్ చించేసిన కౌన్సిలర్ మునిరాజు

### వైఎస్సార్సీ కౌన్సిలర్లే ప్రతిపక్ష సభ్యుల పాత్ర.. షోకాజ్ నోటీసులు!

**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త :** కుప్పం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం రచ్చరచ్చగా సాగింది. అయితే ఇక్కడ రచ్చ జరిగింది అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల మధ్య కాదు. ఏకంగా అధికార పార్టీ కౌన్సిలర్లే ప్రతిపక్ష పాత్ర పోషించారు. ఓ కౌన్సిలర్ ఏకంగా సమావేశపు హాజరు రిజిస్టర్‌ను సాక్షాత్తూ చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్ సమక్షంలోనే చించేసి గందరగోళం సృష్టించారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం కుప్పం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశానికి చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి, బిల్లుల చెల్లింపులకు సంబంధించి అజెండా రూపొందించారు. కాగా గత అనుభవాల దృష్ట్యా పాత్రికేయులను సమావేశంలోకి అనుమతించలేదు. ఇదిలా ఉండగా సమావేశం ఆరంభంలోనే కొంతమంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పనులు జరగడం లేదని సమావేశంలో ప్రస్తావించిన సమస్యలకు పరిష్కారం లభించడం లేదని కమీషనర్ రవిరెడ్డిని ప్రశ్నించారని సమాచారం. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కేటాయించిన 66 కోట్లతో పలు వార్డుల్లో పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం వైఎస్సార్సీ సభ్యులు మున్సిపాలిటీకి వచ్చే జనరల్ ఫండ్ (సాధారణ పన్నుల రుసుం) వ్యవహారంగా కమీషనర్ రవిరెడ్డితో వాగ్వివాదంకు దిగారని సమాచారం.

ఏడాది కాలం పూర్తయినా తమ వార్డుల్లో పనులు జరగడం లేదని అధికార వైఎస్సార్సీ సభ్యులే సమావేశంలో పేర్కొన్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూడా దీనిపై స్పందించాలని కొంతమంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు సమావేశంలో వారిని కోరినట్లు సమాచారం. అయితే తమ వార్డుల్లో తమకు అభివృద్ధి పనులు జరగాలని వారు పేర్కొన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో వైఎస్సార్సీకి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ మునిరాజు సమావేశపు హాజరు రిజిస్టర్‌ను చించి కిందపడేసినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఇలా ప్రవర్తించడం సబబు కాదని పేర్కొన్నారు. దీంతో మున్సిపల్ సమావేశం గందరగోళంగా మారింది. ఇదిలా ఉండగా సమావేశంలో రిజిస్టరు చించేసిన కౌన్సిలర్ మునిరాజుకు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

కాగా రెండు రోజుల క్రితమై అధికార పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారని సమాచారం. ఏది ఏమైనా కుప్పం మున్సిపల్ సమావేశంలో మరోసారి అధికారపార్టీలోని వర్గవిబేధాలు బహిర్గతం కావడం గమనార్హం. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మునిస్వామి, హాఫీజ్ పాల్గొన్నారు.

వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు

# ఆరాటమే కానీ పోరాటమేది?


చేయబోయే పనిని గురించి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతనుపట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలని పాలకులుసహా అందరూ అందరికి తెలిసిందే. ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగాతెలుసు. కానీ ఈ రక్కసినిపూర్తిగా పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా ఈపిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఇది తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంతోసహా ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈ యేడాది జనవరి నుంచి తెలుగురాష్ట్రాలలో క్వింటాళ్ల కొద్దీగంజాయి పట్టుబడింది. వందలాది ఎకరాల్లో సాగుచేస్తున్న విషయం కూడా వెలుగులోకి వచ్చింది. మరొకపక్క నగరాల శివార్లలో మత్తుపదార్థాల తయారీకి కర్మాగారాలు ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తు తయారీ వ్యాపారం ఇప్పటికిప్పుడు ఆరంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం ఎనిమిది వందల టన్నులకు మించిపోయిందని, మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక (వరల్డ్ డ్రగ్ రిపోర్టు) వెల్లడించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కాకేంద్రాలు, మరికొన్ని వ్యాయామ శాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన దుష్టసంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. మరొకపక్క దేశ వ్యాప్తంగా అధికారులను ఎంతో మందిని అరెస్టు చేశారు. మరెందరినో జైళ్లకుపంపారు. అయినా ఇది ఏమాత్రం ఆగడం లేదు. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ వంటి మాదకద్రవ్యాలు అంచనాకు అందని విధంగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. గతంలో హైదరాబాద్‌లో కూడా పెద్దఎత్తున ఈ రాకెట్ బయటపడింది. ఎవరెవరు వినియోగిస్తున్నారు? మరెవరు సరఫరా చేస్తున్నారు? తదితర విషయాలు కూడా పోలీసులకు అందింది. ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని అప్పటి పాలకులు పెద్దపెద్ద ప్రకటనలే చేశారు. అప్పట్లో చాలామంది రాజకీయనాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగు చూడలేదనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు నైజీరియన్లు పట్టుబడుతున్నారు. కేసులను నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి అదేవ్యాపారంలో మునిగి తేలుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా ఆ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ మళ్లీపట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. పట్టుబడిన కేసుల్లో పదిశాతం మంది కూడా శిక్షలు పడకపోవడం ఈ వ్యాపారానికి ఊతమిస్తున్నాయి. ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న లోపాలకారణంగానే శిక్షలనుంచి తప్పించుకుంటున్నారనే ఆరోపణలుఉన్నాయి. ఫలితంగా ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారు. గత నెలలో హైదరాబాద్ పోలీసులకు చాక్లెట్లలో మత్తుమందు కలిపి అమ్ముతున్న ముఠా పట్టుబడింది. ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడానికి రకరకాల కారణాలున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లో పకడ్బందీగా చర్యలుచేపట్టి నిరోధించినా పొరుగురాష్ట్రాల నుంచి ఆ మాటకొస్తే ఇతర దేశాల నుంచి తరలివచ్చే అవకాశాలున్నాయి. రకరకాల మార్గాల్లో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో రూపాలతో నిర్దిష్టప్రదేశాలకు చేరవేస్తున్నారు. వినియోగదారులకు అందిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. సిగరెట్లలో కూడా ఏకంగా మత్తు పదార్థాలు నింపి అమ్మే కార్యక్రమం నిరాటంకంగానే జరుగుతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో రేవ్‌పార్టీలో పట్టుబడిన యువతీయువకుల్లో కొందరు ఈ మత్తులో జోగుతున్నట్లు వెలుగుచూసింది. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గంజాయిసాగు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని ప్రయోగశాలల్లో నిషేధ మాదకద్రవ్యాల తయారీ గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు చెప్తున్నారు. ముఖ్యంగా అంతర్‌రాష్ట్ర ముఠాలు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడులతో మత్తుపదార్థాలను సరిహద్దులు దాటిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందనే విషయం పోలీసులనిఘాలో వెలుగుచూసింది. ఈవ్యాపారాన్ని, వాడకాన్ని ఏ రూపంలో ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. పాలకులు ఆ కోణంలో అడుగులు వేస్తున్నా మాటల్లో ఉన్న ఆరాటం మత్తుపై పోరాటంలో కన్పించడం లేదు.

భాష ఎలక్ట్రిక్ బల్బ్‌లోని ఫిలమెంట్‌లాగా ప్రజ్వలిస్తుంది. కానీ మౌనం తీగలో ప్రవహించే విద్యుత్ ప్రవాహం వంటిది.



రమణమహర్షి

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైంది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### మనుషులలో మార్పు రావాలి

మనసును నిర్మలంగా ఉంచుకోవడం, వీలయినంత వరకూ ఇతరులలో మంచిని చూడటం, శక్తి మేరకు ఇతరులకు సహాయం చేయడం, ఎదుటివారిని నొప్పించకుండా నడుచుకోవడం మంచి వ్యక్తుల ముఖ్య లక్షణాలు. కాని, నేడు సమాజంలో మనుషుల మధ్యఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అనుబంధాలు మచ్చుకైనా కనపడటంలేదు. బతకడానికి తిండి, బట్టఎంత అవసరమో మనసు సంతోషంగాఉండాలంటే పరస్పర పలకరింపులు అంత అవసరం. ఇరుగుపొరుగుల రాకపోకలు, స్నేహితుల మధ్య బంధాలుకల్మషరహితంగా అంతులేని ఆనందాన్ని కలిగిస్తాయి. మనుషుల మధ్యమాటలు ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని కలిగిస్తాయి. ప్రస్తుతం ఎవరిపనుల్లో వాళ్లు బిజీఅయిపోయి ఇంటా, బయటా పలకరింపులు కరవయ్యాయి. ఎదురుపడితే ఎవరు ముందు మాట్లాడాలి? అనే అహంకారం సమాజానికి మంచిది కాదు. జీవితం శిధిలాయాల్లో గబ్బిలంలా కాకుండా ఉదయించే సూర్యుడిలా బయటపడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మౌలిక వసతులు కల్పించాలి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన జరగాలి. నేటికీ చాలా వరకు గ్రామాలకు సరైనరోడ్ల మార్గం లేక, మట్టిరోడ్లు దర్శనం ఇస్తున్నాయి. కొన్నిగ్రామాలకు బి.టి రోడ్లు ఉన్నప్పటికీ, కొన్ని బిటి రోడ్లు వర్షాకాలంలో పడిన వర్షాలకు ధ్వంసం కావడం జరిగినది. అలాంటి బిటి రోడ్లను మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉంది. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను కూడా బాగు చేయాలి. దేశానికి వెన్నుముక అయిన గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాల్సిన అవశ్యకతఉంది. అందుకు తగ్గట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సంక్షేమ బడ్జెట్ రావాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి 2023-34 వార్షిక బడ్జెట్ రూపకల్పనలో ఎస్సీ, ఎస్టీ బిసి మహిళ వికలాంగులు కూలీలు నిరుద్యోగులు పేదరిక నిర్మూలన వంటి అంశాలపై ఎక్కువ దృష్టిసాధించి బడ్జెట్ రూపకల్పన ఉండాలి. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన పురాతనమైన సంక్షేమ పథకాలను కొన్నింటిని రద్దు చేసి వాటి స్థానంలో నూతన సంక్షేమపథకాలను ప్రవేశపెట్టాలి. ఉపాధికల్పన, గృహ నిర్మాణం, వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### మితిమీరుతున్న పోలీసుల జులుం!

రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల దురుసు ప్రవర్తన మితిమీరిపోవడం సామాన్యులు తట్టుకోలేక ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న దుర్ఘటనలు పత్రికల్లోవస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లోబాధ్యులైన పోలీసులపై గట్టి చర్యలు తీసుకోకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపించి చేతులు దులుపుకోవడం పరిపాటి అయింది. చాలాసందర్భాల్లో అధికార పార్టీ నేతల ఒత్తిడి కూడా కారణంగా చెబుతున్నారు. పోలీసులు ప్రజల మానవ, ప్రజాస్వామ్యహక్కులను గౌరవించాలి, కాపాడాలి. రానున్న కాలంలో వచ్చేప్రభుత్వం తిరిగివిచారణ జరిపిస్తే పోలీసులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గక చట్టపరంగా విధులు నిర్వహించాలి. సామాన్యులుపోలీసుస్టేషన్‌కు రావాలంటేనేభయపడేదుస్థితి పోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పొత్తుల విషయంలో రోజుకో మాట!

రాష్ట్రరాజకీయాల ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేస్తానంటున్న జనసేనాని పొత్తులవిషయంలో రోజుకొక విధంగా మాట మారుస్తున్నారు. వైసిపిను ఓడించడం కోసం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూస్తానంటున్న ఆయన మొదటి నుండి బిజెపితో పొత్తు ఉంటుందన్నారు. తర్వాత రెండు పర్యాయాలు ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట టిడిపితో దోస్తీ అన్నారు. మోడీ విశాఖ పర్యటన తర్వాత బిజెపితోనే ఉంటామంటున్నారు. తాజాగా ఎవ్వరితో పొత్తుఅనేవిషయంలో ఇంకా తేల్చుకోలేదని, ఎన్నికల షెడ్యూల్ తర్వాతేపొత్తు విషయంలో ఆలోచిస్తామన్నారు. నీరు, నిప్పులా ఉన్న బిజెపి, టిడిపిల దగ్గర చేసే ప్రయత్నాలు మరొకవంక చేస్తున్నారు. పూటకొక విధానం, రోజుకొక ప్రకటనలతో ప్రజలనే కాక సొంత పార్టీకేడర్‌ను కూడా గందరగోళంలోకి ఆయన నెట్టేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నేతలకు మాట మీద నియంత్రణ, నిలకడ ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్య పరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి.

-ఎస్.రామారావు, నెల్లూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉత్తరాంధ్రపై వివక్ష ఇంకెన్నాళ్లు?

*రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయి స్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభి వృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి.*



కొణతాల రామకృష్ణ

పోరాటాల పోరుగడ్డగా ఉత్తరాంధ్రకు పేరుంది. నక్సలైట్ ఉద్యమం కూడా ఈ ప్రాంతం నుండే ప్రారంభమైంది. కానీ ఆపోరాటాలకు ఫలితంగా ఇంతవరకూ సంపూర్ణ న్యాయమైతే జరగలేదు. వి.వి.గిరి, ఆచార్య ఎన్జీ రంగా, గౌతు లచ్చన్న, పివిజి రాజు, తెన్నేటి విశ్వనాథం, ఎన్టీరామారావు లాంటి ఉద్దండులను చట్టసభలకు పంపిన చరిత్ర ఉత్తరాంధ్రది. కానీ కనీసం ఇక్కడి ఉద్దానంలో కిడ్నీసమస్యల్ని పరిష్కరించుకోలేని నిస్సహాయత కూడా ఈ నేలదే. ఉత్తరాంధ్రలో ఏ పార్టీగెలిస్తే, రాష్ట్రంలోఅదే పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం రాజకీయాల్లో ఉంది. కానీ దశాబ్దాలుగా ఇక్కడ గెలిచి అధికారం దక్కించుకున్న పార్టీలన్నీ ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నాయి. ఉత్తరాంధ్ర సముద్ర తీరం, ప్రకృతి వరం, సహజవనరులకు ఆలవాలం! ఇక్కడ వెలసిన కార్పొరేట్ కంపెనీలు వాటికి భూములు దోచిపెట్టిన నాయకులు దర్జాగా జీవిస్తుంటారు. కానీ ఈ మట్టిలో పుట్టిన సగటు ఉత్తరాంధ్ర బిడ్డ జీవితంలో ఏమార్పు ఉండదు. ఇక్కడ పేరుకు అతిపెద్ద సముద్రతీరం ఉంటుంది. కానీ, సముద్రంలో పొట్టపోసుకునే మత్స్యకారుల జీవితాల్లో వెలుగుండదు. ఇక్కడ సారవంతమైన భూమి ఉంటుంది. ఈ భూమికి సాగునీరు అందించగల 16 జీవనదులు పారుతుంటాయి. కానీ 16లక్షల ఎకరాలకు యేటా రెండు పంటలుపండే సాగునీటి సౌకర్యమే ఉండదు. ఉత్తరాంధ్రలో ఉన్నవేల కోట్ల రూపాయలవిలువైన ఆస్తులను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి మొత్తంరాష్ట్రాన్నే పోషించగలరు. కానీ ఈ ప్రాంతప్రజలు మాత్రం చదువుకోసం, ఉపాధి కోసం వలస బాటపడుతుంటారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధిలేమికి, అన్యాయానికి ప్రధాన కారణం ఈ ప్రాంతం నుండి స్థానికేతరులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం. వారు ప్రతీఅంశంలో పెత్తనం చేయడం. ఉత్తరాంధ్ర ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ పొలికేకల మధ్య తన ఆత్మఘోష వినిపించడంలోనూ వెనుకబడిపోయింది. ఎన్నోఏళ్లుగా నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో జరుగుతున్న అన్యాయం, ఉత్తరాంధ్ర బిడ్డలకే అర్థమయ్యే బాధ. మన ప్రాంతం పట్ల సాగుతున్న పక్షపాత పాలన, వనరుల విధ్వంసం, అభివృద్ధిరాహిత్యాన్ని అడ్డుకోవడానికి కనీసం ఒక్క అడుగు ముందుకెయ్యాల్సిన బాధ్యత ఉత్తరాంధ్ర బిడ్డలుగా అందరిపైనాఉంది. ముఖ్యంగా యువతరంపై ఈ బాధ్యత ఉంది. బహుదా, మహేంద్ర తనయ, వంశధార, నాగావళి, పెద్దగెడ్డ, కందివలసగెడ్డ, చంపాతి, జంఝావతి, సీలేరు, శబరి, గోస్తని, నర్వగెడ్డ, శారత, వరాహ, తాండవ వంటి జీవనదులు ప్రవహించే అరుదైన ప్రాంతం ఉత్తరాంధ్ర. కానీ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం కేవలం 46.3శాతం గ్రామీణులకే తాగునీటి సౌకర్యం ఉంది. ఇది జాతీయ సగటు 68.8 శాతానికి చాలా దూరంలో ఉండటం ఈ ప్రాంతపు దౌర్భాగ్యం. సముద్ర తీరాన్ని కాలుష్యకారక పరిశ్రమలతో కలుషితం చేస్తున్నారు. కలుషిత నీరు తాగలేక, తమసొంత గ్రామాల నుంచి తరలించాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద నది అయిన వంశధారపైరెండో దశ నిర్మాణం ఇంతవరకూ పూర్తి చేయలేదు. ఇక సాగునీటి విషయంలో ఎవరిఊహకు అందనంతగా ఈ ప్రాంతం వెనుకబడిఉంది. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం కావాలంటే 207 టిఎంసిల సాగునీరు అవసరమవుతుంది. ఈ నీటికిఅక్కడి నదుల కింద ప్రాజెక్టుల్ని ప్రణాళిక ప్రకారం పూర్తిచేస్తే కల సాకారమవ్వడం అసాధ్యమేంకాదు. కానీ పెండింగ్ ప్రాజెక్టులవల్ల ఉత్తరాంధ్రకు 100 టిఎంసిల నీళ్లే అందుతున్నాయి. దీంతో 30లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండే అవకాశం ఉన్నా ఉపయోగించుకోలేకపోతున్నాం. ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు, 1200గ్రామాలకు తాగునీరు కల్పించే ఉత్తరాంధ్ర సుజల ప్రాజెక్టు పనులు నత్త నడకన నడుస్తున్నాయి. ఉత్తరాంధ్ర రిజర్వు ఫారెస్టులో బాక్సైట్, లాట్రైట్ తవ్వవకొని తీసుకెళ్లడం చేతనవుతుంది. కానీ ఉత్తరాంధ్ర ప్రజల కడుపు నింపడం మాత్రం ప్రభుత్వాలకు చేతకావడం లేదు. ఇక్కడి నుంచి వచ్చే ఆదాయాన్ని తరలించుకుపోవడానికి రకరకాల



మాస్టర్ ప్లాన్స్ వేయడం ప్రభుత్వాలు తెలుసు కానీ, దానిలో న్యాయంగా రావాల్సిన నిధులను తిరిగి ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయడానికి మాత్రం చెయ్యిరాదు. శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరం ఉంది. అపారమైన మత్స్య సంపద ఉత్పత్తి అయ్యే భావనపాడు దగ్గర ఫిషింగ్‌హార్బర్ నిర్మించమని మత్స్యకారులు వేడుకుంటున్నారు. వారి గోడు పట్టించుకోకుండా ప్రభుత్వాలు మత్స్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో మత్స్యకారులు విధిలేక గుజరాత్ వలసపోతున్నారు. రోడ్లు, రవాణా కమ్యూనికేషన్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పెద్ద పరిశ్రమలేమీ ఉత్తరాంధ్రకు రావడం లేదు. ఇక్కడున్న కొన్నిపరిశ్రమలు కూడా చిన్నవి కావడంతో ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయి. రాష్ట్ర విభజన ద్వారా హక్కుగా రావాల్సిన ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అందలేదు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకలవాంఛ విశాఖ డివిజన్‌తో కూడిన రైల్వేజోన్ ఏర్పాటుతోపాటు, విశాఖ రైల్వే స్టేషన్‌కు అనుబంధంగా ఎన్ఎడి జంక్షన్ బిహెచ్‌పివి మధ్యశాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మాణం చేసి ఉత్తరాంధ్ర ప్రజల చిరకల వాంఛను తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. పదేళ్లయినా విద్యాసంస్థలు నిర్మాణం పూర్తికాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, వారు చేయాల్సిన పనులపై నిలదీయడంలో ఈ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఘోరంగా విఫలమయ్యారు. విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు' అని ప్రాణత్యాగాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి., విశాఖస్టీల్ ప్లాంట్‌నుప్రభుత్వరంగంలోనే నడపడంతోపాటు క్యాపిటివ్‌మైన్స్ కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. డిసిఐ, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని ఉపసంహరించే విధంగా చర్యలు చేపట్టాలి. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలి. ఆదివాసుల అభివృద్ధికోసం 2012లో వంద మంది ఎమ్మెల్యేలతో కూడిన సమావేశం తీర్మానించిన అరకులోయ డిక్లరేషన్ అమలు చేయాలి. ఆదివాసుల భూముల్ని తిరిగి వారికి అప్పగించి, వారి అస్తిత్వాన్ని కాపాడాలి. ప్రస్తుతం ఏజెన్సీప్రాంతాల్లో మైనింగ్ విచ్చలవిడిగా జరుగుతుంది. కోట్లరూపాయల ప్రజాధనాన్ని మైనింగ్ మాఫియా దోచుకుంటుంది. లాట్రైట్ పేరిట బాక్సైట్ తవ్వకాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి, గిరిజనుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యక్రమాలు ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. ఉత్తరాంధ్ర మరో భోపాల్‌గా మారకుండా రక్షించాలి. విద్యావైద్యసదుపాయాల విషయాల్లోనూ ఉత్తరాంధ్ర ఎంతగానో వెనుకబడిఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర అక్షరాస్యత 67.5శాతం. ఇది జాతీయ సగటు 74.04శాతంకంటే తక్కువ. ప్రాథమి, ఉన్నత విద్యస్థాయిలో 42 శాతం మంది ఈ ప్రాంతంలో డ్రాపౌట్ అవుతున్నారు. చదువుకోవాలంటే కూడా ఇక్కడివారు వలసపోవాల్సిన పరిస్థితులు ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఈ ప్రాంతంలోనే ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 90శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లోనే ఇలాంటి పరిస్థితి ఉందంటే ఇక ఇక్కడ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యాబోధన ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం ఉత్తరాంధ్రలో 8.9 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారు. ఇది కూడా జాతీయ సగటు 6.1శాతం కంటే చాలా ఎక్కువ. ఉత్తరాంధ్రలో 29.3శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్నారు. ఇది జాతీయసగటు 25.7 శాతంతో పోలిస్తే అధికమే. ఉత్తరాంధ్ర అభివృద్ధిచెందాలంటే కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ వెంటనే ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం భిక్షవేసినట్టు సంవత్సరానికి 50 కోట్లు చొప్పున కేటాయించింది. ఈ నిధులుకూడా వారుమంజూరు చేయడంలేదు. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యం. రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయిస్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి. ఈ సంవత్సరం జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతం అభివృద్ధి ఎంత ఖర్చు చేశారు, ఎంత కేటాయించారు తదితర అంశాలపై ఒక శ్వేతపత్రాన్ని ప్రభుత్వం విడుదల చేసి దీనిపైన సమగ్రమైన చర్చ అసెంబ్లీలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. పార్టీలకు అతీతంగా సమిష్టి కృషి చేస్తేనే ఈ లక్ష్యసాధనకు ఒకదారి ఏర్పడి ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది. ●

(రచయిత: మాజీ పార్లమెంట్‌సభ్యులు)

# భాషా పండితులతో వెట్టిచాకిరి!

యాడవరం చంద్రకాంత్ గౌడ్

ద్వితీయ శ్రేణి భాషా పండితులుగా నియామకమైనటువంటి వారు ఎలాంటి పదోన్నతులు పొందకుండా అలానే విరమణ చేస్తున్నారు. అదే ఎస్జిటి ఉద్యోగం పొందిన వారు అతి తొందరలోనే స్కూల్ అసిస్టెంట్‌గా, ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్లు పొంది పదవీ విరమణ చేస్తున్నారు. ఈ విధంగా సమానమైన కేడర్‌కు రెండు రకాల రూల్స్ ఉండడం భాషా పండితులకు శాపమైంది. ఇది పండితులు అవమానకరంగా భావించి, పండితులకు వెంటనే స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరణ చేయాలని దశలవారీగా ఉద్యమాలు చేసింది. డిగ్రీ స్థాయిలో తెలుగును ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఒక ఏడాది పండిత శిక్షణను భాషలలో చేసిన వారిని విస్మరించి కేవలం పదోన్నతుల కోసం పిజీ తెలుగుచేసిన యస్‌జిటి వారిని స్కూల్ అసిస్టెంట్లుగా నియమించడంచాలా బాధాకరం. మాతృభాష బోధకులుగా భాషా పండితులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పుడు తీరుతాయో, సరైన గౌరవం కోసం పండితుల లోకం వేయికళ్లతో ఎదురుచూస్తోంది. సెకండరీ గ్రేడ్ హోదాతో స్కూల్ అసిస్టెంట్‌స్థాయి బోధన చేస్తున్న పండితులకు కేవలం నెలకు 150 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది వారిని అవమానించడమే. విద్యాహక్కుచట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో భాషలు, ఆప్షనల్ సబ్జెక్టులకు తప్పనిసరిగా స్కూల్ అసిస్టెంట్‌లే ఉండాలి. ప్రాథమిక స్థాయిలో ఎస్‌జిటి కేడర్ ఉండాలని చెప్పింది. అందుకు విరుద్ధంగా కేవలం భాషల విషయంలో గ్రేడు టు భాషా పండితులతో పైస్థాయి తరగతులకు బోధన చేయిస్తూ సెకండరీ గ్రేడ్‌స్థాయి హోదాను, జీతాన్ని ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరుసగా 2017, 2019, 2021లో భాషాపండితుల పట్ల సవతి ప్రేమతో పండిత పోస్టులను ఉన్నతీకరిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటనలు చేయించి ఓట్లు దండుకొని తీరా సమస్యలను మళ్లీ మొదటికి తీసుకురావడం సర్వసాధారణమైంది. భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా అర్హత లేదు. సెకండరీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ఆప్షనల్ సబ్జెక్టులుగా ప్రమోషన్‌పొందే అవకాశం ఉంది. ఇది చాలదన్నట్టు పిజిలో భాషలు చేసి స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతులు తీసుకుంటూ గ్రేట్ టు భాషా పండితులకు అవరోధంగా నిలిచారు. ఇది భాషాపండితుల ఎదుగుదలకు ప్రధానమైన అడ్డంకిగా మారింది. భాషాపండితుల మేరకు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2021లో భాషలు భాషేతర్లకు ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ జీవో 2,3 విడుదల చేసింది. దీనిప్రకారం భాషలు చదివినవారు ఇతర సబ్జెక్టుల్లోకి ఇతరులు భాషల సబ్జెక్టుల్లోకి రాకూడదనేది ప్రధానమైన అంశం. దీనిని సెకండరీ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం భాషా పండితుల పదోన్నతులు ఆగిపోవడం జరిగింది. వారి ఆశలు అడియాశలైనవి. ఎన్నో పోరాటాల ద్వారా, మంత్రులను అధికారులను కలిసి భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలనే లక్ష్యంతో విన్నపాలను విన్నవించుకున్న పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నిర్వహించిన ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి లక్షల జనం ముందు మాతృభాషను బోధించే భాషా పండితులను పక్షం రోజుల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఇది భాషాపండితులకు ఎనలేని సంతోషాన్నికలుగచేసింది. దేవుడువరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయకపోవడం ఫలితంగా భాషా పండితుల ఆశలు అడియాశలైనవి. ఎన్నికల ముందు హడావుడి చేస్తూ ఏదో ఒకజీవో తీసుకురావడం, అది ఆచరణ సాధ్యం కాకపోవడం, కోర్టులకువెళ్లడం పండితులను తీవ్రమైన నైరాశ్యంలోకి నెట్టివేసింది. ఇకనైనా ఉద్యోగసంఘాలు భాషా పండితులను స్కూల్‌అసిస్టెంట్లుగా గుర్తించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడిచేసి ముఖ్యమంత్రి హామీనెరవేరేలా కృషిచేయాలి. త్వరలో రాబోయే బదలీలు ప్రమోషన్ల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు కల్పించాలనీ, లేనిపక్షంలో పదవ తరగతికి బోధన ఆపివేస్తామని పండితులు నిశ్చయించుకున్నారు. కాబట్టి అధికారులు చిత్తశుద్ధితో భాష పండితుల సమస్యను తీర్చాలి. ●

# స్మగ్లింగ్ నిరోధంలో తీర రక్షణ దళం పాత్ర



రామకిష్టయ్య సంగన భట్ల

భారత తీర రక్షణదళం1977 ఫిబ్రవరి 1వ తేదీ ఉనికిలోకి వచ్చింది. భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1960లో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖవారికి తీరగస్తీకి నౌకాదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలియం సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానికదళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపనకోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్రసేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళంభాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం స్మగ్లింగ్ నిరోధక, చట్టంఅమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందినసిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్రనాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలోని సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరు లో భారత మంత్రివర్గంఖుస్రో ఫరాముర్జ్‌రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీకమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను




పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసుదళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్టఅమలు, రక్షణ సేవ, అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జులై 1975న రక్షణ మంత్రిత్వశాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫారసును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికిచెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్‌ఆఫ్‌ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరులసంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ప్రపంచంలోని ఇతర కోస్ట్ గార్డ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికిఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబైదాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టరేట్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరంగురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టఅమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ●

# విమానంలో సిబ్బందిని కొట్టి వీరంగం సృష్టించిన మహిళ!



**ముంబయి, జనవరి 31:** విమానంలో ప్రయాణికుల అసభ్య చేష్టలు ఇటీవల తరచూ వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా విస్తారా విమానంలో ఇటలీకి చెందిన ఓ 45 ఏళ్ల మహిళ వీరంగం సృష్టించింది. సిబ్బందిపై దాడి చేయడమేగాక విమానంలో అర్ధనగ్నంగా తిరుగుతూ తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించింది. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. అబుదబీ నుంచి ముంబయి వచ్చిన విస్తారా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎకానమీ క్లాస్ టికెట్ తీసుకున్న ఆ మహిళ తాను బిజినెస్‌క్లాసులోనే కూర్చుంటానని పట్టుబట్టింది. అందుకు సిబ్బంది అంగీకరించకపోవడంతో వారితో వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడింది. అంతటితో ఆగకుండా విమానంలో అర్ధనగ్నంగా అటు ఇటూ తిరిగింది. ఎన్నిసార్లు హెచ్చరించినా ఆమె వినిపించుకోకపోవడంతో కెప్టెన్ వార్నింగ్ కార్డ్ జారీ చేశాడు. అనంతరం సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకుని ముంబయి ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత ఆమెను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ముంబయి పోలీసులు ఆ ప్రయాణికురాలిని అరెస్టు చేశారు. ప్రయాణికురాలి అసభ్య, హింసాత్మక ప్రవర్తన కారణంగా ఆమెను అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఘటన గురించి ఎయిర్‌పోర్టులో భద్రతా సిబ్బందికి సమాచారమిచ్చాం. వారు తగిన చర్యలు తీసుకున్నారు అని విస్తారా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల విమాన ప్రయాణికుల వికృత చేష్టల ఘటనలు తరచూ వార్తల్లో వినిపిస్తున్నాయి. ఆ మధ్య ఎయిరిండియా విమానాల్లో మూత్ర విసర్జన ఘటనలు చేసుకోగా, ఇటీవల గగనతలంలో కొందరు ప్రయాణికులు విమానం ఎమర్జెన్సీ తలుపులు తెరిచేందుకు ప్రయత్నించడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు ఉపక్రమించింది. మూత్ర విసర్జన ఘటనల్లో ఎయిరిండియాకు జరిమానా విధించింది.

# బడ్జెట్ సమావేశాలకు ముందే
## ప్రపంచం నుంచి సానుకూల సందేశాలు!



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ముందు ప్రధాని నరేంద్రమోడీ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశాలు ప్రారంభానికి ముందే విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు అందాయని ప్రధాని అన్నారు. 'ఈ రోజు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచే ఆర్థిక ప్రపంచంలోని విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు వెలువడ్డాయి. కొత్త ఉత్సాహానికి నాంది పలికాయి. ఆర్థిక అనిశ్చితుల వేళ ప్రపంచం మొత్తం భారత్ బడ్జెట్ వైపు చూస్తోంది. మంగళవారం మొదటిసారి రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ తొలి ప్రసంగం రాజ్యాంగానికి ప్రత్యేకించి మహిళలకు గర్వకారణం. సభ సజావుగా జరిగేందుకు సభ్యులంతా సహకరించాలి. విపక్షాలు తమ అభిప్రాయాల్ని సభలో వ్యక్తపరచాలి. అందరి ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని భావిస్తున్నా. ఇండియా ఫస్ట్, సిటిజన్ ఫస్ట్‌ల ముందుకు తీసుకువెళతాం అని పార్లమెంట్‌కు చేరుకున్న అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు.

గత యేడాది జులై 25న రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ద్రౌపదీ ముర్ము లోక్‌సభ, రాజ్యసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించడం ఇదే తొలిసారి.

# మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు ఇంకా సిద్ధం కాలేదు: రెడ్‌క్రాస్ ఆందోళన

జెనీవా, జనవరి 31: తదుపరి మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధంగా లేవని రెడ్‌క్రాస్ ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో ఏకకాలంలో ఆరోగ్య సంక్షోభం, వాతావరణ విపత్తులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. కరోనా వల్ల తీవ్ర పరిణామాల్ని ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ..అన్ని దేశాలూ బలమైన సంసిద్ధ వ్యవస్థల్ని ఏర్పాటు చేసుకోవడంలో అశ్రద్ధ చూపాయని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్‌క్రాస్ (ఐఎఫ్‌ఆర్‌సి) సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. కొవిడ్..19ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) ప్రజా ఆరోగ్య అత్యవసరస్థితిగా ప్రకటించి మూడేళ్లయిన సందర్భంగా భవిష్యత్‌లో సంభవించే అలాంటి విషాదాలను తగ్గించడానికి రెండు నివేదికనలను రెడ్‌క్రాస్ సిఫారసు చేసింది. 'తదుపరి ఆరోగ్య సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొనేలా ఇప్పుడే సిద్ధమయ్యేందుకు కరోనా మహమ్మారి ఒక మేల్కొలుపు కావాలి అని ఐఎఫ్‌ఆర్‌సి సెక్రటరీ జనరల్ జగన్ చాపాగైన్ సూచించారు. ఈ క్రమంలో విశ్వాస పెంపుదల, సమానత్వ చర్యలు, స్థానిక ఆరోగ్య నెట్‌వర్క్‌లను నిర్మించడం చాలా ముఖ్యమని ఐఎఫ్‌ఆర్‌సి పేర్కొన్నది.

ఆరోగ్య, సామాజిక, ఆర్థిక లోపాలను పరిష్కరించాలని సిఫారసు చేసింది. ప్రపంచ దేశాలు 2025 నాటికి దేశీయ ఆరోగ్య రంగానికి కేటాయింపులను స్థూల దేశీయో త్పత్తిలో ఒక శాతానికి పెంచాలని, గ్లోబల్ హెల్త్ ఫైనాన్స్‌ను యేడాదికి కనీసం 15 బిలియన్ డాలర్లు పెంచాలని సూచించింది. కేవలం ఒకటి మాత్రమే కాకుండా వివిధ రకాల విపత్తులను ఏకకాలంలో ఎదుర్కొనేందుకు దేశాలు సం సిద్ధంగా ఉండాలని పేర్కొంది.



# కీలకంగా చైనా రక్షణ బడ్జెట్

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఇటీవలి కాలంలో చైనా చొరబాట్లు భారీగా పెరిగాయి. దీనికి తోడు దాయాది పాక్ ఉగ్రవాదాన్ని దేశంపైకి ఉసిగొల్పుతూ భారత వృద్ధిఇ అడ్డుకోవడానికి ప్రయత్నాలు మానుకోవడం లేదు. ఈ క్రమంలో సైన్యంపై భారత వ్యయాలు చాలా కీలకంగా మారాయి. సైన్యం ఆధునీకీకరణ, కీలక ప్రదేశాల్లో మౌలిక వసతులు, ఆధునిక రక్షణ వ్యవస్థలు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో మనం చైనా, పాకిస్థాన్‌లతో పోలిస్తే ఎక్కడ ఉన్నామనేది చాలా కీలకంగా మారింది. ఆధునిక భారత్ మోడీ ప్రభుత్వం హయాంలో మిలిటరీని శక్తివంతంగా మార్చే ప్రయత్నం వేగం పుంజుకుంది. భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఎంత విద్వేషంగా ఉన్నా మన భద్రతకు అతిపెద్ద సవాలు పాకిస్థాన్ కాదు, చైనా అన్నది భారత్ గ్రహించింది. పాక్ ఉద్దేశాలు దారుణంగా ఉన్నప్పటికీ ఆయుధాల వ్యూహాత్మక తయారీ, రక్షణ బడ్జెట్ వంటి విషయాల్లో మన ముందు ఎక్కడా నిలబడలేదు. అందుకే చైనాపై భారత్ గురి చాలా కీలకమైంది. 2021లో పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 11.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇదే కాలంలో భారత్ రక్షణ బడ్జెట్ 76.6 బిలియన్ డాలర్లుగా ఉండడం విశేషం. అంటే ఇది పాక్ వెచ్చిస్తున్న దాని కంటే దాదాపు 7 రెట్లు అధికం. అయితే చైనాతో గణాంకాలను పోల్చినప్పుడు ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. రక్షణ బడ్జెట్ కేటాయింపుల విషయంలో అమెరికా మొదటిస్థానంలో ఉండగా, రెండవ స్థానంలో చైనా, మూడవ స్థానంలో భారత్ నిలిచాయి. భారత్ తన రక్షణ బడ్జెట్ క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగటం ప్రాముఖ్యతను చూపుతోంది. ప్రస్తుతం భారత్ వెచ్చిస్తున్న మొత్తం రోణకు సరిపోతుందా అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి. భారత ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ కోసం రూ.5.25 లక్షల కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్‌ను ఉంచింది. ఇది ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో దాదాపు 13.3 శాతంగా ఉంది. 2020లో భారత్ రక్షణకోసం 72.94 బిలియన్ డాలర్లు అంటే జిడిపిలో 2.9శాతానికి సమానమైన మొత్తాన్ని ఖర్చు చేసింది. ప్రపంచ బ్యాంకు వివరాల ప్రకారం 2021లో చైనా సైనిక వ్యయం 239.35 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారత్ వెచ్చిస్తున్న మొత్తం కంటే దాదాపుగా నాలుగు రెట్లు అధికమైనది. గడచిన దశాబ్దకాలంగా చైనా-భారత్ చేస్తున్న రక్షణ వ్యయాల మధ్య వ్యత్యాసం భారీగా పెరుగుతూ వచ్చింది. 2010లో భారత్ సైనిక వ్యయం 46.09 బిలియన్ డాలర్లుగా ఉండగా, చైనా ఇదే సమయంలో రక్షణ రంగం కోసం 105.22 బిలియన్ డాలర్లను ఖర్చుచేసింది. ఈ క్రమంలో భారత్ కంటే వేగంగా చైనా తన రక్షణ వ్యయాన్ని వేగంగా పెంచుకుంటూ పోతోంది. ప్రపంచ పెద్దన్న అమెరికాను తలదన్నే స్థాయిలో తన సైన్యాన్ని నిలపాలనేది చైనా అసలు వ్యూహంగా కనిపిస్తోంది.

# పుతిన్ నాపై క్షిపణి దాడిచేస్తానన్నాడు
## బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్



**లండన్, జనవరి 31:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతన్ తనపై క్షిపణిని ప్రయోగిస్తానని బెదరించారని, ఉక్రెయిన్‌పై రష్యాదళాల దండయాత్రకు ముందే ఈ హెచ్చరికలుచేసారని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ పేర్కొన్నారు. ఒక ఫోన్‌కాల్‌తో తనకు ఈ హెచ్చరిక అందిందని, గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీ ఉక్రెయిన్‌పై దండయాత్రకు ముందే ఈ హెచ్చరిక వచ్చిందని బోరిస్ జాన్సన్‌ప్రకటించిన ఈకథనాన్ని బిబిసి డాక్యుమెంటరీ ప్రసారంచేసింది. జాన్సన్ మరికొందరు పాశ్చాత్యదేశాల నాయకులు క్యీవ్‌పై ఆందోళన వ్యక్తంచేస్తూ వెంటనే ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించి రష్యా దాడిని ప్రతిఘటించే ప్రయత్నాలుచేసినందుకే తనపై క్షిపణి దాడిని హెచ్చరించారని బోరిస్ వెల్లడించారు. నేను మిమ్మల్ని బాధించను, అయితే క్షిపణితో దాడిజరుగుతుంది, అది కేవలం ఒకే ఒక్కనిమిషం చాలు అని పేర్కొన్నట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీకి పాశ్చాత్యదేశాల నేతల్లో మద్దతుపలికిన మొట్టమొదటి వ్యక్తి బ్రిటన్ ప్రధాని. యుద్ధానికి ముందు ఉక్రెయిన్ నాటోలో చేరేందుకు అవకాశాలు లేవని కూడా రష్యా అధ్యక్షుడికి నచ్చచెప్పామని యుద్ధం అంటూ జరిగితే నాటో మరింతగా విస్తరిస్తుందని, రష్యా సరిహద్దులకు నాటో విస్త రిస్తుందని కూడా చెప్పానన్నారు. నాకు తెలిసినంతవరకూ సమీపభవిష్యత్తులో నాటోలో ఉక్రెయిన్ చేరే అవకాశాలు లేవని స్పష్టంచేస్తే పుతిన్ ఆశ్చర్యం వ్యక్తంచేసాడన్నారు.

# భారత్‌లో గతేడాది 165 మందికి మరణశిక్షలు




**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశవ్యాప్తంగా ట్రయల్‌కోర్టులు 2022లో 165 మందికి మరణశిక్షలు విధించాయి. దీంతో గతేడాది చివరినాటికి మరణశిక్షను ఎదుర్కొంటున్న మొత్తం ఖైదీల సంఖ్య 539కి చేరింది. 2000 తర్వాత ఒక్క ఏడాదిలో ఇంతమందికి మరణశిక్షలు విధించడం ఇదే తొలిసారి. డెత్ పెనాల్టీ ఇన్ ఇండియా, యాన్యువల్ స్టాటిస్టిక్స్ రిపోర్టు 2022 పేరుతో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోని ప్రాజెక్టు 39ఎ ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం గతేడాది గుజరాత్‌లో అత్య ధికంగా 51 మందికి మరణశిక్షలు పడ్డాయి. అందులోనూ ఒక బాంబు పేలుడు కేసులో అహ్మదాబాద్ కోర్టు 38 మందికి ఉరిశిక్ష విధించింది. 2016 తర్వాత ఒక్క కేసులో ఇంతమందికి మరణ దండన విధించడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఉరిశిక్ష పడ్డ 539 మంది ఖైదీల్లో అత్యధికులు ఉత్తరప్రదేశ్‌లో ఉండగా, తర్వాతి స్థానాల్లో గుజరాత్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, కేరళ, రాజస్థాన్,బీహార్, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, అస్సాం, పంజాబ్ ఉన్నాయి. 2022లో 2022లో కోర్టులు 57 హత్యకేసులు, 47 హత్య, లైంగిక నేరాల్లో, 39 ఉగ్రవాద నేరాల్లో, 8 కిడ్నాపింగ్, మర్డర్ కేసుల్లో, 5 చిన్నారులపై అత్యాచార కేసుల్లో మరణ శిక్షలు విధించాయి. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. గత యేడాది ట్రయల్ కోర్టులు మరణశిక్ష విధించిన కేసుల్లో 51.28 శాతం లైంగిక నేరాలకు సంబంధించినవే. 2015 తర్వాత మరణశిక్షలు పడ్డవారి సంఖ్య 40 శాతం పెరిగింది. అప్పిలేట్ కోర్టులు ఈ కేసులను వేగంగా పరిష్కరించక పోవడం వల్ల మరణశిక్ష పడ్డ వారి సంఖ్య నానాటికీ పెరుగుతూ వస్తోంది. 2022లో హైకోర్టులు 68, సుప్రీంకోర్టు 11 కేసులను మాత్రమే పరిష్కరించాయి. హైకోర్టులు విచారించిన 68 కేసుల్లో 101 మంది ఉండగా, అందులో ముగ్గరికి మరణశిక్ష ఖరారైంది. 48 మంది మరణశిక్ష యావజ్జీవశిక్షగా మారింది. 43 మంది నిరపరాధులుగా విడుదలయ్యారు. ఆరు కేసులను మళ్లీ విచారించమని ట్రయల్ కోర్టుకు పంపారు. ఒక దోపిడీ, హత్యకేసులో మాత్రం ట్రయల్‌కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను బాంబే హైకోర్టు మరణశిక్షగా మార్చింది. హైకోర్టులు ఇలా శిక్ష పెంచడం 2016 తర్వాత ఇది రెండోసారి. సుప్రీంకోర్టు విచారించిన 11 కేసుల్లో 15 మంది నిందితులు ఉండగా అందులో అయిదు గురు నిర్దోషులుగా విడుదలయ్యారు. 8 మంది మరణశిక్షను యావజ్జీవశిక్షగా మార్చింది. ఇద్దరి మరణశిక్షను ఖరారు చేసింది. దర్యాప్తు సరిగా లేకపోవడం, పోలీసులు, ప్రాసిక్యూషన్, ట్రయల్ కోర్టు లు నిబంధనలను సరిగా అనుసరించ చక పోవడం కారణంగా అయిదుగురికి దోషవిముక్తి కల్పించింది.

# రష్యా దాడుల్లో ఐదుగురు మృతి

**కీవ్, జనవరి 31:** రష్యా జరిపిన తాజా దాడిలో తమ దేశానికి చెందిన ఐదుగురు పౌరులు మరణించారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఓ మహిళ ఉన్నారని, 13మంది గాయపడ్డారని తెలిపారు. ఈశాన్యప్రాంత నగరం ఖేర్సన్‌పై రష్యా దాడులకు పాల్పడుతోందని వారు తెలిపారు. ఖేర్సన్‌పై జరిగిన తాజా దాడుల్లో కొన్ని నివాస భవనాలు, ఓ ఆస్పత్రి, ఓ పాఠశాల, బస్‌స్టేషన్, బ్యాంక్, పోస్టాఫీస్ ధ్వంసమయ్యాయని వివరించారు. మరోవైపు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో రష్యా,ఉక్రెయిన్ దళాల మధ్య పోరాటం జరుగుతోంది.

## పుతిన్‌నే ఎక్కువగా నమ్ముతా!
# ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దేశ ఇంటెలిజెన్సీ గురించే సంచలన వ్యాఖ్యలుచేశారు. తన దేశ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల కంటే కూడా రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌నే విశ్వసిస్తా అంటూ ట్రంప్ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా యుఎస్‌లోని రిపబ్లికన్లు, డెమోక్రటిన్ సభ్యులు విస్మయానికి గురయ్యారు. యుఎస్ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల గురించి, వారి పనితం గురించి తక్కువ చేసి మాట్లాడడాన్ని మిగతా



నాయకులంతా తీవ్రంగా ఖండించారు. పైగా రష్యా అధ్యక్షుడి గురించి ప్రస్తావించడం వారికి మరింత ఆగ్రహం తెప్పించింది. ఈ మేరకు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో తన నమ్మకాలు మారయంటూ, సిఐఎ, నాసా, ఎఫ్‌బిఐ వంటి సైబర్ సెక్యూరిటీతో సహా గూఢచార సంస్థలను తక్కువ చేస్తూ రాసుకొచ్చారు. పైగా ఇలాంటి స్థితిలో తాను రష్యా అధ్యక్షుడినే ఎక్కువగా నమ్ముతానంటూ పోస్ట్ పెట్టారు. 2018లో అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో ఉండగా కూడా పుతిన్‌కి మద్దతుగా మాట్లాడుతూ నెగిటివ్ ఇంప్రెషన్‌ని కొని తెచ్చుకున్నారు. ఈ విషయమై ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ, పదవిని కోల్పోయినప్పుడూ పలు విమర్శలు ఎదుర్కొన్నారు కూడా. అదీకాకుండా 2016 యుఎస్ ఎన్నికల్లో రష్యా అధ్యక్షుడు ప్రమేయం ఉన్నట్లు ఇంటిలిన్సీ నిర్ధారించడాన్ని కూడా ట్రంప్ అంగీకరించడంతో విమర్శల పాలయ్యాడు.దీని ఫలితంగా రష్యా ప్రమేయానికి సంబంధించి యుఎస్ న్యాయశాఖకు చెందిన ప్రత్యక న్యాయవాది రాబర్ట్ ముల్లర్ నేతృత్వంలో అతని అంతర్గత సభ్యులను సంవత్సరాల తరబడి విచారించింది. ఇది ఒక రకంగా ట్రంప్ రాజకీయ జీవితాన్ని నష్టపరిచేందుకు దారితీసింది. చివరికి అధ్యక్షుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడమే కాకుండా సంబంధం లేని వ్యక్తులు కూడా ఈ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇటీవలే ఆయన తాను అధ్యక్షుడిగా ఉంటే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆరోపించేవాడిని అంటే పోస్ట్ పెట్టి వార్తలో నిలిచారు.

# ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న మాయదారి కరోనా

## 67.51 కోట్లకు పెరిగిన కరోనాకేసులు
## 67.61 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 31:** ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి ఇప్పటికీ హల్‌చల్‌చేస్తూనే ఉంది. చిన్నదేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవు తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.51 కోట్ల మందికి కరోనాసోకి 67.61 లక్షలమందిచనిపోయారు. మరో 42,136 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.74కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా సోకి 24.47 కోట్ల మందిసతమతం అవుతుంటే వారిలో 20.05 లక్షలమంది చనిపోయారు. రికవరీలపరంగా 24.04 కోట్లమంది కోలుకోగా మరో 23.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.33 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.96 లక్షలమందిచనిపోయారు. మంరో 11.82 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. మరో 8730 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 15.29 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,233 మందికి విషమించింది. రికవరీలు 6.58 కోట్లకుపైగా నమోదు కాగా మరో 5.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనా సోకి వారిలో 2,58,499 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లమందికిపైగ ఆనమోదుకాగా మరో 4,55,800 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.

ఇక 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి వాటిలో 25,232 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.37 కోట్లకు పైగా ఉంటే మరో 1,44,280 మంది మృత్యువుతో పోరాటం చేస్తు న్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈ దేశాల నుంచి నివేదికలువెళ్లాయి.

# వీల్‌చెయిర్ కోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్న ఖుష్బు సుందర్

**చెన్నై, జనవరి 31:** చలనచిత్రరంగంనుంచి రాజకీయాల్లోకి వచ్చిన నటీమణి ఖుష్బుసుందర్ ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తంచేసారు. చెన్నై ఎయిర్‌పోర్టులో మోకాలికి జరిగిన శస్త్రచికిత్సతో ఇబ్బందిపడుతున్న తాను వీల్‌ఛైర్‌కోసం 30 నిమిషాలపాటు వేచి ఉండాల్సి వచ్చిందని ఆమె వాపోయారు. ఎయిర్‌ఇండియా సిబ్బంది వద్ద కనీసం వీల్‌చెయిర్‌కూడా లేదని, మోకాలి గాయంతో ఉన్న ప్రయాణీకులను తీసుకెళ్లేందుకు వీల్‌చెయిర్ వ్యవస్థ మీకు లేదా అని ప్రశ్నించారు. 30 నిమిషాలపాటు చెన్నై ఎయిర్‌పోర్టులో వేచి ఉండాల్సి వచ్చిందని, ఎంతో నొప్పి బాధను భరిస్తూ మరొక సంస్థనుంచి తాను వీల్‌చెయిర్‌ను రప్పించుకుని వెళ్లాల్సివచ్చిందని




ఇకనుంచిఅయినా సేవలను మెరుగుపరచాలని ఖుష్బు సుందర్ పేర్కొన్నారు. ఎయిర్‌ఇండియా ఖుష్బుకు జరిగిన అసౌకర్యంపై క్షమాపణలు చెప్పింది. మా చెన్నై ఎయిర్‌పోర్టు టీమ్‌తో వెంటనే సంప్రదించి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎయిర్ ఇండియా ఖుష్బు సుందర్ ట్వీట్‌కు స్పందించింది. గత ఏడాదే మూడు అంతర్జాతీయ విమాన సంస్థల్లో ప్రయాణికుల అనుచిత ప్రవర్తనలు జరిగిన సంఘటనలు మరువకముందే ఎయిర్ ఇండియాకు మరో ట్వీట్ కొంత చిక్కులు తెచ్చింది. 52 ఏళ్ల సుందర్ కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో 2020లో చేరారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 65
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,784

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,784కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,289 మంది కోలుకోగా 1755 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,133కి చేరగా,79,88,648 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,688కి చేరింది.అందులో 67,56,922మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,881 చేరింది.అందులో 40,32,433మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,655కి చేరింది.అందులో 35,56,560 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ట్రాన్స్‌జెండర్‌ను వివాహమాడిన పంజాబ్ యువకుడికి వేధింపులు

**చండీగఢ్, జనవరి 31:** ట్రాన్స్‌జెండర్‌ను వివాహం చేసుకున్న ఓ యువకుడిని బంధువులు వేధిస్తున్న ఘటన పంజాబ్‌లో వెలుగు చూసింది. అమృత్‌సర్‌కు చెందిన అర్జున్, రవి ఒకేచోట పని చేస్తూ దగ్గరయ్యారు. వారిద్దరి మధ్యా విడదీయలేని స్నేహం..ప్రేమగా మారింది. దాంతో, ఒకరితో ఒకరు కలిసి జీవించాలని నిర్ణయించు కు



న్నారు. అందుకు అనుగుణంగా రవి తనకు లింగ మార్పిడి శస్త్ర చికిత్స చేయిం చుకున్నారు. అనంతరం తన పేరును మీన్ రియాగా మార్చు కున్నారు. ఇరువురూ గతేడాది వివాహం చేసుకున్నారు. ఒక పాపను దత్తత తీసుకొని ఆనందంగా గడుపుతున్నారు. అయితే, తమ కుమారుడు అమ్మాయిగా మారడాన్ని రియా కుటుంబం జీర్ణించుకోలేకపోయింది. దాంతో, అర్జున్‌పై బెదిరింపులకు పాల్పడటం ప్రారంభించారు. ఈ ఏడాది జనవరి 14న భోగీ సందర్భంగా తమ ఇంటికి వచ్చి తనను అసభ్య పదజాలంతో తిట్టారని అర్జున్ తెలిపారు. తనపై భౌతిక దాడికి కూడా పాల్పడ్డారని ఆయన వాపోయారు. తనపై వేధింపులు ఆపకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వారిని హెచ్చరించానని అర్జున్ తెలిపారు. మరోవైపు రియా కుటుంబసభ్యులు ఇప్పటికే(గతేడాది మార్చిలో) అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడు రవికి అర్జున్ లింగమార్పిడి చేయించారని వారు తమ ఫిర్యాదులో పేర్కొ న్నారు. కాగా, తాను రియాలేని జీవితాన్ని ఊహించలేనని అర్జున్ అంటున్నారు. ఆమె తనకు దేవుడిచ్చిన వరమని అర్జున్ అన్నారు.

# అత్యాచారం కేసులో ఆశారాంకు మరోసారి జీవితఖైదు

**గాంధీనగర్, జనవరి 31:** ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో అత్యాచార కేసులో దోషిగా తేలారు. ఈ కేసులో ఆయనకు జీవితఖైదు విధిస్తూ గుజరాత్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. కాగా ఇప్పటికే ఆయన మరో రేప్ కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు పదేళ్లక్రితం నాటి అత్యాచారం కేసులో గాంధీనగర్ కోర్టు ఆశారాంను



దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. 2013లో గుజరాత్ మోతేరాలోని ఆశారం బాపూ ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య ఆశారాం తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుదీర్ఘ విచారణ చేపట్టిన గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆశారాంను దోషిగా తేల్చుతూ నిన్న తీర్పు వెలువరించింది. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఆశారం బాపూ భార్య సహ మిగిలిన ఆరుగురు నిందితులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. నేడు ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా గతంలో జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ జీవితఖైదు పడటంతో 2018 నుంచి జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై యడియూరప్ప కీలక వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 31:** త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మాజీ సిఎం, బిజెపి నేత బిఎస్ యడియూరప్ప కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తన వయసు 80 యేళ్లని ఇక ఎన్నికల్లో పోటీ చేయబోనని చెప్పారు. బెళగావిలో జరిగిన ఓ కార్యక్రమలో ఆయన ఈ మేరకు ప్రకటనచేశారు. అయితే తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని యడియూరప్ప స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బిజెపిని మరోసారి అధికారంలోకి తెస్తానని పేర్కొన్నారు. అలాగే తనకు జాతీయ రాజకీయాల పట్ల ఆసక్తి లేదని, కర్ణాటకకే పరిమితం అవుతానని యడ్డీ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ తనను కేంద్రానికి రమ్మని అప్పుడే అడిగారని, కానీ తాను మాత్రం సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. తన ఇద్దరు



కుమారులు రాఘవేంద్ర, విజయేంద్ర కూడా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రాష్ట్ర నలుమూలలు తిరిగి బిజెపిని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని యడ్డీ వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని యడియూరప్ప ధీమా వ్యక్తంచేశారు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. రెండు సార్లు సర్వే చేసిన తర్వాత గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. ఈ యేడాది ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మేఘాలయ, మిజోరాం, నాగల్యాంగ్, త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో ఏప్రిల్ లేదా మేలో ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో వేళ్లూనుకుంటున్న అవినీతి

## ఇంజనీరింగ్, విద్యుత్, పట్టణ ప్రణాళిక, పారిశుధ్య విభాగాలపై పాలక ప్రతిపక్షాల ధ్వజం

**జగ్గయ్యపేట, జనవరి 31, ప్రభాతవార్త :** పనులు జరుగటంలేదని, జరిగే పనులు కూడా సరిగాలేవని ప్రభుత్వ యంత్రాంగంపై ప్రతిపక్షం విమర్శలు, ఆరోపణలు చేయటం ఎక్కడైనా సహజం. అయితే ప్రతిపక్షంతోపాటు పాలకపక్షం కూడా మున్సిపల్ -ఇంజనీరింగ్, విద్యుత్, పట్టణ ప్రణాళిక, పారిశుధ్య విభాగాల సిబ్బందిపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేయటం ఇక్కడ ప్రత్యేకం. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ సాధారణ కౌన్సిల్, బడ్జెట్ సమావేశాలు మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగాయి. అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ప్రధానంగా ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బందిపై మండిపడ్డారు. ఇదిలావుంటే సభలో వాడిగా వేడిగా పలు అంశాలపై చర్చ జరుగుతుండగా కౌన్సిలర్ వట్టెం మనోహర్ తనకు మైక్ ఇవ్వమని కోరినా చైర్మన్ ఇవ్వటంలేదంటూ తీవ్రస్వరంతో ప్రశ్నించారు. అయితే అప్పటికే మూడు సార్లు సదరు కౌన్సిలర్‌ను మాట్లాడాలని పేరు పెట్టి చైర్మన్ రాఘవేంద్ర పిలిచిన సందర్భంలో కౌన్సిలర్ మనోహర్ పరధ్యాసలో ఉండి గ్రహించలేదు. ఇంతలో ప్రతిపక్ష కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ఒక సమస్య గురించి ప్రశ్నిస్తుండగా మనోహర్ చైర్మన్‌ను ఉద్దేశించి మైకు అడిగితే ఇవ్వరు ప్రతిపక్షాలకే కాదు స్వపక్షానికి కూడా ఇవ్వాలంటూ మాట్లాడుతుండగా చైర్మన్ వారించారు. తాను పిలిచానని స్పందించలేదని అంటూ సీటులో కూర్చోండి అని సూచించారు. దీంతో తృప్తి చెందని మనోహర్ తిరిగి ప్రశ్నిస్తుండటంతో కూర్చోవాలని పదే పదే సూచించిన చైర్మన్ తన ఆదేశాన్ని పాటించకుంటే తగిన చర్య తీసుకోవాల్సివస్తుందని హెచ్చరించారు. అవసరమైతే సస్పెండ్ చేయాల్సివస్తుందని కరువుగా చెప్పారు. చెయ్యండి చూద్దాం అంటూ మనోహర్ వాగ్వాదానికి దిగటంతో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు వివాదాన్ని సర్ధుబాటుచేశారు. అంతకు ముందు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ వెంకట్ కూడా చర్చ మధ్యలో మాట్లాడుతుండటంతో చైర్మన్ కూర్చోమని సూచించినా వినకపోవటంతో సస్పెండ్ చేయటం జరుగుతుందంటూ రెండు అవకాశాలను చైర్మన్ ఇచ్చారు. అనంతరం పలు అంశాలపై కౌన్సిలర్లు ప్రసంగించారు. పారిశుధ్య నిర్వహణకు ఎక్కువ నిధులు కేటాయించాలని కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్నట్లు అధికారుల తీరు ఉందని, ట్రాన్స్‌కోలో అంతులేని అవినీతి జరుగుతుందని కొలగాని రాము, నా వార్డుకు నేను వెళ్ళలేని పరిస్థితులు వచ్చాయని, పనులు జరుగటం లేదని నూకల సాంబ, ట్రాన్స్‌కో అధికారుల తీరు మారకుంటే కౌన్సిలర్లతో కలిసి వారి కార్యాలయం ఎదుట ధర్నాచేస్తామని సభాధ్యక్షులు చైర్మన్ రాఘవేంద్ర, వార్డు ప్రజలు కౌన్సిలర్లను తిట్టుకునే పరిస్థితులు తెస్తున్నారని వట్టెం మనోహర్, ఏడాది పూర్తయిన వారు సమస్యలు పరిష్కారం కాలేదంటూ పేరం సైదేశ్వరరావు, ఇంకా పలు సమస్యలపై వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా, కౌన్సిలర్లు పి రోశయ్య, వి అలేఖ్య, వెంకట్, ఎస్ బుజ్జిబాబు, కె గీతారాణి విచారం వ్యక్తంచేశారు. కమిషనర్ ఇన్‌ఛార్జి ఉలిసి శివకోటేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. వార్షిక బడ్జెట్‌ను తుదకు కౌన్సిల్ ఆమోదించింది.


మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# రాష్ట్రంలో 56 మంది, నెల్లూరు జిల్లా నుంచి నలుగురు టిడిపిలోకి

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్

**నెల్లూరు జనవరి 31, ప్రభాతవార్త-వైద్యం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ 175కి 175కి ఎందుకు సీట్లు రాకూడదని ఆయన అన్నారన్నారని అబ్దుల్ గుర్తుచేశాడు. ఈ ప్రభుత్వం నడిపే రాజుపై ఆయన ఎమ్మెల్లే, మంత్రులు, ఎంపీలకే, ప్రజల్లో కూడా పూర్తిగా నమ్మకం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ దివాళా తీసేస్థాయికి జగన్ తీసుకురావడంతో పలు కంపెనీల నుంచి వేలాదిమంది ఉద్యోగులను తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 500వందల కంపెనీలని కొన్ని కంపెనీలని రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఏషియన్ పేపర్ మిల్లును రూ.25వేల కోట్లతో రామాయపట్నంలో రావాల్సిన దానిని తరిమేశారన్నారు. ఈ జిల్లాలో చూస్తేనే నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆపార్టీ అయోమయస్థితిలో ఉందనే దానికి ఇంతకంటే నిదర్శమేముందన్నారు. జగన్ ఏమి చేశాడో చెప్పుకునే పరిస్థితి లేక టీడీపీలో చేరేందుకు ఎమ్మెల్యేలు అధిష్టానానికి అప్లికేషన్లు పెట్టుకుని ఉన్నారని, ఇక చంద్రబాబు గేట్లు ఎత్తడమే తరువాయన్నారు. రాష్ట్రంలో 50, 60మంది ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడు జంప్ అవుదామని రెడీగా ఉన్నారని ఆయన తెలిపారు. అధికారం ఉందని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే ప్రజలు వాతలు పెడతారని అబ్దుల్ హెచ్చరించాడు. లోకేష్ పాదయాత్రపై జగన్ పాఠశాలలో చదివేవారు, ఒక వ్యక్తి ప్రాణాపాయస్థితిలో ఉంటే దాని మీద హాస్యాస్పదంగా మాట్లాడడం నీచాతినీచంగా ఉందన్నారు. ఆ పార్టీలో ఉన్న వారికి విలువలు తెలియవని తారకరత్న గురించి మాట్లాడడం బుద్ధి జ్ఞానం లేనివారు మాట్లాడే విధంగా మాట్లాడుతున్నారని తీవ్రస్థాయిలో అజీజ్ విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజల వద్దకు వెళుతుంటే ప్రజలు వారికి చెప్పులు చూపిస్తున్నారని, టీడీపీ వారిని హత్యలు చేయడం, దాడులు చేయడం అక్రమ కేసులు పెట్టడం లాంటి అఘాయిత్యాలు ఎన్నో చేశారని, జగన్‌ని చూసుకుని రెచ్చిపోయిన వారందరూ ఎక్కడికి వెళ్ళిపోతారో చూసుకోవాలన్నారు. సొంత పార్టీ నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేస్తున్నారని, టీడీపీ నేతల ఫోన్లు టాప్ చేసే అలవాటు జగన్‌కి ఉందన్నారు. జగన్ స్థానిక ఎమ్మెల్యేలను చూసుకుని పోలీసు వ్యవస్థ తీవ్రంగా రెచ్చిపోయిందని ఎవరిపైన ఏ విధంగా కేసులు పెట్టమంటే అలా పెట్టారని, జిల్లా ఎస్పీకి ఎవరైతే చెప్పి అక్రమ కేసులు పెట్టించారో వారినే కాపాడుకునే స్థితిలో లేరని, మరి జిల్లా ఎస్పీని ఎం కాపాడుతారన్నారు. మాతంగి.కృష్ణపై విచక్షణారహితంగా దాడి చేశారని, ఆయన భార్యబిడ్డలు చేసుకున్న పుణ్యం వల్ల బయటపడ్డాడని, ఢిల్లీ నుంచి ఎస్సీ కమిషన్ ఇప్పటికే రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని, అల్లాబక్షు విషయంలో మైనార్టీ కమిషన్ నుంచి నోటీసులు వచ్చాయని వాటిపై ఏ విధంగా స్పందిస్తారని ఆయన ప్రశ్నించాడు. ఎస్పీ ఎన్ని పాపాలు చేసినా నిన్ను కాపాడటం ఎవరితరం కాదన్నారు. ప్రజాసేవకు జిల్లా ఎస్పీ అర్హులు కాదని, ధర్నాలు చేస్తే కేసులు పెట్టడానికి మాత్రమే ఎస్పీ పనికొస్తారన్నారు. ఉదయగిరి.నారాయణ విషయంలో టీడీపీ ప్రశ్నించిన తరువాత సెక్షన్లను మార్చారని పోలీసులు ప్రజలకు సేవ చేయలేకపోతే జగన్ ఇంట్లో పోస్టింగులు వేయించుకోవాలన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభోత్సవంలో లోకేష్ టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఏ అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారని ఆయన గుర్తు చేశారు. రాబోయేది టీడీపీయేనని లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ఆదరణ పెరుగుతూ వస్తుందని, యువతలో మార్పు వచ్చి ప్రతి ఒక్కరికి తమ బాధ్యత గుర్తొచ్చి యువత అందరూ అందులో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ తనకు వైసీపీలో రమ్మని ఆఫర్ ఇచ్చే శక్తి ఎవరికి లేదని, అది ఎవరితరం కాదని, తాను ఒక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60మంది ఎమ్మెల్యేలు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌కి ప్రజల్లో గ్రాఫ్ పడిపోయిందని ఇదంతా రాష్ట్ర ప్రజలకు శుభసూచికమని, టీడీపీ వ్యక్తిగతాలకు సంబంధించిన పార్టీ కాదని, సమయాన్ని, సందర్భాన్ని బట్టి పార్టీ సమిష్టి నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అయితే ఇప్పటి వరకు ఎవరు వస్తారనే అంశంపై అధిష్టానం మాతో చర్చించలేదని మేమందరం యువగళం పాదయాత్ర, తారకరత్న ఆరోగ్యం విషయంలో బిజీగా ఉన్నామని అపోహాలకు, ఊహాగానాలకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్ని.రమణయ్య, చేజర్ల. వెంకటేశ్వర్లురెడ్డి, మాతంగి.కృష్ణ, పనబాక.భూలక్ష్మి, సారంగి.గున్నయ్య, జలదంకి.సుధాకర్, కనపర్తి.గంగాధర్‌లు పాల్గొన్నారు.



# 15 నుండి కోడికత్తి కేసులో విచారణ

## తొలి సాక్షి ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్‌కు సమన్లు

**విజయవాడ క్రైం,జనవరి 31,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకునిగా ఉన్నప్పుడు ఆయనపై జరిగిన కోడికత్తితో దాడి కేసులో ఫిబ్రవరి 15 నుండి విచారణ జరుగనుంది.గత ఎన్నికలకు ముందు నేటి సిఎం జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్టులో శ్రీను అనే యువకుడు కోడికత్తితో దాడి చేసిన విషయం విదితమే. అనంతరం జరిగిన పరిమాణాల నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తును ఎన్ఐఎ తీసుకుంది. కోర్టులో ఛార్జ్‌షీటును దాఖలు చేసింది. కేసులో నిందితుడైన శ్రీను అనేక సార్లు బెయిలు పిటీషన్లను దాఖలు చేసినప్పటికి వాటిని కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ కేసు విజయవాడ లోని ఎన్ఐఎ కోర్టులో విచారణకు వచ్చింది. అయితే ప్రధాన సాక్షి అయిన విశాఖ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న దినేష్‌కుమార్ మంగళవారం సాక్ష్యం చెప్పడానికి గాను హాజరుకావాల్సి ఉంది. కాని ఆయన తండ్రి మృతిచెందడంతో ఆయన సాక్ష్యం చెప్పే నిమిత్తం కోర్టుకు హాజరుకాలేదు. దాంతో కేసును విచారణ నిమిత్తం ఫిబ్రవరి 15కు వాయిదా వేస్తూ తొలి సాక్షి అయిన దినేష్‌కుమార్‌ను ఆ రోజు కోర్టుకు సాక్ష్యం చెప్పే నిమిత్తం హాజరుకావడానికి గాను సమన్లను జారీ చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో సిఎం జగన్మోహనరెడ్డి కూడ భాధితునిగా ఒక సాక్షిగా ఉన్నట్లు సమాచారం.

## జాబ్ చార్ట్‌పై జిఒ నెం.31పై

# గ్రామ రెవెన్యూ అధికారుల హర్షం

**విజయవాడ, జనవరి 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారులకు ప్రభుత్వం జాబ్ చార్ట్‌పై జీవో నెంబర్ 31 ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారులు సంఘం తరపున రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు జీవో నెం.31 సాధించుకోవడం జరిగిందని, గతంలో 64 విదులతో జాబ్ చార్ట్ ద్వారా ఇప్పటిదాక పనిచేస్తున్న దీంతో అధికారులకు ఎంతో ఊరట కలిగిందన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ మరియు రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్'లతో చాలా లోతుగా చర్చించిన మీదట మాజాబ్ చార్ట్‌లో మార్పులు చేసి ముఖ్యమైన విధులు మాత్రమే ఉంచాలని, మిగిలిన ఇతర డిపార్ట్‌మెంట్ పనులు ఏమి చెప్పకుండా ఉండేలాగా చార్ట్ రూపొందించడం జరిగిందన్నారు. 154 జీవో, 64 జీవో, 6558 జీవో, 31 జీవోలు ఈ ప్రభుత్వంలో సాధించుకోవడం జరిగిందన్నారు. అందకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చీఫ్ కమీషనర్ ఆఫ ల్యాండ్ రికార్డ్స్ రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ తదితర ఉన్నతాధికారులందరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రేడ్2 విఆర్వోలకు ప్రొబేషన్ డిక్లేర్ చేయడం, గ్రేడ్-2 వారికి కూడా ప్రమోషన్లు కల్పించే జీవోలు కూడా సాధించగలమని సంతోషం వ్యక్తం చేశారు.

## సిఎం జగన్ బాధితునిగా వాంగ్మూలం ఇచ్చేందుకు కోర్టుకు హాజరు కాని ఎన్ఐఎ

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:**విశాఖనగరంలో పాదయాత్రకు సన్నద్ధమయే దిశలో అక్కడి విమానాశ్రయంలో వెనుక నుంచి వ్యక్తి కోడి కత్తి హత్య చేసేందుకు ప్రయత్నించారు.2019లో జరిగిన ఈ ఘటనలో నిందితునిగా ఉన్న శ్రీనువాసు బెయిల్ రాలేదు. ప్రస్తుతం ఈ కేసు విచారణ దశకు వచ్చింది.ఎన్ఐఎ కోర్టులో విచారణకు ఈ కేసు వచ్చిన సందర్భంలో శ్రీనివాస్ అలియాస్ కోడి కత్తి శ్రీను బెయిల్ పిటిషన్‌ను ఎన్ఐఎ కేసు తిరస్కరించింది. విజయవాడ ఎన్ఐఎ కోర్టులో జరుగుతున్న ఈ కేసులో కచ్చితంగా బాధితుడు వాంగూమ్మలం ఇవ్వడానికి రావాలని కోర్టు ఆదేశించింది. ఎయిర్‌పోర్టు కమాండెంట్‌కు నేటి విచారణకు హజరు కాలేదు,అంతే కాకుండా సీడీ నమోదు విధానాన్ని ఎన్ఐఎ కోర్టు తప్పు పట్టింది.భాధితుడితో నిమిత్తం లేకుండా సాక్ష్యుల విచారణ జరగడం న్యాయమంటారా? అని కోర్టు జడ్జి ప్రశ్నించారు.వాయిదా బాధితుడు సీఎం జగన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుకోవాలని ఆదేశించారు.ఈ కేసును ఫిబ్రవరి 15కి వాయిదా వేసారు.

# అధిష్ఠానం చేనుమేస్తే.. ఎమ్మెల్యేలు కంచెమేస్తున్నారు!

## - ల్యాండ్,సాండ్,మైనింగ్ మాఫియా తప్ప ఎమ్మెలేకు అభివృద్ధి పట్టదా

## - పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడాపై నిప్పులు చెరిగిన నారా లోకేష్

**పలమనేరు,జనవరి 31 ప్రభాతవార్త:** అధిష్టానం చేనుమేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కంచమేస్తున్న చందంగా మారిందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడపై నారా లోకేష్ నిప్పులు చరిగారు.యువగళం పాదయాత్రలో భాగంగా 5వ రోజు మంగళవారం చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గంలోని బైరెడ్డిపల్లె మండలానికి ఆయన చేరుకున్నారు. కృష్ణాపురం టోల్ గేట్ విడిది కేంద్రం నుండి పాదయాత్రను నారా లోకేష్ ప్రారంభించారు. దారి పొడవున టిడిపి నాయ కులు, కార్య కర్తలు, ప్రజలు ఆయనకు బ్రమ్మ రథ పట్టారు. కస్తూరు నగర్ క్రస్ వద్ద గౌడ సామాజిక వర్గం వారితో సమావేశం, బైరెడ్డిపల్లె మండలం కైగల్ గ్రామం వద్ద యాదవ సామాజికవర్గ ప్రతినిధులతో భేటి,దేవదొడ్డి గ్రామంలో కురబ,కురువ సామాజిక వర్గం వారితో ముఖాముః, బైరెడ్డిపల్లె పట్టణంలోని రాయల్ మహల్‌లో బిసి కమ్యూనిటీ సమావేశాలతో మండలంలో ఆయన పాదయాత్ర కొనసాగింది.ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడాపై ఆయన నిప్పులు చెరిగారు.నియోజకవర్గ అభివృద్ధి మరచి మైనింగ్‌లు, భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణాలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాని అభివృద్ధి చేస్తున్నామంటు ఆయన అధికారం అడ్డంపెట్టుకుని సోంత లాభాలు చూసుకుంటున్నారని విమర్శించారు. మండలంలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ప్రక్క రాష్ట్రాలకు తరలి వెళుతుంటే ఈ ప్రాంత ఎమ్మెలే అక్రమ సంపాదనపైనే దృష్టి పెట్టారని వివర్శించారు.ఇప్పటి వరకు నిరుద్యోగ యువతకు ఆయన చేసిందేమి లేదని పేర్కొన్నారు. కురబ సామాజిక వర్గ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ బిసిలకు నిజమైన స్వతంత్ర్యం 1983లో టిడిపి గెలుపొందిన తరువాతే వచ్చిందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చింది,కురబ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టిడిపినేనన్నారు.టిడిపి హయాంలో 90శాతం సబ్సిడీతో 10లక్షల వరకు రుణాలు మంజూరు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కురబల గొంతు కోశారని,రిజర్వేషన్లు తొలగించడం ద్వారా పెద్ద ఎత్తున నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఒక్క చాన్స్ ఇస్తే జగన్ చేసింది ఏమిటని ప్రశ్నించారు. చెత్త మీద పన్ను, కరెంటు చార్జీలు,ఆర్టీసీ చార్జీలు, ఇంటిపన్నులు, బిసి రిజర్వేషన్లు తొలగించినందుకు జగన్‌ను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు.జగన్‌లా నేను తప్పుడు హామీలు ఇవ్వలేనని నిరవేరచ్చకలిగే హామీలను ఇవ్వగలనని స్పష్టం చేశారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కనక దాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.బీరప్ప ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేస్తామని,ఉపాధి హామీ అనుసంధానం ద్వారా మినీ గోకులంలు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



**జగన్ పాలనలో బిసి నిధులు స్వాహా...!**

బైరెడ్డిపల్లె మండంలో బిసి సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో బిసి నిధులు స్వాహా చేశారని విమర్శించారు.ఇప్పటి వరకు ఎటుంటి నోటిఫికేషన్లు ప్రకటించని ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను ఎలా పరిష్కరిస్తుందన్న విషయం ముఖ్యమంత్రి తెలపాలని కోరారు.వైకాపాలో కులవృత్తి చేస్తున్న వారికి ఇప్పటి వరకు ఎటువంటి ప్రోత్సహాకాలు అందని పరిస్థితి ఉందని, వైకాపాలో కుమ్మర కులస్తులకు సబ్సిడీ,పనిముట్లు అందించిన దాకలలేదని పేర్కొన్నారు.బిసిలను అభివృద్ధి చేస్తారని నమ్మి బిసిలు వైకాపా దగ్గర మోసపోయారని,వైకాపా ప్రభుత్వ ఇప్పటికైన బిసి కళాకారులను ఆదుకోవాలని సూచించారు.బిసిల కార్పోరేషన్‌ల ఏర్పాటు,వడ్డెర సోదరులకు మైనింగ్‌లో హక్కు కల్పన,బిసిలకు వడ్డీ లేని రుణాలు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.26 మంది బీసీలను జగన్ పాలనలో హత్య చేశారని,1000 నామినేటెడ్ పదవులను సొంత సామాజికవర్గం వారికి కట్టబెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.12 యూనివర్శిటీలు ఉంటే అందులో 10 యూనివర్శిటీలలో జగన్ సామాజికవర్గం వారే ఉన్నారని విమర్శించారు. ఆధరణ2 పథకం ద్వారా గత ప్రభుత్వం కొనుగోలు చేసిన పనిముట్లు లబ్ధిదారులకు అందించని ప్రభుత్వం వారు కట్టిన 10శాతం నగదును ఎందుకు వెనక్కివలేదని ప్రశ్నించారు. పెన్షన్లు,అమ్మఒడి ఇతర సంక్షేమ పథకాలను బిసి ఖాతాలో చూపి నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. టిడిపి హయాంలో ముస్లిం మహిళల కోసం రెసిడెన్షియల్ కళాశాల కేటాయిస్తే వైకాపా ప్రభుత్వం ఆపేసిందన్నారు. వి.కోటలో డిగ్రీ కళాశాల తీసుకువస్తే ప్రభుత్వం ఆ భూములను ఇతర అవసారాలకు వాడుకుంటుందన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే స్థానికంగా జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో కీలకమైన మార్పు రానుంది

## - మంత్రి పెద్దిరెడ్డిపై పోటీకి నేను చాలు

### - పుంగనూరు రామచంద్ర యాదవ్

**పుట్టపర్తిటౌన్, జనవరి 31, ప్రభాతవార్త** రాబోవు రోజులలో రాష్ట్రంలో సంచలనమైన కీలకమైన మార్పులు వస్తాయని, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుంగనూరు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో సాయిశ్రీనివాస ఫంక్షన్ హాలులో జిల్లా యాదవ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలపై అణచివేత ధోరణి అధికమైందని, ఈ ధోరణికి అంతం పలుకుతూ రాజకీయ విప్లవం వస్తుందన్నారు. ఈ అరాచరక దౌర్జన్యాలకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పుంగనూరులో పెద్ది రెడ్డి అరాచకాలు మితిమీరి పరాకాష్టకు చేరాయన్నారు. పుంగనూరులో చంద్రబాబు దమ్ముంటే పోటీ చేయాలని, లేదా కుప్పంలో ఇద్దరం పోటీ చేద్దామా? అంటూ పెద్దిరెడ్డి సవాలు విసిరారని, పోటీకి చంద్రబాబు అవసరం లేదని, తానే పోటీ చేస్తానని, ఈ పోటీకి నీవు సిద్ధామా? అంటూ సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలు 90 శాతం ఉన్నారని, వారి ఓటు బ్యాంకుతోనే పార్టీలు గెలుస్తున్నాయన్నారు. అయితే ఆ వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఏ పార్టీలో చేరుతారని విలేకరులు ప్రశ్నించగా, రాష్ట్రమంతా పర్యటిస్తానని, ఏ పార్టీలో చేరేది ఇప్పుడే చెప్పలేనని, 2024 ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర ముఖచిత్రమే రాజకీయంగా మారబోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు రాజశేఖర్ యాదవ్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రామక్రిష్ణయాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్, నాయకులు నారాయణ స్వామి యాదవ్, చిన్నగాని నరసింహులు యాదవ్, బిసి నాయకుడు సామకోటి ఆదినారాయణ, ఉమాపతి యాదవ్, బి.రాజశేఖర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, వి.రామాంజినేయులు యాదవ్, సాయిప్రసాద్ యాదవ్, కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అభిమానంతో వ్యవహారిస్తుంది

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**మంగళగిరి, జనవరి 31, ప్రభాతవార్త :** జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అభిమానంతో వ్యవహరిస్తుందని ఏపి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావును మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రంధాలయ పరిషత్ కార్యాలయాన్ని మరియు గ్రంధాలయాలను చూసిన తర్వాత నిన్న ముఖ్యమంత్రి వినుకొండ సభలో ముసలాయన పాలన అన్నారు నిజమే యువకుడు పాలనకి ముసలాయన పాలనకి తేడా ఉందన్నారు.గత ప్రభుత్వంలో గ్రంధాలయానికి వచ్చే సెస్‌ను పక్కదారి మళ్ళించారు.పుస్తకాలు కొనుగోలు చేయలేదు.ఒక మాటలో చెప్పాలంటే గ్రంధాయాలను విచ్చిన్నం చేసే ప్రయత్నం చేశారు.అదే నేడు ముఖ్యమంత్రి పాలనలో గ్రంధాలయాలకు వచ్చే సెస్‌ను గ్రంధాలయాలే ఉపయోగించుకునేలా చర్యలు తీసుకున్నారు.దీంతో కొత్తపుస్తకాలు కొనుగోలు చేశారు.గ్రంధాలయాలు నిర్మించారు గ్రంధాలయాలను డిజిటలైజేషన్ చేస్తున్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ తరుపున సీనియర్ జర్నలిస్టులు రాసిన పుస్తకాలను పబ్లిష్ చేయాలని వాటిని వెలుగులోనికి తీసుకురావాలని ప్రెస్ అకాడమీ తలంపుతో ఉందన్నారు.గ్రంధాలయ పరిషత్తు వారు ప్రాధాన్య క్రమంలో ఆ పుస్తకాలను కొనుగోలు చేసి రాష్ట్రంలోని గ్రంధాలయాల్లో అందుబాటులో ఉంచాలని గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటిని కోరారు.ప్రెస్ అకాడమీ సీనియర్ జర్నలిస్టుల పుస్తకాలను మరియు వారికి సంబంధించిన చరిత్ర మొదలగు అంశాలతో వీడియో లైబ్రరీ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని వివరించారు.జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అభిమానంతో వ్యవహరిస్తుందని ఇళ్ళ స్థలాల విషయం కూడా పరిశీలనలో ఉందని,అక్రిడేషన్ మరో మూడు నెలల సమయం కొనసాగిస్తూ రెన్యూవల్ చేశారని,జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ సంబంధించి జీవో కూడా జారీచేసిందని వివరించారు.అన్నిటికంటే ముందుగా జర్నలిస్టుల్లో ఏకాభిప్రాయం రావాలని అసలు జర్నలిస్టులు ఎవరు అనేది సంబంధిత యూనియన్ నాయకులే గైడ్‌లైన్లు ఇవ్వాలని వారు గైడ్‌లైన్స్ ఇవ్వకుండా మేము మాత్రం ఏం చేయగలమని వివరించారు.జర్నలిస్టులకు మంచి చేయాలని తలంపుతోనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు.గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని..పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు,నిరుద్యోగులకు గ్రామీణ స్థాయిలో లైబ్రరీ సేవలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు.కొమ్మినేని తాను రచించిన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సామాజిక విశ్లేషణ పుస్తకాన్ని మందపాటి శేషగిరిరావుకు అందజేశారు.ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.


ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు



# దక్కన్ మాల్ కూల్చివేత సమయంలో కుప్పకూలిన భవనం

## తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 31,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్ట మినిస్టర్ రోడ్డులో గడచిన కొద్ది రోజుల క్రితం భారీ అగ్ని ప్రమాదం సంభవించిన భవనం కూల్చివేత పనులు చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. అయితే మంగళవారం కూడా యధావిధిగా భవనం కూల్చివేత పనులు ప్రారంభించారు. భారీ యంత్రంతో ఈ భవనాన్ని కూల్చివేస్తుండగా ఒక్క సారిగా భవనం మొత్తం కుప్పకూలింది. 5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆ ప్రాంతంలోని వారు కొంత భయాం దోళనకు గురయ్యారు. ఆ సమయంలో భవనం సమీపంలో ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. భవనం కుప్ప కూలిన ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ, పోలీస్, రెవెన్యూ, తదితర విభాగాల అధికారులు సందర్శించి పరిశీలించారు. బస్తీవాసుల నివాసాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో మంత్రితలసాని శ్రీనివాస్‌యాదవ్‌తోపాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



మంగళవారం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని . చిత్రంలో ఎమ్మెల్యేలు దానం, ముఠా తదితరులు

## క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి కృషి: మంత్రి తలసాని

**హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని క్రిష్టియన్ మైనారిటిల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభి వృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం నారాయణగూడలోని చర్చిలో జరిగిన యునైటేడ్ క్రిస్టియన్స్, పాస్టర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐక్యతతోనే ఏదైనా సాధించగలమన్న విషయాన్ని గుర్తించి క్రిస్టియన్ మైనారిటిలు అంతా ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉదన్నారు. అన్ని జిల్లాలు మండలాలవారిగా కమిటీలను ఏర్పాటు చేసుకుంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఈ కమిటీల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైనవారికి అందించవచ్చునని చెప్పారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో కొనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ అమలు జరగడం లేదని మంత్రి స్పష్టం చేశారు. క్రైస్తవుల ఆత్మగౌరవాన్ని మరింతగా పెంపోందించే విధంగా ఉప్పల్‌లో రెండు ఎకరాల భూమిలో 'క్రిస్టియన్ భవన్' నిర్మాణం కోసం పది కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, ప్రతినిధులు జోయెల్, రిచర్డ్, సురేష్‌మనోహరన్, ఆశీర్వాదం, పురుషోత్తం, అనిల్‌కుమార్, హేమలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

## మార్చిలో భారత్‌జోడో అండర్ 19 క్రికెట్ టోర్నీ

### బిసిసిఐ జిఎస్ పదవికి జైషా తక్షణమే రాజీనామా చేయాలి: విహెచ్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 31 ప్రభాతవార్త:** ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర విజయవంతం అయిన సందర్భాన్ని పురస్కరించుకుని మార్చిలో భారత్ జోడో క్రికెట్ అండర్ 19 టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఎల్‌డి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతం అయ్యిందని, దేశవ్యాప్తంగా ప్రజలనుంచి అపూర్వ స్పందనలభించిం దన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా కుమారుడు జైషా బిసిసిఐ జనరల్ సెక్రటరీగా మూడేళ్ళపాటు పదవి కాలం ముగిసినప్పటికి ఇంకా పదవిలో కోనసాగుతున్నారని ఆరోపించారు. గత ఏడాది సెప్టెంబరు 30 నాటికి పదవి కా లం ముగిసందన్నారు. లోథా కమిటీ నిబంధనల్ని బిసిసిఐ పాటించడం లేదని విమర్శించారు. జైషా పదవి కాలం ముగిసినా బిసిసిఐలో వివాదాలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలనే కుంటి సాకుతో ఇంకా కోనసాగడం సరైన పద్దతి కాదని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని హనుమంతరావు డిమాండ్ చేశారు. జైషా బిసిసిఐ ఎన్నికల్లో తిరిగి ఎన్నికైతే తమకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయనకు నిజంగా బలం ఉంటే ఎన్నికలకు వెళ్ళాలని, వాళ్లచేతుల్లో అధికారం ఉందని ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని హనుమంతరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట వాసులకు ఆధునిక సదుపాయాలతో స్విమ్మింగ్‌పూల్

## - అంతర్జాతీయ పోటీల్లో విజేతలైన జగ్గయ్యపేట స్విమ్మర్లు యువతకు ఆదర్శం : మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘువేంద్ర

**జగ్గయ్యపేట, జనవరి 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణవాసులకు ఆధునిక సదుపాయాలతో స్విమ్మింగ్‌పూల్‌ను అతి త్వరలో అందించనున్నట్లు జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రకటించారు. విశేషమైన పరిశ్రమ, సాధనచేసి అంతర్జాతీయ వేదికపై విజయదుంధుభి మోగించిన జగ్గయ్యపేట స్విమ్మర్ల స్ఫూర్తి యువతకు ఆదర్శమని పేర్కొంటూ మున్సిపల్ ఉక్కు కళావేదికపై ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ ఈతల పోటీల్లో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ అతి త్వరలో పట్టణంలోని స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులో తేనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తోడ్పాటుతో శాప్ యంత్రాంగం నుండి ఈమేరకు అనుమతులను పొందినట్లు వెల్లడించారు. మున్సిపాల్టీ ఆధ్వర్యంలో శాప్ పర్యవేక్షణలో స్విమ్మింగ్‌పూల్‌ను నియమ, నిబంధనలు, రక్షణ-శిక్షణలను కార్యాచరణలోకి తెచ్చేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు. కాగా సభలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, ఏనుగుల సీతరావమ్మ, రాయపూడి నీహారిక, పి రమాదేవి, సిహెచ్ మోహనరావు, వై రామారావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 66వ స్కూల్ గేమ్స్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ నిర్వాహక బృంద ప్రతినిధులు గంటా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, గేమ్స్ నిర్వహణ సభ్యులు, కౌన్సిలర్ పి రోశయ్య, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకృష్ణ, చిరంజీవి, వెయిట్ లిఫ్టింగ అబ్జర్వర్ నాగశిరీష, శ్రీదేవి, వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నుపాటి వజీర్, దామోదరం, రమేష్, చీఫ్ కోచ్‌లు సతీష్, వెంకటేశ్వరరావుర, బాబు శ్రీనివాసరావు, బియ్యాల రామారావు, రమేష్, నాగమణి, జగదీశ్వరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట స్విమ్మర్లను అభినందించి సత్కరిస్తున్న జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, ఇంటర్నేషనల్ వెయిట్‌ప్రవర్ లిఫ్టింగ్ విజేత గంటా వెంకటేశ్వర్లు, వ్యాయామశాఖ ఉపాధ్యాయ బృందం.

# ఎసిబికి చిక్కిన ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి

## రూ.2.25లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



పట్టుబడిన ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి కిరణ్‌కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం ఓ ప్రయివేట్ ఏజెన్సీ నుంచి రూ.రెండు లక్షల 25వేలు లంచం తీసు కుంటూ అవినీతి నిరోధకశాఖ వలలో పడ్డ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వ్యవహారం ఆదిలాబాద్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివ రాల్లోకి వెళ్తే ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కళాశాల కేర్ యూనిట్‌లో 24 మంది ఔట్‌సో ర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం దుర్గం లేబర్ ఎస్సీ కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి ఆదిలాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు మూడు లక్షలు డిమాండ్ చేశారు. ఇందుకోసం దుర్గం ఏజెన్సీ యజమాని దుర్గం శేఖర్2.25లక్షల రూపాయల లంచం ఇవ్వడానికి ఒప్పం దం కుదుర్చుకున్నారు. లంచం కోసం వేధిస్తున్న సంఘటనపై దుర్గం శేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మంగళవారం జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో పక్కావ్యూహం ప్రకారం రూ.2.25లక్షల నగదు జిల్లా ఎంప్లా యిమెంట్ అధికారి కిరణ్‌కుమార్‌లకు లంచం ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉపాధి కార్యాలయంలో ఇంత పెద్ద మొత్తంలో లంచం తీసుకోవడం చర్చనీయాం శంగా మారింది. ఎంప్లాయిమెంట్ అధికారి కిరణ్‌కుమార్, జూనియర్ ఎం ప్లాయిమెంట్ అధికారి విజయలక్ష్మీ మధ్యవర్తిగా ఉన్న రిమ్స్ జూనియర్ అసి స్టెంట్ తేజలపై వెంటనే కేసు నమోదు చేసుకొని నిందితులను కరీంనగర్ జిల్లా ఏసీబీ కోర్టుకు తరలించారు. ఏసీబీ దాడుల్లో డీఎస్పీ భద్రయ్యతో పాటు ఇన్స్ పెక్టర్ రవీందర్‌రెడ్డి, జానిరెడ్డి, తిరుపతి, సునీల్‌కుమార్ ఉన్నారు.

# నేటితో ఉపాధ్యాయుల బదలీల దరఖాస్తు గడువు ముగింపు

## మంగళవారం సాయంత్రం వరకు 63వేల దరఖాస్తులు

### రేపటితో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యా యుల బదలీలకు దరఖాస్తుల ప్రక్రియ నేటి(బుధవారం)తో ముగియనుంది. గత నెల 28 నుంచి ఉపాధ్యాయుల బదలీల కోసం దరఖాస్తులను స్వీకరి స్తున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌లో భాగంగా దరఖాస్తులను 30 వరకు స్వీకరించాలని నిర్ణయించారు. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటున్న నేపథ్యంలో సర్వర్‌లో సమస్యలు తలెత్తడంతో దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజుల సమయం పొడి గించడంతో నేటి వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంగళవారం సాయంత్రంవరకు రాష్ట్ర వ్యాప్తంగా 63వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికా రులు ప్రకటించారు. ఉపాధ్యాయుల బదలీలకోసం సమర్పించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈప్రక్రియ ఫిబ్ర వరి 2వరకు కొనసాగనుంది. ఇప్పటివరకు 63 వేల దరఖాస్తులు వచ్చాయని, నేడు కూడా దరఖాస్తులకు అవకాశం

# బాలుడి జీవితాన్ని చిదిమేసిన మైనర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్

**హైదరాబాద్ (హయత్‌నగర్),జనవరి 31 ప్రభాతవార్త:** మైనర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ బాలుడి జీవితాన్ని చిదిమేసింది. బాలుడు సైకిల్‌పై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన బైక్ సైకిల్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందాడు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.... నాగోలు ఇంద్రప్రస్త కాలనీకి చెందిన ముదుగంటి సురేందర్‌రెడ్డి, స్వర్ణలక్ష్మిలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వారు కొన్నేళ్ల పాటు న్యూజిలాండ్‌లో ఉన్నారు. వారికి కుమార్తె శ్రీజ, కుమారుడు సాయిశ్రీశాంత్‌రెడ్డి(13) ఉన్నారు. కొంత కాలం పాటు పిల్లలను అక్కడే చదివించినా ఐదేళ్ల క్రితం స్వదేశానికి వచ్చి ఇక్కడే ఉంటూ పిల్లలను కూడా ఇక్కడే చదివిస్తున్నారు. సాయి శ్రీకాంత్‌రెడ్డి సాగర్ రింగురోడ్డు సమీపంలోని అక్షర స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు సాయి శ్రీశాంత్‌రెడ్డి మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఇందు అరణ్య ఎదురుగా ఉన్న కొత్తరోడ్డులో సైకిల్ తొక్కడానికి వెళ్లారు. రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన 17 ఏళ్ల యువకుడు మరో యువకుడితో కలిసి బైక్‌పై అతివేగంగా వెళ్తూ సాయిశ్రీశాంత్‌రెడ్డి సైకిల్‌ను వెనుకనుంచి బలంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో సాయి శ్రీశాంత్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా... సమాచారం అందుకున్న శ్రీశాంత్‌రెడ్డి తండ్రి అతన్ని సొంత కారులో కామినేని ఆసుపత్రికి తరలించారు. కాగా... అతను చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటిన తరువాత 1.55 గంటలకు మృతిచెందాడు. సాయిశ్రీశాంత్‌కు ధ్వంద్వ పౌరసత్వం ఉంది. తల్లిదండ్రులకు న్యూజిలాండ్ పౌరసత్వం ఉండడంతో పిల్లల చదువుకోసం వంతుల వారిగా నగరంలో ఉంటున్నారు. ప్రస్తుతం స్వర్ణలక్ష్మి న్యూజిలాండ్‌లో ఉన్నారు. ఆమె బుధవారం ఉదయానికి నగరానికి వచ్చిన తరువాత బాలుడి అంత్యక్రియలు జరుగనున్నాయి. ప్రమాదంలో బైక్‌నడుపుతున్న యువకుడితో పాటు వెనుకకూర్చున్న వ్యక్తి సైతం గాయాలపాలవగా... వారు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బైక్‌నడుపుతున్న యువకుడిపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు బైక్‌ను ఇచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

**బైక్ రైడింగ్ చిత్రీకరణ కారణంగా ...**

ఇందు అరణ్య ఎదురుగా కొత్తగా వేసిన రోడ్డు విశాలంగా ఉంటుంది. అటుగా వాహనాల రద్ధీకూడా తక్కువగా ఉం టుంది. దీంతో ఆరోడ్డులో తరుచుగా అసాంఘీక కర్యాకలాపాలు కొనాసాగు తున్నాయన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. బైక్‌లతో అటువైపు రేసింగులు కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో మైనర్లు ఆదివారం సాయంత్రం మద్యం తాగి వాహనాలపై వేగంగా వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సదరు రైడింగ్‌ను చిత్రీకరిచండం చేస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో బైక్‌ను నిర్లక్ష్యంగా నడిపి సైకిల్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది.

# విద్యుత్ బకాయిలు రూ.3,441.78 కోట్లను చెల్లించండి

## తెలంగాణ డిస్కంలపై ఎపి విద్యుత్ ఉత్పత్తి సంస్థ

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** విద్యుత్ బకాయిల కింద 3,441.78 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పిటీషన్‌లో బకాయిలను క్లియర్ చేయడంలో తెలంగాణ విద్యుత్ సంస్థల వైపు నుండి విపరీతమైన జాప్యం జరిగిందని దీని ఫలితంగా గత ఏడేళ్లలో దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు బకాయిలు పెరిగాయని పేర్కొంది. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన 3,441.78 కోట్ల రూపాయల బకాయిల్లో అసలు మొత్తానికి సంబంధించి ఎలాంటి వివాదం లేదని ఎపి విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్‌కో) అధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి ఉన్నతాధికారులు ఒక ఒప్పందంపై సంతకం చేశారని, దీని ఆధారంగా అసలు మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. 3,411.78 కోట్ల రూపాయల అసలు బకాయిపై 15 శాతం వార్షిక వడ్డీ రేటు విధిస్తున్నందున ఆలస్య చెల్లింపు చార్జీలు ఇప్పటికి సుమారు 4 వేల కోట్ల రూపాయలకు పెరిగాయని ఎపి జెన్‌కో పేర్కొంది. అసలు మొత్తం చెల్లించడంలో జాప్యం, ఎక్కువ ఆలస్య చెల్లింపు చార్జీలు ఇవన్నీ తెలంగాణ విద్యుత్ సంస్థలపై మరింత ఆర్థిక భారాన్ని కలిగిస్తోందని తెలిపింది. అంతేకాకుండా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి విద్యుత్ ఉత్పత్తి, మరియు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు సరఫరా చేయడానికి తీసుకున్న రుణాన్ని గూర్చి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ప్రస్తావించింది. ఇందు కోసం తాము రుణాలు తీసుకొచ్చిన ఫైనాన్షియర్లకు 11.5 శాతం చొప్పున నెలవారీ చక్రవడ్డీని చెల్లించాల్సి ఉంటుందని ఎపి జెన్‌కో తెలిపింది.

దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కనీసం అసలు మొత్తాన్ని క్లియర్ చేస్తే రుణ దాతలకు చెల్లించాల్సిన బకాయిలను క్లియర్ చేయడానికి తమకు ఎంతో సహాయం చేసినట్లవుతుందని తెలిపింది. కాగా తెలంగాణ విద్యుత్ బకాయిల విచారణ విషయమై ఈ నెల మొదటి వారంలో హైకోర్టులో మూడు సార్లు జాబితా చేయబడినప్పటికీ సమయాభావం కారణంగా విచారణ వాయిదా పడింది.

# హైదరాబాద్‌లో ఆలస్యం కానున్న కొత్త జోన్ల ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలో కొత్తగా ఏర్పాటైన రెండు శాంతి భద్రతల జోన్‌ల ప్రారంభం ఆలస్యం కానుంది. ఇప్పటికే వున్న తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, మధ్య మండలాలతో పాటు తూర్పు..దక్షిణ మండలం, దక్షిణ..పశ్చిమ మండలాల పేరిట రెండు శాంతి భద్రతల మండలాలను సర్కారు ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ మండలాలకు ఇద్దరు డిసిపి స్థాయిలో గల ఇద్దరు డిసిపిలను నియమించడం విదితమే. వీరిద్దరు సిటీ కమిషనర్ ఆనంద్‌కు రి పోర్టు కూడా చేశారు. ఇద్దరు ఐపిఎస్‌లు విధుల్లో చేరడంతో సాంకేతికంగా ఈ జోన్ల ప్రారంభమైనట్లుగానే చెప్పాలి. కాని వాస్తవంలో నెలకొన్న మౌలిక వసతుల లేమి, కార్యాలయాల ఏర్పాటు వంటి అంశాల నేపథ్యంలో ఈ రెండు జోన్లు ఇంకా ప్రారంభం కాలేదు. ఇందులో తూర్పు..దక్షిణ మండలం పాతబస్తీలోని సైదాబాద్ వద్ద గల ఐఎస్ సదన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఇదివరకే నిర్ణయం తీసుకున్నారు. తూర్పు, దక్షిణ మండలాల పరిధుల్లోని కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి ఈ జోన్‌ను ఏ ర్పాటు చేస్తుండడం తెలిసిందే. అయితే ఐఎస్ సదన్ వద్ద డిసిపి స్థాయి విధులు నిర్వహించేందుకు వీలుగా కార్యాలయం ఏదీ లేకపోవడంతో కార్యాలయం ప్రారంభంపై అధికారులు వెనక్కు తగ్గారు. ఇదే ప్రాంతంలో గల సంతోష్ నగర్ ఎసిపి కార్యాలయాన్ని తూర్పు..దక్షిణ మండల జోన్ కార్యాలయంగా మార్చే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించినా సాంకేతికంగా ఇది కుదరలేదు. దీంతో తూర్పు..దక్షిణ మండల జోన్ కార్యాలయ ప్రారంభ వాయిదా పడింది. ఒకవేళ ఈ జోన్ కోసం తగిన కార్యా లయం అందుబాటులో లేకుంటే ఐఎస్ సదన్ పరిసరాలలో బల్దియా, రెవెన్యూ విభాగాల భవనాలలో తాత్కాలికంగా దీనిని ఏర్పాటు చేసే అవకాశాన్ని అధికారులు పరి శీలిస్తున్నారు. దీనిపై నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకునే వీలుంది. అప్పటి వరకు పురాని హావేలిలోని దక్షిణ మండల డిసిపి కార్యాలయంలోనే ఈ జోన్ విధు లు నిర్వహించే వీలుందని తెలుస్తోంది. ఈ జోన్ విషయం ఇలావుంటే దక్షిణ..పశ్చిమ మండల జోన్ విషయంలోనూ ఇం కా స్పష్టత రాలేదు. వాస్తవానికి ఈ జోన్ ప శ్చిమ, మధ్య మండలాల పరిధుల్లోని కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి ఏర్పాటు చేస్తుండడం విదితమే. ఈ జోన్ కార్యాలయాన్ని మొహదీపట్నం చౌరస్తాలో నూతనం గా నిర్మిస్తున్న హుమాయూన్ నగర్ పోలీసు స్టేషన్ బడా బంగళాలలో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. అయితే ఈ భవనం ఇంకా పూర్తి కాలేదు. ఇదే సమయంలో ఈ భవనం పక్కనే గల ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయాన్ని ఈ జోన్ కోసం కేటాయించాలని అనుకున్నా శాంతి భద్రతల కోణంలో ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయం ఇక్కడ వుండడమే మంచిదని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ జోన్ కార్యాలయం ఏర్పాటుపైనా ఇంకా స్పష్టత రాలేదు. ఈ జోన్ కార్యాలయం మొహదీపట్నం ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనువైన సర్కారీ భవనం కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

# 100 శాతం దాటిన యాసంగి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సాగు 100 శాతం దాటింది. రాష్ట్ర వ్యాప్తంగా 47,85,513 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, 106.58 శాతం మేర 51,00,446 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 33,53,921 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను, 113.14 శాతం చొప్పున 37,94,492 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం కంది, మొక్కజొన్న, వరి తదితర ఆహార ధాన్యాలు 110.45 శాతం చొప్పున 47,82,235 ఎకరాల్లో సాగయ్యాయి. జొన్న 85,867 ఎకరాలు, మొక్కజొన్న 4,89,876 ఎకరాల్లో, శెనగలు 3,45786 ఎకరాల్లో సాగయ్యాయి.

అయితే వేరుశెనగ, సన్‌ఫ్లవర్ తదితర ఆయిల్ పంటల సాగు మాత్రం 68.72 శాతంగా 2,69,326 ఎకరాల్లో వేశారు. వేరుశెనగ 2,20,055 ఎకరాల్లో, సన్‌ఫ్లవర్ 18,972 ఎకరాల్లో వేశారు. ఇక రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 4,60,542 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు.

# ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తూ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మగళవారం ఒక ప్రకటనలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు మంగళవారంతో గడువు ముగిసిందని సంస్థ అధికారులు తెలిపారు. ఈ గడువును ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకూ పొడిగించినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దగ్గరలోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో సంప్రదించాలని సూచించారు.

# ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఆర్టీసీ విజిలెన్స్ విభాగం ఎస్పీగా డాక్టర్ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం విధులు చేపట్టారు. ఇప్పటి వరకూ ములుగు ఎస్పీగా పనిచేసిన ఆయన్నుఇటీవల ఐపీఎస్‌ల బదిలీల్లో ఆర్టీసీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంస్థ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు- 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,505 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4112 మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,84,00, 499 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,369మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 25కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# అదానీ గ్రూప్ ఆస్తులు, లావాదేవీలపై సుప్రీంకోర్టులో విచారణ జరిపించాలి

## ప్రజలకు నిజా నిజాలు తెలియజేయాలి

### సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** అదానీ గ్రూప్ ఆస్తులు, లావాదేవీలపై సుప్రీంకోర్టులో విచారణ చేపట్టాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్ దొడ్డిదారిన నిధులను తరలిస్తుందని, మూల ధనాన్ని ఎక్కువ చేసి చూపించిందని హిండెన్‌బర్గ్ అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ తరపున గుట్టురట్టు చేశారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర గుర్తు చేశారు. దిక్కుతోచని అదానీ జాతీయవాదం పేరుతో తన డొల్లతనానిన కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదాని సంస్థ మోడీ కనుసన్నల్లో ఉండటంతో కార్పొరేట్ వ్యవహారాలు చూసే ఈడీ, సెబీ, ఆర్‌బీఐ నిమ్మకుండటంతో అదానీ దోపిడీకి అంతులేకంఉడా పోయిందన్నారు.

పరిశోధన సంస్థ ఆరోపణలపై నిజానిజాలు తేల్చడానికి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సంబంధిత మంత్రిత్వ శాఖలన్నింటినీ కలుపుకుని ఒక ఉన్నతస్థాయి బృందాన్ని ఏర్పాటు చేసి.. అదానీ గ్రూప్ ఆస్తులు.. లావాదేవీలపై పారదర్శకంగా విచారణను జరిపించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ వ్యవహారమంతటికీ కేంద్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించి ఆ గ్రూప్ డొల్లతనాన్ని బయటపెట్టి ఇలాంటి ఆర్థిక దోపిడీ పద్ధతులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# త్వరలో పిఆర్‌సి ప్రకటిస్తాం: మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు త్వరలోనే పిఆర్‌సిని ప్రకటిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విద్యుత్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ ఎన్.శివాజీ నేతృత్వంలో టిఈఈజేఏసీ ప్రతినిధులు మంగళవారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిశారు. విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సి ఇప్పటికే పది నెలలు ఆలస్యం అయిందని, వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని మంత్రిని కోరారు. పిఆర్‌సి కోసం చిన్న ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులతో పాటు విద్యుత్ ఉద్యోగులు ఎదురు చేస్తున్నారని మంత్రికి తెలిపారు. పిఆర్‌సితో పాటు ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌కు మార్పు, హెచ్ఆర్ఏ, ఇటీవల తెలంగాణ ట్రాన్స్‌కో ,జెన్‌కోలో 166మంది ఇంజనీర్ల రివర్షన్ విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జేఏసీ ప్రతిని ధులతో మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ఇంజనీర్లకు ఒక్కరికి కూడా అన్యాయం జరగన్వీమని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలస్యం అయినాసరే అశించిన పిఆర్‌సి ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. రివర్షన్ వచ్చిందని ఆందోళన అవసరం లేదని, కొంత ఆలస్యమైనా వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలపై సిఎండీ ప్రభాకర్‌రావుతో చర్చించి ,ఇద్దరం కలిసి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసినవారిలో టిజాక్ కన్వీనర్‌శివాజీ, రామేశ్వరయ్యశెట్టి, మాతంగి శ్రీనివాస్, ఆరోగ్యరాణి, నాజర్ షరీఫ్, తుల్జారాంసింగ్, సురేందర్‌రెడ్డి, తిరుపతయ్య, కరెంట్‌రావు, కార్తీక్ ,భాస్కర్ మాధవి, బాలాజీ, అంజన్‌రెడ్డి, పున్నానాయక్, ప్రవీణ్‌కుమార్, రాములు, యూసుఫ్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్వర్‌డ్డికి వినిపత్రం ఇస్తున్న జేపీసీ కన్వీనర్ శివాజీ, రామేశ్వరయ్యశెట్టి తదితరులు

# నాచురల్‌స్టార్ నాని చిత్రం ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని 30వ చిత్రానికి నూతన దర్శకుడు శౌర్యున్ దర్శ కత్వం వహించనున్నారు.. మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందంర్‌రెడ్డి తీగల, మూర్తి కెఎస్ ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై భారీఎత్తున, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో



నిర్మించనున్నారు.. ఈ సినిమా మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ముహూర్తం షాట్‌కు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా, అశ్వినీదత్ కెమెరా సిచ్చాన్ చేశారు.. బుచ్చిబాబు, కిషోర్ తిరుమల , హను రాఘవపూడి, వశిష్ట, వివేక్ ఆత్రేయ కలిసి తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.. అంతకుముందు విజయేంద్ర ప్రసాద్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి మేకర్ స్‌కు స్క్రిప్టును అంద జేశారు.. పలాస కరణ్‌కుమార్, గిరీష్ అయ్యర్, దేవకట్టా, చోటాకె నాయుడు, సురేష్‌బాబు, దిల్‌రాజు, 14 రీల్స్ గోపీ రామ్ ఆచంట, ఎకె అనిల్ సుంకర, మైత్రి రవి, డివివి దానయ్య, స్రవంతి రవికిశోర్, కెఎస్‌రామారావు, సాహుగారపాటి, ఏషియన్ సునీల్, అభిషేక్ అగర్వాల్, నిహారిక కొణిదెల, కళ్యాణ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది..మృణాళ్ ఠాకూర్ ఈ చిత్రంలో నానికి జోడీగా నటించనున్నారు. కొంతమంది ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. సాన జాన్ వర్గీస్ ఐఎస్‌సి డిఓపీగా, హృదయం ఫేమ్ కంపోజర్ హీషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిచనున్నారు

# దళపతి విజయ్ మూవీలో సంజయ్ దత్

దళపతి విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో7 స్క్రీన్ స్టూడియో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు.. మాస్టర్, వారసుడు వంటి బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత మూడవ సారి విజయ్‌తో కలిసి ప్రొడక్షన్ హౌస్ చేస్తున్న ఈచిత్రానికి దళపతి 67





అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. మాస్టర్‌తోమాసీవ్ సక్సెస్ అందుకున్న విజయ్, లోకేష్ కనగరాజ్ కలయికలో వస్తున్న రెండో ప్రాజెక్టు ఇది.. లలిత్ కుమార్ నిర్మించారు.. జగదీష్ పళనిసామి సహనిర్మాత.. జనవరి 2న ప్రారంభమైన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ క్రేజీ ప్రాజెక్టులోచేరారు.. ఈచిత్రంలో భాగం అయినందుకు ఆనందం వ్యక్తంచేశారు.. దళపతి 67 వన్ లైనర్ విన్నపుడే ఈచిత్రంలో భాగం అవుతానని తెలుసు, ఈ ప్రయాణాన్ని ప్రారంభించినందుకు చాలా థ్రిల్‌గా ఉందన్నారు. ఈసినిమాలో ప్రియా ఆనంద్ కూడ భాగం కానుంది.. ఈచిత్రంలో అద్భుతమైన తారాగణం, టీంతో కలిసిపనిచేయటానికి ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి రామ్‌కుమార్‌బాలసుబ్రమణియన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# 10న వస్తున్న 'అల్లంత దూరాన'

గతంలో బాలనటుడిగా , ఆతర్వాత హీరోగా రాణిస్తున్న విశ్వకార్తికేయ తాజాగా నటించిన సినిమా అల్లంత దూరాన.. ఇందులోఆయనకు జోడీగా ప్రముఖ నటి ఆమని మేనకోడలు హ్రితక శ్రీనివాస్ నాయికగా నటించింది... చలపతి పువవ్వల దర్శకత్వం వహించారు. ఆర్‌ఆర్‌క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై శ్రీమతి కోమలి సమర్పణలో నిర్మాత ఎన్.చంద్రమోహనరెడ్డి తెలుగు, తమిళ భాషల్లో నిరి ్మంచిన ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది... ఫిబ్రవరి



10న ఈసినిమాను విడుదల చేయనున్నారు. కథ కథనాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తీసిన సినిమాగా చెప్పారు.. హైదరాబాద్‌తోపాటు కార్వేటినగరం, పుత్తూరు, తిరుపతి, ఆర్‌కెవి పేట, కేరళ, తదితర ప్రాంతాల్లో షూటింగ్ చేశామని తెలిపారు. తెలుగుతోపాటు కొందరు ప్రముఖ తమిళ నటీనటులు నటించారన్నారు. చిత్ర దర్శకుడు చలపతి పువ్వల మాట్లాడుతూ, ఫీల్‌గుడ్ లవ్ స్టోరీ అన్నారు..చాలా క్వాలిటీగా చిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. హీరో విశ్వకార్తికేయ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రంలో నటించటం తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# 'పొన్నియిన్ సెల్వన్ -2' అప్‌డేట్



ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన చిత్రం పొన్నియిన్ సెల్వన్. థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది..ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈచిత్రం తమిళనాట ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రెండో భాగంపై తాజాగాయూనిట్ ఒక ప్రకటన చేసింది.. పొన్నియిన్ సెల్వన్2 ఏప్రిల్ 28న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో విక్రమ్ , కార్తీ, ఐశ్వర్యరాయ్ బచ్చన్, జయం రవి, త్రిష, ఇతరులు ప్రధానపాత్రల్లో నటించారు. ఈ ఎపిక్ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. పొన్నియిన్‌సెల్వన్ 1 కూడ ఇదే ఫార్మాట్‌లోవిడుదల అయ్యింది. మద్రాస్ టాకీస్‌తో కలిసి లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ పాన్‌ఇండియన్‌కు ఆస్కార్ విజేత, సంగీత దర్శకుడు ఎఆర్‌రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

# 'గ్యాంగ్‌లీడర్' రీరిలీజ్ డేట్



మెగాస్టార్ చిరంజీవి తాజాగా వాల్తేరు వీరయ్య విజయంలో ఉన్నారు.. బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షంకురుస్తుందనే సంగతి తెలిసిందే..కాగా లేటెస్ట్ టాలీవుడ ట్రెండ్‌లో మెగాస ్టర్‌ఆల్‌టై బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాల్లో ఒకటైన గ్యాంగ్‌లీడర్ చిత్రం రీరిలీజ్‌కు డేట్ ఫిక్స్‌చేసుకుంది.. ఈఏడాది ఫిబ్రవరి 11న గ్రాండ్‌గా విడుదల కాబోతున్నట్టుతెలుస్తోంది. మెగాస్టార్ కెరీర్‌లో తన మాస్‌ని మరో లెవల్లో చూపించిన సినిమా ఇది.. అందుకే దీనికి మెగా ఫ్యాన్స్‌లోఓ ప్రత్యేక స్థానం ఎపుడూ ఉంటుంది.. ఈచిత్రంలో విజయశాంతి హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే..

# స్టార్ డైరెక్టర్ వారసుడు పుట్టాడు..



దక్షిణాది స్టార్ డైరెక్టర్లలో ఒకరైన అట్లీ.. రాజా రాణి, మెర్సల్ , తేరి, బిగిల్ వంటి కొన్ని భారీ బ్లాక్‌బస్టర్లను అందించటంతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. 2024లో ప్రియాను వివాహం చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రియా గర్భం గురించి శుభవార్త తెలిపారు. తాజాగా అట్లీ తన సోషల్‌మీడియా ప్రొఫైల్‌కు వెళ్లి ,వారికి మగబిడ్డ పుట్టాడని గుడ్‌న్యూస్ ప్రకటించారు. ప్రపంచంలో ఇలాంటి అనుభూతి మరెక్కడా లేదని, పేరెంట్ హుడ్‌యొక్క కొత్త ఉత్తేజకరమైన సాహసం ఇవాళ ప్రారంమైందని ఆయన పేర్కొన్నారు.వర్క్ ఫ్రంట్‌లో, అట్లీ తదుపరిది బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్‌తో చిత్రానికి జవాన్ అని పేరు పెట్టారు. ఈచిత్రం జూన్ 2న పాన్‌ఇండియామూవీగా విడుదల కానుంది.. ఈచిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# నందమూరి కళ్యాణ్‌రామ్ అమిగోస్‌లో బాలయ్య మూవీ సాంగ్ రీమిక్స్‌సాంగ్

డిఫరెంట్ చిత్రాలు, విలక్షణమైన పాత్రల్లో నటిస్తూ తనకంటూ ఒ్రపత్యేక గుర్తింపుసంపాదించుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంతో నటించినచిత్రం అమిగోస్.. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని,వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న భారీగా విడుదలకానుది.. ఈసినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగాసాగుతున్నాయి.. ఇప్పటికే విడుదలైన అమిగోస్ మూవీ టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. మంగళవారం ఈసినిమా నుంచి సెకండ్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది..నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ధర్మక్షేత్రం చిత్రంలో మంచి మెలొడీగా ఉన్న ఎన్నో రాత్రు లొస్తాయిగానీ.. సాంగ్‌కు ఇది రీమిక్స్ సాంగ్.. ధర్మక్షేత్రంలోని ఈపాటను ఎస్పీబాలు ఆలపించారు.. యాధృచ్ఛికంగా ఇపుడు అదే పాటకు రీమిక్స్ సాంగ్‌నుకూడ ఆయనతనయుడు చరణ్ ఆలపించారు. ఈ వీడియోసాంగ్ కళ్యాణ్‌రామ్, అషికా రంగనాధ్ మధ్య సాగే బ్యూటిఫుల్ రొమాన్స్‌ను చక్కగా ఎలివేట్ చేస్తోంది.. చక్కటి ట్యూన్‌కు తగ్గ సాహిత్యం విజువల్స్ ఆడియెన్స్ కళ్లకు ట్రీట్‌లాగా ఉంది.. శాండిల్‌వుడ్‌బ్యూటీ ఆషికా రంగనాద్ ఈ మెలొడీ మ్యూజిక్‌లోమరింత అందంగా కన్పిస్తుంటం.. కళ్యాణ్‌రామ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. బెస్ట్ సాంగ్స్ ప్లే లిస్ట్‌లో ఈ రీమిక్స్ సాంగ్ స్థానందక్కించుకుంటుందనటంలో సందేహం లేదు. జిబ్రాన్ సంగీతం అందించారు. ఫిబ్రవరి 10 ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు ఈచిత్రంరాబోతోంది.

# వరల్డ్ ప్రీమియర్‌కు రెడీ



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో హరి హరీష్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్‌థ్రిల్లర్ యశోద... ఉన్ని ముకుందన్, మురళి శర్మ, వరలక్ష్మీశరత్‌కుమార్, రావు రమేష్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం గతఏఆది థియేటర్లలో విడుదలై సూపర్ హిట్ అయ్యిది. ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. అయితే ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అలరించటానికి సిద్ధమైంది.. ఈచిత్రం ఈటీవి తెలుగులో ఆది వారం సాయంత్రం ప్రసారం కానుం దని తెలిపారు. శ్రీదేవిమూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.

# 'ఊహకు అందనిది' ప్రారంభం

రంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రముఖ నేపథ్య గాయని చిత్ర పాడిన శ్రీ రాముడా , ఈశ్వరుడా అనే పాట రికార్డింగ్‌తో ఎంఎన్‌ఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎంతో గ్రాండ్‌గా ప్రారంభమైన నూతన చిత్రం ఊహకు అందనిది... ఈసినిమాను భారీ బడ్జెట్ తరహాలో హైగ్రాఫిక్స్‌తోపాటు అత్యంత హైటెక్నికల్ వాల్యూస్ కలిగిన నిర్మాణ విలువలతో నిర్మింబచోతున్నారు.. ఈసినిమా టైటిల్ చదివినపుడు టైటిల్‌లోనే సినిమా బా ్యగ్రౌండ్ లైన్ ఎవరి ఊహకు అందరు అనే కాన్సెప్ట్‌ను రివీల్



చేశారు.. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోవస్తున్న భారీ బడ్జెట్ మూవీ. అనేది అందరికీ అర్ధమవుతోంది.. నిర్మాతలు మంచి కంటెంట్‌తోతెరకెక్కిస్తున్న ఈసినిమాలో భారీ తారాగణంతోపాటు అత్యంత భారీ బడ్జెట్ సినిమాలకు ఏమాత్రం తీసిపోనివిధంగాతీస్తున్నారు.. ఏప్రిల్‌లోషూటింగ్ మొదలుపెట్టి డిసెంబర్‌లో చిత్రాన్ని పూర్తిచేసి జనవరిలో విడుదల చేయాలని యూనిట్ భావిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామన్నారు.

# స్వల్ప చికిత్స పొందుతున్నా: ఇలియానా

తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ భామగా ఇలియానా అందరికీ సుపరిచితమే..దేవదాసు మూవీతో టాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది..తొలి చిత్రంతోనే మంచి విజయం అందుకుంది.. ఆ తర్వాత పెద్ద దర్శకులు, స్టార్ హీరోల సరసన కూడ నటించి మెప్పించింది.. తెలుగు, తమిళ,





హిందీ భాషల్లో పలుచిత్రాలు చేసింది.. విఫషయానికొస్తే తరచూ సోషల్‌మీడియా అకౌంట్స్‌ద్వారా అభిమానులకు టచ్‌లో ఉండే ఈభామ ఇటీవల కొంత అనారోగ్యం కలిగిందని, అందువల్ల తనకు డాక్టర్లు ట్రీట్మెంట్ ఇస్తున్నారని సెలైన్‌పెట్టి ఉన్న ఫొటోను షేర్ చేసింది.. తనకు పెద్దగా ప్రమాదమేమీ లేదని త్వరలోనే కోలుకుంటున్నట్టు తెలిపారు. ఇక అది చూసిన పలువురుఅభిమానులు ఆమెకు ఏమైందో అని ఆందోళన చెందారు. పెద్దగా ప్రమాదం ఏదీ లేదని తెలియటంతో ఆమె త్వరగా కోలుకోవాలని సంతోషంగా తిరిగి రావాలని కామెంట్లు పెడుతున్నారు.

# బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం

షారూఖ్‌ఖాన్ హీరోగాదీపికా పడుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్‌ఫిలింస్ బ్యానర్‌పైరూపొందిన భారీ మూవీ పఠాన్.. సిద్దార్ధ ఆనంద్ తెరకెక్కించిన ఈమూవీలో జాన్‌అబ్రహం నెగటివ్ రోల్ చేశారు. ఇక ఇటీవల విడుదలైన పఠాన్ మూవీ ఫస్ట్‌డే షో నుంచి ఫ్యాన్స్, ఆడియెన్స్ నుంచి సూపర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఇంకా అనేక ప్రాంతాల్లో కలెక్షన్లు అదరగొడు తోంది.. షారూఖ్ కెరీర్‌లోనే కాకుండా ఇటీవల రిలీజ్ అయిన పలు భడా మూవీస్ కలెక్షన్లు రికార్డులను సైతం బద్దలు కొడు తోందని మేకర్స్ తెలిపారు. సోమవారం ఈమూవీ రూ.25.5 కోట్లు నెట్ కలెక్షన్లను సొంతంచేసుకుందని పేర్కొన్నారు. మొత్తంగాచూస్తే రూ.296.5 కోట్ల నెట్ కలెక్షన్ రాబట్టి రూ.300 కోట్లకు చేరువు అవుతోంది. ఈచిత్రంలో సల్మాన్‌ఖాన్ ఒక క్యామియో పాత్రలోనటించారు.



# చీరె కట్టులో చిట్కాలు

మిగతా వేడుకలు ఎలాగున్నా.. పండగ సమయంలో చీరే అందం. ఇబ్బందల్లా. ఆ రోజంతా మనకు పని హడావుడే! చీర త్వరగా కట్టాలి. అందంగా కనిపించాలి.. సౌకర్యంగా ఉండాలి.. ఎన్ని ఇబ్బందులు తప్పించుకోవాలా.. ఈ చిట్కాలు పాటించేస్తే సరి..

- కావాల్సిన పిన్నులు, బ్లౌజు, పెట్టికోట్, నగలు సహా ముందే సిద్ధం చేసుకోండి. బ్లౌజు సరిపోతోందా, ఇస్త్రీ సరిగా ఉందా అన్నవీ చూసుకుంటే ఆ రోజుకి ఇబ్బందుండదు. కొంగునీ ముందే సిద్ధం చేసుకుంటే సగం పని పూర్తవుతుంది.
- సరైన షేప్‌లో కనిపిస్తేనే చీర అందం. కాబట్టి సాధారణ పెట్టికోట్‌కి బదులుగా షేప్‌వేర్ పెట్టికోట్‌ను ఎంచుకోండి. శరీరానికి చీర అద్దినట్లుగా కనిపిస్తుంది.
- చీర కట్టేముందే చాలామంది కాస్త కిందకి కడతారు. చెప్పులు వేసినా పైకి వెళ్లినట్లుగా కనిపించకూడదని! తీరా వేసుకున్నాక కొన్నిసార్లు కింద ఈడుస్తున్నట్లు కనిపించడమో, కొద్దిగా



పైకి వెళ్లనట్లో కనిపిస్తుంటుంది. ఈ సమస్య తీరాలంటే చెప్పులు వేసుకొని చీరకట్టుకోండి.
- ముందు చీర కొనను చిన్న ముడిగా వేసి దాన్ని లోపలికి దోపి, ఆపై మిగతా ప్రక్రియను కొనసాగించండి. మీ కాళ్ల కింద పడినా, ఎవరైనా తొక్కినా జారుతుందన్న భయం ఉండదు. చీర పక్కన కుచ్చులుగా కనిపిస్తోంటేనే చూడ్డానికి బాగుంటుంది కదా! ఫిష్ కట్‌గా పిలిచే ఇది సరిగ్గా అమరాలంటే.. కుచ్చిళ్లు పెట్టగా పక్కన మిగిలిన వస్త్రాన్ని వాటి కిందగా పక్కకులాగి తిప్పినట్లుగా చేసి, ఆపై దోపితే సరి.
- సాధారణంగా కుచ్చిళ్లను చీరతో కలిపి ఒకే పిన్ను పెడుతుంటాం. అలా కాకుండా కుచ్చిళ్లన్నింటినీ కలిపి ఒక పిన్ను పెట్టండి. చివరగా చీరతోకలిపి పెడితే లాగినట్లుగా అయినా సమస్య ఉండదు. కదలకుండానూ ఉంటాయి.
- పెద్ద పనుండదు. కూర్చోవడమే అంటే ఏ చీర కట్టినా ఫర్లేదు. ఎక్కువ నడక, హడావుడి ఉంటే మాత్రం తేలికగా కదలడానికి వీలైనవి ఎంచుకోవాలి. పొయ్యి దగ్గర పని ఉంటుందనిపిస్తే వేడిని తట్టుకునేవి, చెమట చిరాకు కలిగించనివై ఉండాలి. ఇలా ఎంచుకుంటే అందంతోపాటు చీర సౌకర్యంగానూ అనిపిస్తుంది. ❑

# విశ్వ విజేతలయిన అమ్మాయిలు

క్రికెట్ అంటే అబ్బాయిలదే అనే తీరును మారుస్తున్నారు అమ్మాయిలు. తాజా అండర్-19 మహిళల ప్రపంచకప్ గెలుపే అందుకు ఉదాహరణ. ఆడపిల్లలకు.. క్రికెట్టా అన్న ప్రశ్నలకు ఆటతోనే జవాబు చెప్పారు. అందు కోసం సూటిపోటి మాటలు, అవమానాలు దాటారు. వేలెత్తి చూపినవారి చేతే చప్పట్లు కొట్టించుకుంటున్నారు. వారిలో ముగ్గురు తెలగమ్మాయిలూ ఉన్నారు.



**గెలుపుతో జవాబు...** అమ్మాయిలకు ఆటలెందుకు? క్రికెట్ అవసరమా? ఈ ప్రశ్నలన్నింటికీ తన ఆటతోనే జవాబిచ్చింది **గొంగడి త్రిష!** నాన్న రామిరెడ్డి హాకీ ఆటగాడైనా.. త్రిషని క్రికెట్‌లో ప్రోత్సహించారు. కూతురు కోసంఉద్యోగాన్నీ, సొంతూరునీ వదిలి హైదరాబాద్ మకాం మార్చారు. కూతురిపై ఆయనకున్న నమ్మకమది. దాన్ని నిజం చేస్తూ అండర్-19 ప్రపంచకప్‌లో రాణించిందీ భద్రాచలం అమ్మాయి. రోజుకు 7-8గం. సాధనకే కేటాయించే త్రిష.. ఓపెనింగ్ బ్యాటర్, లెగ్‌స్పిన్నర్. రాష్ట్రం తరఫున అండర్ 16, 19 టీమ్‌లకు ఆడిది. బిసిసిఐ నుంచి 'ఉత్తమ క్రికెటర్ పురస్కారం అందుకున్న త్రిష.. ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌పై అర్ధశతకంతో మెరిసింది. కీలకమైన ఫైనల్లో ఒత్తిడిన తట్టుకొని తన బ్యాటింగ్‌తో జట్టును ఆదుకుంది. అమ్మాయిలు మొదటి ప్రపంచకప్ సాధించడంలో పాత్ర పోషించింది. మిథాలి ధోనీలను ఆరాధించే ఈ అమ్మాయి. వాళ్లలాగే మరెందరికో స్ఫూర్తిగా నిలవాలనుకుంటోంది.

**ఆ నమ్మకం నిబెట్టాలనీ ....** నాన్న మహమ్మద్ షకీల్ నౌకాదళ అధికారి, క్రికెటర్ కూడా! ఆయన స్ఫూర్తితో ఎనిదేళ్ల వయసులో క్రికెట్‌ను ఎంచుకుంది **షబ్నమ్.** బ్యాటర్‌గా అడుగుపెట్టి పేసర్‌గా మారింది. వీళ్లది విశాఖపట్నం. చెల్లి కూడా క్రికెటరే. ఇద్దరమ్మాయిలూ ఆటలంటూ తిరుగుతోంటే చుట్టూ



ఉన్నవాళ్లు షకీల్‌ని నానా మాటలనేవారు. 'అమ్మాయిలూతేనేం.. ఎవరికీ తీసిపోర'ని నాన్న ఇచ్చే సమాధానం షబ్నమ్ మనసులో నాటుకుపోయింది. ఆయన నమ్మకాన్ని నిలబెట్టాలని ఉదయం 4.45కే సాధన మొదలుపెడుతుంది. ఫిట్‌నెస్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటోంది. తన కష్టానికి ఫలితమన్నట్లుగా ప్రపంచకప్ జట్టులో స్థానం సంపాదించింది. రెండు మ్యాచ్‌ల్లో.. మంచి వేగంతో ఆకట్టుకుంది. తనని నమ్మిన నాన్న గర్వపడేలా చేసింది. మహిళా క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్‌బౌలర్‌గా నిలవాలనుకునే షబ్నమ్ చదువులోనూ ముందే!



**నాన్న గర్వపడేలా....** మైదానంలో అడుగు పెట్టాక నా దృష్టంతా ఆటమీదే! ఆట ముగిశాకే మిగతా వాటి గురించి ఆలోచిస్తా'నంటుంది **శ్వేతా సహ్రావత్.** ప్రపంచకప్‌లో 297 పరుగులతో టాప్ స్కోరర్ తనే! అలాంటి శ్వేత గురించి టోర్నీ ముందు వరకూ ఎవరికీ తెలియదంటే నమ్ముతారా? 8 ఏళ్ల వయసులో అక్కని చూసి బ్యాట్ పట్టింది. అబ్బాయిలతో పోటీపడి ఆడుతూ కోచ్‌లను ఆకర్షించింది. అయితే వాలీబాల్, బ్యాడ్మింటన్, స్కేటింగ్‌లతోపాటుగా దీన్నీ ఆడిన శ్వేత 2016 భారత్-పాకిస్థాన్ వరల్డ్‌కప్ మ్యాచ్‌ను చూశక సీరియస్‌గా సాధన చేసింది. ఢిల్లీ జట్టులో స్థానం సంపాదించింది. ఆమెకు నాన్న సంజయ్‌తో తోడ్పాటు ఎప్పుడూ ఉండేది. తన ఆట గురించి ఆయన స్నేహితుల వద్ద ప్రస్తావించినా పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఆయన్ని అందరిముందూ గర్వంగా తలెత్తుకునేలా చేయాలనుకున్న శ్వేత ఈ వరల్డ్‌కప్‌తో అనుకున్నది సాధించింది. అండర్ 19 వైస్‌కెప్టెన్ కూడా అయిన ఈ ఢిల్లీ అమ్మాయి మహిళా క్రికెట్‌లోనే ఇప్పుడో సంచలనం!

**ఆ లక్ష్యంతో.....** 13ఏళ్ల వయసులో అంతర్ పాఠశాలల టోర్నీ కోసం తొలిసారి బంతి పట్టింది **సొప్పదండి యశశ్రీ.** అత్యుత్తమ పేసర్‌గా ఎదగాలన్నది ఆమె లక్ష్యం. పిల్లల ఫిట్‌గా ఉండాలంటే ఆటలే దారనుకున్నారు ఆమె అమ్మానాన్న విద్య, వేణుగోపాల్. యశశ్రీకి బాస్కెట్‌బాల్, ఈత, కరాటేల్లో శిక్షణప్పించారు. కానీ ఆమె దృష్టి క్రికెట్‌పై పడింది. తక్కువ సమయంలోనే యశశ్రీ ఫాస్ట్‌బౌలింగ్ పై పట్టు సాధించిది. హైదరాబాద్ అండర్-19 జట్టుకు కెప్టెన్ అయ్యింది. ప్రస్తుతం డిగ్రీ రెండో ఏడాది చదువుతున్న తను గాయపడ్డ హార్లీ గలా స్థానంలో అనుకోకుండా జట్టులోకి వచ్చింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది.



**తల్లి కష్టానికి ఫలతం...** 'అమ్మాయిని తప్పుడు మార్గంలో పెంచుతోంది' అండర్ 19 మహిళల వరల్డ్‌కప్ గెలుపులో పాత్ర పోషించిన **అర్చన** తల్లి సావిత్రి ఎదుర్కొన్న ఇలాంటి అవమానాలెన్నో. భర్త క్యాన్సర్‌తో దూరమయ్యాడు. కొన్నాళ్లకు చిన్న కొడుకు పాము కాటుతో చని పోయాడు. అందరూ భర్తనీ, కదుకునీ బలి తీసుకున్న దెయ్యంగా నిందిస్తున్నా కూతురి క్రికెట్ కలను నెరవేర్చడానికే పూనుకున్నారామె. అర్చన కూడా అమ్మ పేరు నిలబెట్టాలని కసిగా ఆడేది. వీళ్లది యూపిలోని రతాయి పూర్వా అనే గ్రామం. దెయ్యాల కొంపంటూవీళ్లింటి వైపు చూడటానికీ ఎవరూ ఇష్టపడేవారు కాదు. వీటన్నింటికీ దూరంగా అమ్మ అర్చనను 20కి.మీ. దూరంలో బోర్డింగ్ స్కూల్లో చేర్చి చదివించింది. అక్కడి కోచ్ పూనమ్‌గుప్తా సిఫారసుతో అర్చనకు కాన్పూర్‌లో కపిల్‌పాండే (కుల్‌దీప్ యాదవ్ కోచ్) వద్ద శిక్షణ అవకాశ మొచ్చింది. ఆయన శిక్షణ లో ఆమె రాటుదేలింది. ప్రపంచకప్‌లో 7 మ్యాచ్‌ల్లో 8 వికెట్లతో సత్తాచాటింది. ఒకప్పుడు వెలేసిన వారంతా వాళ్లింటికి వెళ్లి ఆమె అమ్మనీ, అన్నయ్యనీ శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు. ❑



# బాధ్యతల్ని పంచుకుంటూ ..

సంసారం సంతోషంగా సాగిపోవాలంటే.. ఒకరి అభిప్రాయాల్ని మరొకరు గౌరవించుకుంటూ, బాధ్యతల్ని పంచుకుంటూ అడుగులేయాలి. అలాగన పూర్తిగా అన్ని విషయాలకూ భాగస్వామిపై ఆధారపడటం తప్పంటారు నిపుణులు.

**పెళ్లయ్యేవరకూ..** తమ ఇష్టాలకూ, ఆస్తకులకూ అత్యంత ప్రాధాన్యం ఇచ్చినవారు కూడా.. తరువాత ఆసక్తి చూపించరు. నచ్చిన అంశాలను కూడా పక్కన పడేస్తారు. తాము చేయాల్సిన చిన్న చిన్న పనులకు కూడా ఎదుటివారి అనుమతి తీసుకోవడం. ప్రతి ఆలోచనకూ భాగస్వామి అభిప్రాయాన్ని అడగడం వంటివన్నీ మొదట్లో



సంతోషాన్నిస్తాయి. అయితే క్రమంగా మీపై మీకు ఆసక్తిని తగ్గిస్తాయి. నిజానికి ఇద్దరి మధ్యా ఏ అరమరికలు లేకుండా ఉండటం మంచి విషయమే కానీ.. ఇది క్రమంగా ఎదుటి వారిపైనా ఒత్తిడిని కలగజేస్తుంది.

**ఒకే మాటతా...** కుటుంబం అన్నాక బోలెడు వ్యవహారాలు ఉంటాయి. ఇంటి అవసరాలూ, పిల్లల పెంపకం వంటివి ఏవైనా సరే.. అన్నింటికీ ఎదుటివారు చెప్పినదానికి తలూపేయొద్దు. మీ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పాలి. ఒకవేళ తగ్గాల్సి వచ్చినా బెట్టు చేయొద్దు. ఎందుకంటే.. మన మాటే నెగ్గించుకోవాలన్న పంతంతో కాకుండా.. ఇంటి ప్రయాజనాలను దృష్టిలో పెట్టుకుని ఒకే నిర్ణయం తీసుకోగలిగితే మీ అను బంధం ఆనందంగా సాగిపోతుంది.

**మనసు తెలుసుకొని...** దంపతులిద్దరూ ఎదుటివారి మనసును తెలుసుకొన ఇనడవాలి. అలాగని తమకంటూ ఉండే స్పేస్‌ను వదిలేయకూడదు ఇద్దరూ కలిసి ఉన్న సమయాన్ని సంతోషంగా గడపడానికి ప్రాముఖ్యతనివ్వాలి. వ్యక్తిగత అభిరుచులకూ, ఇతరత్రా విషయాలకు సమయం కేటాయించడానికి తమ బాధ్యతల్నీ విస్మరించకూడదు. ప్రణాళితో సమన్వయం చేసుకోగలిగితే చాలు ఒత్తిడి ఆందోళనలకు చోటుండదు. ఎదుటివారు తమన ఇనిర్లక్ష్యం చేస్తున్నారనే భయం, తామేదో కోల్పోయామన్న అభద్రత ఉండవు.

# పాత బట్టలు వృథా కాకుండా..

పండగలు, శుభకార్యాలంటూ ప్రత్యేక సందర్భాలన్నింటికీ చీరలు కొంటాం. అందరిలో తళుకులీనాలనుకుంటాం. అయితే ఈ చీరల్లో కొన్ని ఒక్క సారి మాత్రమే ధరించి ఉంటాం. వాటిపై గతంలో కుట్టించిన మ్యాచింగ్ బ్లవుజులు ప్రస్తుతానికి పాత ఫ్యాషన్ కావడం లేదా కొలతలు మారడంతో మొత్తానికి ఆ చీరలు వార్డ్‌రోబ్‌లో అడుగున చేరతాయి. నేటి ఫ్యాషన్‌కు తగినట్లుగా బ్లవుజు సిద్ధంచేసి, మూలపడిన చీరలకు కొత్త లుక్ తేవడమెలాగో నిపుణులు సూచిస్తున్నారు.



**డై చేసి..** ఎంతో ఖరీదుతో కొన్నది లేదా అమ్మ ప్రేమగా ఇచ్చిన చీరలను చూసినప్పుడల్లా మనసుకు కష్టమనిపిస్తుంది. అయితే జోడీగా సరైన బ్లవుజు లేకపోవడంత ధరించడానికి మనసు రాదు. ఇటువంటప్పుడు ఆ చీరలకు ట్రెండీగా బ్లవుజు తీసుకుంటే, చీరకూ కొత్తదనం వచ్చినట్లు ఉంటుంది. నేటి ఫ్యాషన్‌కు తగ్గట్లుగానూ మారుతుంది. దాంతో పా చీరలనూ కొత్తగా కట్టేయెచ్చు. పాత పట్టుచీరకు మ్యాచింగ్‌గా అదే తరహాలో బ్లవుజుకు వస్త్రం లభ్యం కావడంలేదంటూ ఆ చీరను మూల ఉంచనక్కర్లేదు. ఎందుకంటే ఇప్పుడు మనకు కావాల్సిన మ్యాచింగ్, షేడ్స్ చెబితే వస్త్ర దుకాణాల్లో నచ్చిన ఫ్యాబ్రిక్‌లో డై చేసి మరీ అందిస్తున్నారు. పట్టు మాత్రమే కాకుండా కాటన్, హ్యాండ్‌లూమ్ తరహా వస్త్రాలకు కూడా అవసరమైన షేడ్స్ డై చేసి ఇస్తున్నారు. దీంతో తగిన బ్లవుజును కోరిన మోడల్‌లో కుట్టించి న్నిన చీరను కట్టి మురిసిపోవచ్చు.

**ఒకేసారి.....** ఎప్పుడో కొన్న చీరకు ఎక్కువ ఖరీదుపెట్టి ఇప్పుడు తిరిగి బ్లవుజు కుట్టించడం అవసరమా అనుకోకూడదు. ఒకసారికి కొత్త చీర కొనుక్కోకుండా.. మూల ఉన్న నాలుగైదు చీరలను ఎంపిక చేసుకొని అన్నింటిపై మ్యాచ్ అయ్యేలా షేడ్స్ లేదా వర్క్ చేయించుకునేలా రెండు..మూడు బ్లవుజులను తీసుకోవడం మంచిది. ఇలా కొత్తచీరకు ఖర్చు పెట్టే నగదును.. ఒకేసారి బ్లవుజులకు ఉపయోగిస్తే.. పాత చీరలకూ కొత్త కళ తెచ్చినట్లు అవుతుంది. అందరిలో ఆకర్షణగానూ నిలవొచ్చు. అలాగే ఒక చీరకు రెండు బ్లవుజులు మ్యాచ్ అయ్యేట్లు ఉంటే సందర్భాన్ని బట్టి ధరించి మరీ.. మెరిసిపోవచ్చు.

**కొంగొత్తగా..** లేతవర్ణం చీరకు కాంట్రాస్ట్‌గా ముదురువర్ణంలో ఎంచుకొనే బ్లవుజుపై ఆ చీరంతా పరుచుకున్న బుటా డిజైన్ ఉండేలా వెతకాలి. ఆ బ్లవుజును అదే వర్ణంలో ఉండే మరో చీరపైనా ధరించొచ్చు. అలాగే రెండు పట్టు చీరలను తీసుకొని ఒకదాని బోర్డరుకు, రెండో దానిపై ఉండే డిజైన్‌కు మ్యాచింగ్ వర్ణంలో పట్టులో బ్లవుజు ఎంపిక రెండింటికీ ఉపయోగపడుతుంది. ఇలా ఒకేసారి తీసుకొనే బ్లవుజులన్నీ ఒకే మోడల్‌లో కాకుండా రకరకాలుగా ఎంచుకుంటే మరింత కొత్తగా కనపించొచ్చు. ❑

# తాడుతో సాధన చేద్దామా..

మారిన జీవనశైలి.. ప్రభావం మొదట కనిపించేది శరీరంపైనే. అందుకే, అందంగా కనిపించాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా.. శారీరకంగా దృఢంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి.ఇందుకోసం జిమ్‌లకే వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే చున్నీ, రెసిస్టెంట్ బ్యాండ్, తాడు వంటి వాటితోనూ ప్రయత్నించవచ్చు.




1. గుంజిళుల తీస్తూ.. తాడు లేదా చున్నీని ఒక స్తంభానికో, కిటికీ గ్రిల్‌కో వేయండి. రెండు కొనల్ని రెండు చేతులతో పట్టుకుని మీరు సులువుగా గుంజిళ్లు తీయవచ్చు. అలానే రెసిస్టెన్స్ బ్యాండ్‌ని పాదాలతో తొక్కి పెట్టి దాని కొనల్ని చేత్తో పట్టుకుని పైకీ, కిందకీ లేస్తే సరి. దీనివల్ల నడుము, పిరుదుల దగ్గర ఉండే కొవ్వు సులువుగా కరుగుతుంది.
2. ముందుగా రెసిస్టెన్స్ బ్యాండ్‌ని వీపు వెనక నుంచి ముందుకు తీసుకుని బోర్లా పడుకోండి. ఆపై బ్యాండ్‌ని బలంగా చేతులతో కింద నొక్కిపెట్టి పుషప్స్ చేయాలి. రెసిస్టెంట్ బ్యాండ్‌కి సాగే గుణం ఉండటం వల్ల సులువుగా ఈ కసరత్తులు చేయొచ్చు. మొదటిసారి వ్యాయామం చేసేవారు. కాస్త లావుగా ఉండేవారు దీన్ని ఎంచుకుంటే సౌకర్యం. దీనివల్ల చేతుల కండరాలు దృఢమవుతాయి.
3. ముందు వెల్లకిలా పడుకోండి. బ్యాండ్‌ని రెండు పాదాలకు వేయండి. ఇప్పుడు ఒక కాలు ముందుకి, మరో కాలు వెనక్కి పెడుతూ సైక్లింగ్ చేయొచ్చు. ఈ క్రంచెస్ వల్ల కాలి కండరాలు దృఢపడతాయి. పొట్ట, గర్భాశయం ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణశక్తిమెరుగు పడుతుంది. అంతేకాదు.. శరీరం సౌకర్యవంతంగా కదులుతుంది. ❑

# పంచముఖాలకు సంకేతం



శివుడికి అయిదు ముఖాలెలా వచ్చాయో శివపురాణం, శత రుద్ర సంహిత గ్రంథాలు వివరించాయి.



19వ కల్పంలో శివుడి తొలి అవతారం ఎరుపు, నలుపు, తెలుపు వర్ణాలతో సద్యోజాతుడిగా అవతరించాడు. అంటే తలవగానే పుట్టినవాడు, ఈ కారణంగానే బ్రహ్మదేవుడికి సృష్టించాలనే యోచన కలిగింది. 20వ కల్పంలో ఎరుపు రంగుతో ఉద్భవించి వామదేవుడై బ్రహ్మకు సృష్టించే శక్తి ఇచ్చాడు. 21వ కల్పంలో పసుపురంగులో తత్పురుషుడిగా పుట్టి బ్రహ్మకి సృష్టికి అవసరమైన పూర్తి జ్ఞానాన్ని ఇచ్చాడు. 23వ కల్పంలో శ్వేతవర్ణంలో ఈశానుడిగా ఉద్భవించాడు. ఈ అయిదు అవతరాలే పంచ బ్రహ్మ అవతారాలు. ఇవి పంచభూత సంబంధమైనందున శివుడు ముఖ పంచకుడయ్యాడు. వీటిలో ఈశానం అనేది మన ప్రాణంలో ఉంటుంది. తత్పురుషుడు మనలోని సత్వ, రజ, తమో గుణాలకు అధిపతి, అఘోరుడు బుద్ధికి ప్రతినిధి. వామదేవుడు అహంకారానికి సద్యోజాతుడు మనసుకి అధికారులు. అందుకే మనందరిలో శివుడున్నాడు. శివుని అయిదు ముఖాలు చెప్పేదేమంటే పంచభూతాలను నియంత్రించకూడదు. లేదంటే అవి మనని నియంత్రించే శక్తులుగా రూపుదాలుస్తాయి. అలా ప్రకృతి బీభత్సాలకు మనమే కారణం అవుతాం. ❑

ఆధ్యాత్మికం

# రక్తపోటుకు స్ట్రాబెర్రీ !



పుల్ల పుల్ల గా, కాస్త వగరుగా ఉండే ఎర్రటి స్ట్రాబెర్రీ పండ్లను ఇష్టపడని వారుండరు. కేవలం రంగు, రుచే కాదు ఆరోగ్యపరంగానూ ఎన్నో ప్రయోజనాల నిస్తాయివి. కప్పు స్ట్రాబెర్రీ పండ్ల నుంచి 11 గ్రాముల పిండిపదార్థాలు, 3గ్రా.. ప్రొటీన్ అందుతాయి. కొవ్వులు చాలా తక్కువ వీటి నుంచి 49 కెలొరీలు లభిస్తాయి. ఇందులోని విటమిన్-సి ఇమ్యూనిటీని పెంచడమే కాకుండా యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేసి వృద్ధాప్య ఛాయలను రాకుండా చూస్తుంది. అలాగే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి వీటిని తరచూ తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే జలుబు, ఫ్లూ లాంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. గుండెకు మేలు చేస్తాయి. కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి. వీటిలోని విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్ట్రాబెర్రీలను సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. వీటిలోని పీచు జీర్ణక్రియ చక్కగా సాగేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉండదు. పిల్లలు, పెద్దలు, గర్భిణులు అందరూ తినొచ్చు. నేరుగా తింటే ప్రయోజనాలన్నీ అందుతాయి. ఎర్రగా నిలనిలలాడే ఈ పండ్లు తింటే చర్మం కాంతిమతంగా మారుతుంది. ఈ పండులోని ఫ్లేవనాయిడ్స్ మెదడులో వాపులను తగ్గిస్తాయి. అలాగే వయసు రీత్యా వచ్చే మతిమరపును తొందరగా రానీ యవు. దీంట్లోని ఫోలేట్, విటమిన్‌క-సి, ఫ్లవ్ర నాయిడ్స్ క్యాన్సర్ రాకుండా అడ్డుకుం టాయి. ఇన్ని ప్రయోజనాలున్న దీన్ని తింటే సరి. ❑

చెలి చిట్కా

చర్మంపై ఎర్రని దద్దుర్లు దురద వచ్చినప్పుడు వేణ్ణీళ్లలో ఓట్‌మీల్ పొడిని వేసి అరగంటయ్యాక సమస్య ఉన్నచోట రాస్తే ఉపశమనం లభిస్తుంది.



# ఈ నైపుణ్యాలు చెక్ చేసుకున్నారా ?

మంచి మార్కులు.. అదనంగా కొన్ని సాంకేతిక నైపుణ్యాలు ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా వీటిపై దృష్టిపెడుతుంటాం. సంస్థలకు అవే సరిపోవడం లేదు. ప్రవర్తనకీ ప్రాధాన్యమి



స్తున్నారు. ఈ ఏడాది దృష్టిపెడుతన్న కొన్ని నైపుణ్యాలు ఇవి.. ఇంటర్వ్యూలోనూ వీటిని పరిశీలిస్తారు.

**ఆసక్తి...** కొత్తవాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సాధారణంగానే మన ఆడవాళ్లకు ఎక్కువ. ఆలోచనా పరిధిని విస్తరించే ఈ నైపుణ్యం కోసం సంస్థలు చూస్తున్నాయట. అందుకోసమే.. ఇంటర్వ్యూ సమయంలో 'తరగతి గదిలో మీరడిగిన ఏ ప్రశ్న మీకు బాగా సాయపడింది/ప్రశంసలు కురిపించింది' వంటి ప్రశ్నలు అడుగుతున్నారట. దానికి ఉదాహరణతో మెప్పించగలిగితే ఉద్యోగం మీదే.

**నేర్చుకునే తత్వం..** చదువు. అయిపోగానే ఉద్యోగం అన్న రోజులు కావివి. కాలంతో పరుగు తీయాలన్నా.. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నా నేర్చుకుంటూ ఉండటం తప్పనిసరి. కొత్తగా నేర్చుకుని వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించినవీ.. నేర్చుకుంటున్నవీ చెబితే సరిపోతుంది.

**ఎదగాలి..** కొత్తగా ఈత నేర్చుకుంటున్న వారికి ఒక్కసారే గోదారి ఈదమంటే కష్టమే. అలాగని చిన్న చిన్న లక్ష్యాలనూ ప్రయత్నించనంటే మాత్రం పొరపాటే. స్వల్ప స్థాయి లక్ష్యాలను పెట్టుకోండి. వాటిని సాధించడానికి ఎప్పుడూ ఎలా సిద్ధంగా ఉంటారో ఆలోచించుకోండి. ఈ క్రమంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో కూడ ఆచెప్పగలగాలి. ఇక్కడ మీ ఓపిక, పోటీతత్వం, అవకాశాలను అందిపుచ్చుకునే గుణాలను పరిశీలిస్తారు.

**అవతలి కోణం...** ఏదైనా సమస్య వచ్చినప్పుడు మన కోణంలో చూడటం, దాని ప్రకారం నిర్ణయం తీసుకోవడం మామూలే. అవతలి వారి కోణం నుంచీ చూసేవారే నిజమైన నాయకులు. ఇలాంటివారికే సంస్థలూ ప్రాధాన్యమిస్తాయి. ఏదైనా తగాదా, గొడవ.. వచ్చినప్పుడు ఎదుటివారి కోణం నుంచీ చూసి మీరు వెనక్కితగ్గారా? విభేదాల సమయంలో అవతలి వ్యక్తిని నేరుగా కలిసి మాట్లాడారా? గుర్తు చేసుకోండి.

**కలిసి మెలసి..** జీవితంలో గెలవాలని ఎవరికుండదు? ఏదైనా తిరస్కరణ ఎదురైతే అవతలి వాళ్లపై కోపం తెచ్చుకోవడం సహజమే! మరి వాళ్లూ అలాగే ఆలోచిస్తారు కదా? లేదు.. కాదు అని చెప్పేప్పుడు మీరు మాత్రం కచ్చితంగా ఉండటం, ఎవరైనా చెప్పినప్పుడు కోపం ప్రదర్శించడం మంచి లక్షణం కాదు. ఇది బృందస్ఫూర్తికి విరుద్ధంకూడా. సౌమ్యంగా.. నొప్పించన సమాధానాలు.. అందరితోనూ కలుపుగోలు ధోరణి అవసరం. ఇవన్నీ ఉంటే.. ఇంటర్వ్యూలో మెప్పించడమే కాదు.. కెరియర్‌లో ముందుకెళ్లడమూ ఖాయం. ❑

## ఉమన్ ప్రీమియర్ లీగ్‌తో యువక్రికెటర్లకు ప్రోత్సాహం



**ముంబయి:** మహిళల ప్రీమియర్‌లీగ్ తొలిసీజన్ మార్చినెలలో ప్రారంభం అవుతున్ననేపథ్యంలోభారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లో ఉత్సాహం మరింతపెరిగింది. ఈ లీగ్‌వల్ల ఎంతోమంది ప్రతిభావంతులైన యువ క్రికెటర్లకు గుర్తింపుప్రోత్సాహం లభిస్తుందని ఆమె అన్నారు. మహిళల క్రికెట్ మరింత మెరుగుపడటానికి ఇది చక్కటి అవకాశం అన్నారు. ఐపిఎల్ ద్వారా పురుషుల క్రికెట్ ఎంతగా మెరుగుపడుతున్నదో మనంచూస్తూనే ఉన్నామని, మహిళలైపిఎల్‌లోనూ కచ్చితంగా అదే జరుగుతుందని, భారత్‌లోనే కాకుండాప్రపంచ వ్యాప్తంగాఈలీగ్ ప్రాముఖ్యతను సొంతం చేసుకుంటుందని, దీనివల్లయువ ప్రతిభకుప్రోత్సాహం లభిస్తుందని దేశవాళీ అంతర్జాతీ య క్రికెట్‌మధ్య ఉన్న నిడివిని ఇది భర్తీచేస్తుందని యువ క్రీడాకారిణులు దేశవాళీ క్రికెట్ నుంచి నేరుగా అంతర్జాతీయ జట్టులోకి అడుగుపెట్టడం చాలా కష్టమనిఎన్నో అండ్డంకుల ను ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ లీగ్‌వల్ల అదిసులభం అవుతుందని అన్నారు.

## గవాస్కర్‌ట్రోఫీలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడబోను

### -మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్



**సిడ్నీ:** టీమిండియాతో బోర్డర్ గవాస్కర్‌సిరీస్ నేపథ్యంలో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. 2017పర్యటనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి తమను మోసం చేసిందన్నాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో స్పిన్ వికెట్‌కాకుండా గ్రీన్‌టాప్ వికెట్‌రూపొందించిందని తెలిపాడు. అసలు మ్యాచ్‌లకు మాత్రం స్పిన్ వికెట్లు తయారుచేసి ఆసీస్ టీమ్‌ను తప్పుదోవ పట్టించిందని గుర్తుచేసాడు. ఆ అనుభవం నేపథ్యంలోనే ఈసారి భారత్‌లో ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడవద్దని నిర్ణయించుకున్నామని తెలిపాడు. భారత పర్యటనకుముందు సిడ్నీలోప్రాక్టీస్ క్యాంప్ ఏర్పాటుచేసుకుని స్పిన్‌వికెట్‌పై ఆడామని తెలిపాడు. ఈ సిరీస్‌లోని నాలుగు టెస్ట్‌లకోసం ఆసీస్‌జట్టు మంగళవారమే భారత్‌యబులేరింది. బెంగళూరులోని ఆలూరువేదికగా ఆసీస్ తమ సన్నాహకాలు ఆరంభించనుంది. భారత్‌వచ్చేముందు మాట్లాడిన స్మిత్ భారత్‌తో గవాస్కర్ సిరీస్ ఆడేందుకు మేం ఎదురుచూస్తున్నాం. భారత్‌లోప్రాక్టీస్‌గేమ్ ఆడకుండా మేం సరైన నిర్ణయం తీసుకున్నాం. గత పర్యటన సమయంలో భార తపిచ్‌లకు ఏమాత్రం సంబంధంలేని గ్రీన్‌టాప్ వికెట్‌నుప్రాక్టీస్‌మ్యాచ్‌కు తెచ్చారు. అందువల్లనేప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించామన్నారు. రెండుప్రాక్టీస్‌మ్యాచ్‌లు ఆడాలని ఉన్నా ఈ సారిభారత్‌లో ఎలాంటి టూర్‌గేమ్ ఆడకూడదని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ పిచ్‌లకు సంబంధంలేని వికెట్లు తయారుచేస్తారని అందుకుబదులు నెట్స్‌లోనే స్పిన్‌ను ప్రాక్టీస్‌చేయడం ఉత్తమమన్నారు.

### మూడో టి20 కోసం

# ఢీ అంటే ఢీ

## నేడు అహ్మదాబాద్‌లో కివీస్ వర్సెస్ భారత్




**అహ్మదాబాద్:** న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడో టి20 మ్యాచ్‌ను ఆడుతున్న భారత్ సిరీస్‌ను సాధించే పట్టుదలతో ఉంది. వన్డేల్లో వైట్‌వాష్ అయిన కివీస్‌జట్టు తొఇటి20లో నెగ్గింది. ఇక రెండో టి20ల్లోను చివరివరకూ పోరాడింది. ఈ క్రమంలోమూడో టి20లో నెగ్గి సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే ప్రయత్నంలో ఇపుడు భారత్, కివీస్ రెండుజట్లు పోటీపడుతున్నాయి. తొలిటి20లో ఓడిన భారత్ రెండో టి20లో తల్లకిందులుగా కృషిచేస్తూ నెగ్గి సిరీస్‌ను సమంచేసింది. మూడో టి20లో నెగ్గి టి20 సిరీస్‌ను కూడా సొంతంచేసుకోవాలనే పట్టుదలమీద ఉంది. మూడో టి20 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం అవుతుంది. మూడో మ్యాచ్‌కోసం భారత్ ఒక మార్పుచేయనున్నది. లక్నోమ్యాచ్‌లో ఆడినయుజువేంద్రచాహల్‌ను పక్కనపెట్టి ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను తీసుకునే అవకాశం ఉంది. దానితో పృథ్వీషా మరోసారి బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ లేకపోలేదు. ఈ సిరీస్‌లోభారత బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు విఫలం అయ్యారు. ఇక రాహుల్‌త్రిపాఠికూడా ఆశించినస్థాయిలో ఆడటంలేదు. అయితే వీరికి మరో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. ఇక బౌలింగ్‌లో భారత్ పర్వాలేదనిపిస్తుంది. లక్నో స్పిన్‌ట్రాక్‌పై భారత స్పిన్నర్లు పండగచేసుకున్నారు. ఇక అర్షదీప్‌సింగ్‌కూడా మళ్లీ లయ అందుకున్నాడు. ఈ క్రమంలో మూడో టి20లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఇక మరోవైపు కివీస్‌కూడా ఈ మ్యాచ్‌లో ఎలాంటిమార్పులులేకుండానే బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. లక్నోపిచ్‌లా కాకుండా బ్యాటింగ్ అనుకూలంగా ఉంటుంది. ఈమ్యాచ్‌కోసం బ్యాటింగ్ వికెట్‌ను తయారుచేసినట్లు తెలుస్తోంది. అదే జరిగితే పరుగుల వరద ఖాయం. ఇక టీమిండియాలో హార్థిక్ పాండ్యా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కిల్దీప్‌యాదవ్, దీపక్ హుడా, శివమ్‌మావి, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారు. న్యూజిలాండ్ జట్టులో శాంట్నర్, ఫిన్ అలెన్, దేవాన్ కాన్వే, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, బ్రేస్‌వెల్, మార్క్‌చాప్‌మన్, ఇష్‌సోది, ఫెర్గుసన్, టిక్నర్, డపీలుంటారు.





## పాక్‌జట్టుకు ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌గా మిక్కీ ఆర్థర్

**కరాచి:** అంతర్జాతీయ క్రీడల్లో ఆన్‌లైన్‌కోచ్‌లను ప్రవేశపెట్టి ఇపుడు పాకిస్తాన్ ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌ను నియమించుకుంటున్నది. తమతో కలిసి పనిచేసిన మిక్కీ ఆర్థర్ తిరిగి కోచ్‌గా రప్పించేందుకు పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు శతవిధాలుగా యత్నిస్తోంది. మిక్కీ ఆర్థర్ కోచ్‌గా ఉండగా 2017 ఛాంపియన్స్ ట్రోఫీని సర్ఫరాజ్ నేతృత్వంలోని పాక్‌జట్టు గెలిచింది. దీనితో ఆయన పట్ల పాకిస్థానీలకు ఎంతో ఇష్టం ఏర్పడింది. రమీజ్‌రజా స్థానంలో పిసిబికి నజామ్ సేథీ వచ్చారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఆర్థర్‌ను తిరిగి కోచ్‌గా నియమించాలని చూస్తున్నారు. 2016 రనుంచి 2019వరకూ హెడ్‌కోచ్‌గాపనిచేసిన ఆర్థర్ తర్వాత శ్రీలంక క్రికెట్‌కువెళ్లారు. 2021లతో శ్రీలంకకోచ్‌బాధ్యతలనుంచి తప్పుకున్నాక ఇంగ్లీష్ కౌంటీ జట్టు డెర్బీ షైర్ హెడ్‌క్రికెట్‌గాచేరారు. ఇంగ్లీష్ కౌంటీలో ఆయన కాంట్రాక్టు 2025వరకూ ఉంది. అందువల్ల పాకిస్తాన్‌కు వచ్చే అవకాశాలు లేవు. కానీ పిసిబి మాత్రం ఆర్థర్‌నే కోచ్‌గా నియమించుకునే పట్టుదలతో ఉంది ఈ చిక్కుముడిని విప్పేందుకు పిసిబి పెద్దలు ఆన్‌లైన్‌కోచ్‌గా ఆర్థర్‌ను నియమించాలనిభావించారు. అంటే ఆర్థర్ ఇంగ్లండ్‌నుంచి ఆన్‌లైన్‌లో కోచింగ్ పాఠాలు చెపుతుంటే అసిస్టెంట్‌కోచ్‌లుప్రత్యక్షంగా పాకిస్థాన్ ఆటగాళ్లపురోగతిని పర్యవేక్షిస్తారు. అక్టోబరులో మొదలయ్యే వన్డే వరల్డ్‌కప్ ప్రారంభంనాటికి జట్టుతో చేరతానని ఆర్థర్ పిసిబికి హామీ ఇచ్చారని వినికిడి.

## యుపి గ్రౌండ్ పిచ్‌క్యూరేటర్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** భారత్‌న్యూజిలాండ్‌జట్లమధ్య ఆదివారం జరిగిన రెండో టి20కి తయారుచేసిన పిచ్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో పిచ్ క్యూరేటర్‌పై సర్వత్రా అభియోగాలుపెరిగాయి. బంతి గింగిరాలు తిరిగిన ఈ పిచ్‌పై బ్యాటర్లు సెంచరీలుచేయడానికి ఎంతో కష్టపడ్డారు. రెండు ఇన్నింగ్స్‌లోకనీసం ఒక్కసిక్స్‌కూడా నమోదుకాలేదంటేనే పరిస్థితి అర్థం కావచ్చు. ధనాధన్ బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన టీ20ల్లో ఏమాత్రం ఊహించని స్పిన్ వికెట్‌నుచూసిన ఇరుజట్ల ఆటగాళ్లు అభిమానులు ప్రేక్షకులు షాక్‌కు గురయ్యారు. ఏమాత్రం మెరుపులులేకుండా సప్పగా సాగినీమ్యాచ్‌పై అసంతృప్తిని కూడా వ్యక్తంచేసారు. టీమిండియా కెప్టెన్ హార్థిక్ పాండ్యాకూడా ఇదో చెత్తపిచ్ అంటూ ఘాటువ్యాఖ్యలుచేసాడు. క్యూరేటర్లు మంచి పిచ్‌లు తయారీపై దృష్టిపెట్టాలని అన్నాడు. ఇదేపిచ్‌లు తయారుచేస్తే ఐపిఎల్ ఆడేందుకు ఎవ్వరూ కూడా భారత్‌కురారని సెటైర్లువేసాడు. దాంతో లక్నోవికెట్‌పై తీవ్ర చర్చజరిగింది. బిసిసిఐ అసంతృప్తి వ్యక్తంచేసింది. యుపి క్రికెట్ అసోసియేషన్‌ను కూడా వివరణకోరింది. దీనితో యుపి క్రికెట్ అసోసియేషన్ లక్నోపిచ్ క్యూరేటర్‌సురేందర్‌పై వేటువేస్తూ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తక్షణమే ఆతడిన ఇక్యూరేటర్‌బాధ్యతలనుంచి తప్పించినట్లు యూపి మీడియా వెల్లడించింది. క్యూరేటర్‌పై చర్యలు తీసుకున్నామని చెప్పిన యుపిసిఎ త్వరలోనే ఈపిచ్‌స్థానంలో కొత్త వికెట్‌ను రూపొందిస్తామని వివరణిచ్చింది.



## టైటిల్ విన్నర్ అండర్19 జట్టుకు 'మోతేరా'లో బిసిసిఐ సత్కారం



**న్యూఢిల్లీ:** అండర్19 మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిమరీ విజేతగా నిలిచింది. దీనితో యువ ప్లేయర్లను అందరూ ప్రశంసలతో ముంచెత్తారు. జట్టులోని సభ్యులు సహాయక సిబ్బందికి రూ.5 కోట్ల నజరానాన్ను బిసిసిఐప్రకటించింది. ఈక్రమంలో భారత క్రీడాకారిణులను ప్రత్యేకంగా సత్కరించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. భారత్ కివీస్‌జట్లమధ్య మూడో టి20 మ్యాచ్ అహ్మదాబాద్‌లోజరుగనున్నది.

మ్యాచ్‌కు ముందు అండర్19 మహిళల ప్రపంచకప్ విజేతలను సత్కరించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. దక్షిణాఫ్రికానుంచి ముంబయికి భారత మహిళల అండర్19 జట్టు చేరుకుంది. అండర్19 మహిళల సత్కారం నిర్వహించడం సంతోషంగా ఉందని, అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో సాయంత్రం 6.30 గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. భారత్‌జట్టు సభ్యులకు సచిన్ టెండూల్కర్, బిసిసిఐ కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ సత్కారం జరుగుతుంది.

## భారత్ వృద్ధి 6.8 శాతమే: ఐఎంఎఫ్ అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 31:** మాంద్యం భయాలతో ప్రపంచదేశాలు వణికిపోతున్న వేళ, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) మంగళవారం విడుదల చేసిన నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనూ ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి పడిపోతుందని అంచనా వేసింది. 2022లో 3.4 శాతం ఉండగా, 2023లో 2.9 శాతానికి పడిపోతుందని పేర్కొంది. ఆపై 2024లో 3.1 శాతంతో కొంత మెరుగుదల కనిపిస్తుందని అభిప్రాయపడింది. కానీ ఇండియా ఎకానమీపై మాత్రం సానుకూల దృక్పథం కనపరచింది. భారత్ ఆర్థిక వ్యవస్థలోనూ కొంత మందగమనం ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది. మార్చి 31తో ముగియనున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను దేశ వృద్ధి 6.8 శాతంగా ఉంటుందని వెల్లడించింది. గత అక్టోబర్‌లో ప్రకటించిన తమ అంచనాలకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. కానీ 2023 ఆర్థిక సంవత్సరానికిగాను కొంత మేరకు క్షీణత ఏర్పడి, వృద్ధిరేటు 6.8నుంచి 6.1 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నట్లు ఐఎంఎఫ్ పరిశోధనా విభాగం డైరెక్టర్ పియర్ ఒలివియర్ గౌరించాస్ వివరించారు. 2024లో తిరిగి 6.8శాతానికి చేరుకుంటుందన్నారు. ఆసియాలో అభివృద్ధి చెందు



తున్న దేశాల వృద్ధిరేటులో పెద్ద తేడా ఉండబోదని ఐఎంఎఫ్ అభిప్రాయపడింది. 2023లో 5.3, 2024లో 5.2శాతం నమోదవుతుందని అంచనా వేసింది. 2022 సంవత్సరాంతంలో చైనా తన ఆర్థిక కార్యకలాపాలు నిలిపివేయడంతో గత 40యేళ్లలో మొదటిసారి ఆ దేశ వృద్ధి ప్రపంచ సగటు కంటే తక్కువగా నమోదైందని పేర్కొంది. 2023లో 5.2 శాతానికి పెరుగుతుందని అంచనా వేసినా, 2024లో తిరిగి 4.5శాతానికే పరిమితమవుతుందని వెల్లడించింది. ఆర్థికాభివృద్ధిలో భారత్ గొప్పగా ప్రకాశిస్తోందని ఓ బ్లాగ్ పోస్ట్‌లో గౌరించాస్ పేర్కొన్నారు. పొరుగు దేశం చైనాతో కలిపి చూస్తే, 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ఈ రెండు దేశాల వాటా 50శాతం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో యుఎస్, యూరప్ దేశాల వాటాను కలిసినా కేవలం పదో వంతు మాత్రమేనని అంచనా వేశారు.

## బిలియనీర్ల జాబితా నుంచి అదానీ ఔట్

**వాషింగ్టన్, జనవరి 31:** అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ అనే స్పెక్యులేటివ్ సంస్థ చేసిన ఆరోపణలు, ప్రపంచ కుబేరుల్లో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్థానానికి ఎసరు పెట్టింది. మొన్నటి వరకు ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగిన గౌతమ్ అదానీ, ఇప్పుడు టాప్ 10లో చోటు కోల్పోయారు. 11వ స్థానానికి వచ్చేశారు. ఇదంతా రియల్ టైమ్ మార్కెట్ విలువ ఆధారంగా మారిపోయే స్థానాలు. ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ టెస్లా షేరు పతనంతో రెండో స్థానానికి దిగిపోయారు. మొదటి స్థానంలోకి బెర్నార్డ్ ఆర్నాల్ట్ వచ్చి చేరారు. అదే మాదిరి అదానీగ్రూప్ షేర్ల విలువ పతనంతో అదానీస్థానం తగ్గిపోయింది. స్టాక్ మార్కెట్లలో ట్రేడవుతున్న ధరల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా కుబేరుల స్థానాలు తారుమారవుతుంటాయి. ప్రస్తుతం అదానీ నెట్‌వర్త్ 84.4 బిలియన్‌డాలర్లుగా ఉండి 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 82.2 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో 12వ స్థానంలోఉన్నారు. మూడు ట్రేడింగ్ రోజుల్లో అదానీ షేర్ల పతనం వల్ల గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద



34 బిలియన్‌డాలర్లు తగ్గిపోయింది. అదానీ షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేసింది. తాము అదానీ షేర్ల డెరివేటివ్‌లు, బాండ్ డెరివేటివ్స్ లో షార్ట్ పొజిషన్లు తీసుకున్నట్లు ప్రకటించింది. అంటే నివేదిక విడుదలకు ముందే అదానీ గ్రూప్ షేర్లలో అమ్మకాలు చేసింది. షేర్ల ధరలు పడిపోతే హిండెన్ బర్గ్‌కు లాభాలు వస్తాయి. నిజానికి హిండెన్ బర్గ్ అనుకున్నదే జరిగింది. ఆ సంస్థ చేసిన ఆరోపణలకు అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఇది హిండెన్ బర్గ్‌కు మేలు చేయగా, అదానీ గ్రూప్‌నకు, వాటాదారులకు నష్టం తెచ్చిపెట్టింది.

## ఐఒసి నుంచి ఎగుమతులు షురూ

**ముంబై, జనవరి 31:** ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) దేశ ఇంధన చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. తాజాగా ఏవియేషన్ గ్యాస్ ఎగుమతులు ప్రారంభించింది. 80 బ్యారెళ్ల తొలి కన్సైన్మెంట్‌ను (ఒక్కో బ్యారెల్ 16 కిలోలీటర్లు) జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ నుంచి పపువా న్యూ గినియాకు పంపినట్లు సంస్థ తెలిపింది. నికరంగా ఇంధనాలను



దిగుమతి చేసుకునే భారత్ ఇలా ఏవి గ్యాస్‌ను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం. దీనితో అంతర్జాతీయంగా 2.7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న ఏవీ గ్యాస్ మార్కెట్లోకి ప్రవేశించినట్లు సంస్థ తెలిపింది. మానవరహిత ఏరియల్ వాహనాలు, ఫ్లయింగ్ స్కూల్స్ నడిపే చిన్న విమానాలు మొదలైన వాటిల్లో ఏవీ గ్యాస్‌ను ఉపయోగిస్తారు. పెద్ద వాణిజ్య విమానాల్లో ఉపయోగించే ఇంధనాన్ని ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌గా వ్యవహరిస్తారు. ఏవీ గ్యాస్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడం వల్ల విదేశీ మారకం ఆదా కావడంతో పాటు ఔత్సాహిక పైలట్లకు ఫ్లయింగ్ స్కూల్స్‌లో శిక్షణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఐఒసి చైర్మన్ ఎస్ఎం వైద్య చెప్పారు.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. బుధవారం జరిగే బడ్జెట్ కోసం ఎదురుచూస్తున్న ఇన్వెస్టర్లు ఆచి తూచి వ్యవహరించారు. ఫలితంగా రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగిన సూచీలు చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ 50 పాయింట్లు పుంజుకొని 59,550 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 13పాయింట్లు పుంజుకొని 17,662 పాయింట్ల వద్ద నిలిచింది.




మెటల్, ఆటో షేర్లు లాభపడగా, ఐటి ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు నష్ట పోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. అటే డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.93 రూపాయలు వద్ద నిలిచింది.

## ఐపిఒకు ఫస్ట్ మెరిడియన్!

**న్యూఢిల్లీ, జనవరి 31:** సిబ్బంది సరఫరా, నియామకసంస్థ ఫస్ట్ మెరిడియన్‌బిజినెస్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తాజాగా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. తద్వారా రూ.740 కోట్లు సమకూర్చుకోనుంది. వెరసి తొలుత వేసిన రూ.800 కోట్ల సమీ కరణ ప్రణాళికలను తాజాగా సవరించింది. ఐపిఒలో భాగంగా




రూ.500 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి అదనంగా మరో రూ.690 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారు సంస్థలు విక్రయానికి ఉంచనున్నాయి.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 31:** అమెరికా సంస్థ ఇచ్చిన ఒక్క రిపోర్టుతో అదానీ గ్రూప్ కంపెనీలు అల్లకల్లోలం అయ్యాయి. దీంతో గౌతమ్ అదానీ సంపద కలిగిపోయి టాప్-10 ప్రపంచ కుబేరుల జాబితాలో నుంచి కనుమరుగయ్యారు. ఇలాంటి కష్టకాలంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎఫ్‌పిఒ మార్కెట్లో నడుస్తోంది. అయితే ఇక్కడ ఇన్వెస్టర్లకు ఒక గుడ్‌న్యూస్ కూడా ఉంది. అబుదాబికి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ (ఐహెచ్‌సి) అదానీ ఎఫ్‌పిఒ విషయంలో

## అదానీకి అబుదాబి ఐహెచ్‌సి హామీ

పెద్ద ప్రకటన చేసింది. కంపెనీ ఫ్లోట్ చేసిన రూ.20వేల కోట్ల ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌లో 400 మిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడతానని ప్రకటించింది. భారత్ కరెన్సీ ప్రకారారం ఈ డీల్ విలువ దాదాపు రూ.3,200 కోట్లకు సమానమైనదిగా తెలుస్తోంది. అంటే ఎఫ్‌పిఒలో 16 శాతానికి ఐహెచ్‌సి సబ్‌స్క్రైబ్ చేయనుంది. ముందు నుంచే గౌతమ్ అదానీ ఈ ఎఫ్‌పిఒపై ధీమాగా ఉన్నారు. కంపెనీ ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే దీనిని క్లోజ్ చేస్తామని తెలిపారు. ఆఫర్ సక్సెస్ కావాలంటే కనీసం 90శాతం బిడ్లు రావాల్సి ఉంటుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్లకు షేర్లను కేటాయించడం ద్వారా రూ.5,985 కోట్లను అదానీ ఎంటర్‌ప్రైజెస్ సమీకరించింది. అబుదాబికి చెందిన పెట్టుబడుల సంస్థ 2023లో ప్రధానంగా యూరప్, ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా మార్కెట్లపై దృష్టిసారించనున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో తన పెట్టుబడులను స్కేల్ చేయనున్నట్లు తెలిపింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రాథమికాంశాలపై తమకువిశ్వాసముందని ఐహెచ్‌సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ బాసర్ షుబ్ వెల్లడించారు. ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ పూర్తి చేసిన రెండవ పెట్టుబడి ఒప్పందంగా ఇది నిలిచింది.




## గూగుల్ సిఇఒకు జాక్‌పాట్!

**వాషింగ్టన్, జనవరి 31:** ఇతర టెక్ కంపెనీల బాటపట్టిన గూగుల్ 12 వేల మందిని తొలగిస్తున్నట్లు రెండురోజుల క్రితం ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని ప్రకటించిన ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్, ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని కూడా ప్రకటించారు. ఈ కష్ట సమయంలో బాధిత ఉద్యోగులకు కంపెనీ అండగా నిలుస్తుందని కూడా చెప్పారు. తాజాగా ఇప్పుడు మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల తొలగింపు నిర్ణయానికి కొన్ని వారాలముందే సుందర్ పిచాయ్ భారీ వేతనపెంపును అందుకున్నారు. సిఇఒగా సుందర్ పిచాయ్ అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని పేర్కొన్న గూగుల్, అందుకు ప్రతిగా ఈక్విటీ రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా 2019లో 43శాతంగా ఉన్న పెర్ఫార్మెన్స్ స్టాక్ యూనిట్స్ (పిఎస్‌యులు)ను 60శాతానికి సవరిస్తున్నట్లు పేర్కొంది. ఫలితంగా పిచాయ్ వేతనం భారీగా పెరిగింది. ప్రతి మూడేళ్లకు ఒకసారి గూగుల్ సిఇఒకు ఈక్విటీ కాంపెన్సేషన్ లభిస్తుంది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ తాజా ప్రకటన నేపథ్యంలో పిచాయ్, 63 మిలియన్



డాలర్ల విలువైన రెండు పిఎస్‌యు ట్రాంచ్‌లను, 84 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫాబెట్ రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్లను అందుకున్నారు. 2018లో మాత్రం ఆయన ఈక్విటీ కాంపెన్సేషన్‌ను తిరస్కరించడం విశేషం. తన వేతన ప్యాకేజీ న్యాయంగానే ఉందన్న కారణం చూపి అప్పట్లో ఈ పరిహారాన్ని ఆయన వదులుకున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.